


# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 124 వెల : 4 శనివారం 19 ఏప్రిల్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12



# జపాన్ పర్యటనలో భారీ పెట్టుబడుల సాధన

- రూ. 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు
- సీఎం రేవంత్ సమక్షంలో కుదరిని ఒప్పందం

**హైదరాబాద్,ఏప్రిల్18:** జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులను సాధించింది. రూ. 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఎన్‌టీటీ- డేటా, నెయిసా సంస్థలు సంయుక్తంగా ఈ డేటా సెంటర్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయనున్నాయి. టోక్యోలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందాలపై ప్రభుత్వ అధికారులు, సంస్థల ప్రతినిధులు సంతకాలు చేశారు. మరోవైపు రుద్రారంలో రూ.562 కోట్లతో మరో పరిశ్రమ ఏర్పాటుకు తోషిబా ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలోనే తోషిబా అనుబంధ సంస్థ టీటీడీఐ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలకు ఈ ఒప్పందం జరిగింది. రుద్రారంలో ఇప్పటికే ఈ సంస్థ రెండు ఫ్యాక్టరీలను నిర్వహిస్తోంది. ఈ భారీ పెట్టుబడులపై సీఎం రేవంత్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు భారీగా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పెట్టు-బడులు వస్తున్నాయి. తెలంగాణలో సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం ఇస్తోంది. నిపుణులు ఉన్నందున ఏఐ డిజిటల్ సేవల్లో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తోంది. ఎన్‌టీటీ భారీ పెట్టుబడులతో డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ స్థానం సుస్థిరంగా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

వివరాలు 2లో



## జగదీప్ ధన్‌ఖడ్ వ్యాఖ్యలు అభ్యంతరకరం

- సుప్రీం తీర్పులపై కపిల్ సిబల్

**న్యూఢిల్లీ,ఏప్రిల్18 :** సుప్రీంకోర్టు అథారిటీని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ప్రశ్నించడంపై

వివరాలు 2లో

## భగవద్గీత,నాట్యశాస్త్రానికి అంతర్జాతీయ గుర్తింపు

- యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు
- కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పోస్ట్
- భారతీయులు గర్వించే విషయమన్న ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** భారతీయ సంస్కృతి, వారసత్వానికి చరిత్రాత్మక గుర్తింపు లభించింది. శ్రీకృష్ణుడి బోధించిన భగవద్గీతతో పాటు భరతముని రచించిన నాట్యశాస్త్రానికి యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు లభించింది. ఈ విషయాన్ని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. భారతీయ జ్ఞాన సంపద, కళాత్మక ప్రతిభను యావత్ ప్రపంచం గౌరవిస్తోంది. మన దేశంపై ప్రపంచ దృక్పథానికి, మన జీవన విధానానికి పునాదులు. ఇప్పటివరకు మన దేశం నుంచి

వివరాలు 2లో

# వైఎస్ జగన్‌కు కేసులో ఈడీ దూకుడు



- రూ.800 కోట్ల విలువైన ఆస్తుల అటాచ్
- ఎంపిగా క్విడ్‌ప్రోకు పాల్పడినట్లు ఆరోపణలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 18:** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఈడీ బిగ్ షాక్ ఇచ్చింది. జగన్‌కు సంబంధించిన దాదాపు రూ.800 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. 14 ఏళ్లుగా కొనసాగుతున్న మనీలాండరింగ్ కేసులో రూ. 800 కోట్ల విలువైన భూములు, షేర్లను ఈడీ జప్తు చేసింది. 2009 - 2010 కాలంలో నమోదైన అవినీతి ఆరోపణలకు సంబంధించిన కేసులో ఈడీ చర్యలు తీసుకుంది. జగన్ మోహన్ రెడ్డి ఎంపీగా ఉన్న సమయంలో, ఆయన కంపెనీలకు లాభాలు కలిగించారని దానికి బదులుగా వ్యాపార సంస్థల నుంచి లాభాలు పొందారని ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లో ఉన్న భూములు, కొన్ని కంపెనీలలో ఉన్న వాటాలను ఈడీ అటాచ్ చేసినట్టు సమాచారం. ఈ ఆస్తులు జగన్ రెడ్డి వ్యక్తిగతం కంటే ఎక్కువగా ఆయన కుటుంబం, సంబంధిత కంపెనీలు, సహచరుల పేరిట ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే ఈ కేసులో సీబీఐ కూడా విచారణ కొనసాగిస్తోంది. అనేక అవినీతి కేసులో జగన్ ఏ1గా ఉన్నారు. ఆయనపై దాదాపు 14 కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసులకు సంబంధించి గతంలో జైలులో దాదాపు 16 నెలల పాటు శిక్ష అనుభవించారు. ఇప్పుడు తాజాగా ఆ కేసులకు సంబంధించి ఈడీ దూకుడు పెంచింది. జగన్‌కు సంబంధించి ప్రస్తుతం రూ.800 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసింది.

వివరాలు 2లో

## పేదరికం నుండి బయటపడుతున్న జనం



2లో.

## గచ్చిబౌలి భూ అక్రమాలపై విచారణ చేయించండి: కెటిఆర్



2లో.

# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

- కొన్నిచోట్ల వడగళ్ల వర్షంతో ఈదురుగాలులు
- పలుచోట్ల కూలిన చెట్లు..ట్రాఫిక్‌కు అంతరాయం



**హైదరాబాద్,ఏప్రిల్18 :** హైదరాబాద్ నగర పరిధిలో పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం వర్షం కురిసింది. ఎస్ఆర్‌నగర్, బోరబండ, అమీర్‌పేట, పంజాగుట్ట, మధురానగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కోఠి, సుల్తాన్‌బజార్, బేగంబజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, హిమాయత్‌నగర్, నారాయణగూడలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వాన పడింది. మెహదీపట్నం, మాసబ్‌ట్యాంక్, కార్వాన్, బోయినపల్లి, తిరుమలగిరి, అల్వాల్, మారేడ్‌పల్లితో పాటు- కుత్బుల్లాపూర్ పరిసరాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తుంది. గుండ్లపోచంపల్లి, దుండిగల్, దూలపల్లి, బహదూర్‌పల్లి, మియాపూర్, నానక్‌రామ్‌గూడలో వానపడుతున్నది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, చైతన్యపురి, దిల్‌షుఖ్‌నగర్, మియాపూర్, గచ్చిబౌలి, వనస్థలీపురం తదితర ప్రాంతాల్లో వానకురిసింది. గాంధీ భవన్ ప్రాంతంలో భారీ చెట్టు నేలకూలింది. చంపాపేట, సైదాబాద్, సరూర్‌నగర్‌తో ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరా నిలిచిపోయింది. మరో వైపు వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. హైదరాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తుందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నాంపల్లి రెడ్‌హిల్స్‌లో రోడ్డుపై ఓ భారీ వృక్షం కూలిపోయి ట్రాన్స్‌ఫార్మర్‌పై పడింది. దీంతో అది ఒక్కసారిగా పేలిపోయింది. అస్మాన్‌గఢ్ విద్యుత్ డివిజన్ పరిధిలో 67 ఫీడర్లు ట్రిప్ అయ్యాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో జాప్యం చోటు- చేసుకుంది. బషీర్‌బాగ్‌లో

వివరాలు 2లో

# సోనియా,రాహుల్ చట్టాలకు అతీతులా?

- నేషనల్ హెరాల్డ్ కేసుపై బండి సంజయ్



**హైదరాబాద్,ఏప్రిల్18:** భారతదేశ రాజ్యాంగానికి సోనియా, రాహుల్ అతీతులా? చట్టాలు వీరికి ఎందుకు వర్తించకూడదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. డూప్లికేట్ గాంధీ కుటుంబం అంటూ మరోమారు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నేషనల్

వివరాలు 2లో

# ఇందిరమ్మ ఇళ్లలో అక్రమాలు సహించం

- రెవెన్యూ మంత్రి పొంగులేటి హెచ్చరిక



**హైదరాబాద్,ఏప్రిల్18 :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పథకంలో అవకతవకలకు పాల్పడే ఎలాంటి వారినైనా ఉపేక్షించమని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవిన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.... ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల విషయంలో అక్రమాలకు పాల్పడితే సంబం ధిత అధికారులపై కఠిన చర్యలు

వివరాలు 2లో

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## జగదీప్ ధన్‌ఖడ్ వ్యాఖ్యలు అభ్యంతరకరం

(మొదటి పేజీ తరువాయి)

కపిల్ సిబల్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ధన్‌ఖడ్ నుంచి ఇలాంటి వ్యాఖ్యలు రావడం తనను విచారానికి, దిగ్భ్రాంతితికి గురిచేసిందని అన్నారు. తమిళనాడు బిల్లులను క్లియర్ చేస్తూ సుప్రీంకోర్టు ఇటీవల కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి బిల్లులు క్లియర్ చేయాలని పేర్కొంది. అయితే సుప్రీం వ్యాఖ్యలను ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ప్రశ్నించడం ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. ధన్‌ఖడ్ వ్యాఖ్యలపై సీనియర్ న్యాయవాది, రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ తాజాగా కౌంటర్ ఇచ్చారు. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రాష్ట్రపతిని ఆదేశించే విధంగా న్యాయ వ్యవస్థ వ్యహరించడాన్ని జగ్‌దీప్ ధన్‌ఖడ్ వ్యతిరేకించారు. రాజ్యాంగంలోని 142వ అధికరణ ద్వారా సుప్రీంకోర్టుకు ప్రత్యేక అధికారాలు వర్తిస్తాయని, అయితే ఆ అధికరణ ప్రజాస్వామ్య వ్యవస్థలపై న్యూక్లియర్ మిజైల్స్ తరహాలో వాడుతున్నారని ఆరోపించారు. డెడ్‌లైన్ ప్రకారం పనిచేయాలని రాష్ట్రపతిని ఆదేశించడం సరికాదన్నారు. జడ్జీలే శాసనసభ వ్యవహారాలు చూస్తున్నట్టు, ఎగ్జిక్యూటివ్ ఆదేశాలు అమలు చేస్తుటున్న, సూపర్ పార్లమెంటు-ను నడిపిస్తున్నట్టు- ఉందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 145(3) ప్రకారం మాత్రమే రాజ్యాంగాన్ని ప్రశ్నించే హక్కు ఉంటుందని, ఇందుకు ఐదు, అంతకుమించి ఎక్కువ మంది జడ్జీలతో ధర్మాసనం ఏర్పాటు- చేయాలని అన్నారు.

## భగవద్గీత,నాట్యశాస్త్రానికి అంతర్జాతీయ గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

గర్వించదగ్గ విషయం. గీత, నాట్యశాస్త్రాన్ని యునెస్కో రిజిస్టర్‌లో చేర్చడం.. మన జ్ఞాన సంపద, సంస్కృతికి లభించిన ఘనమైన గుర్తింపు. ఇవి శతాబ్దాలుగా మన నాగరికత, ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించాయి. ప్రపంచానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. యుద్ధరంగంలో సోదరులు, గురువులు, బంధు జనులందరినీ చూసి ధనుర్బాణాలు విడిచి చతికిల పడిపోయిన అర్జునుడికి శ్రీకృష్ణుడు చేసిన బోధ- భగవద్గీత. ఇందులో 18 అధ్యాయాలు ఉన్నాయి. మనుషులు ప్రవర్తిం చవలసిన తీరు, పారలౌకికాన్ని పొందే విధానం రెండింటినీ శ్రీకృష్ణుడు బోధించాడు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన క్షణంగా అభివర్ణించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీ యుడూ గర్వించదగ్గ క్షణం. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

## ఇందిరమ్మ ఇళ్లలో అక్రమాలు సహించం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుంటామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బేస్‌మెంట్ నిర్మాణం పూర్తి కాకుండానే తప్పుడు సమాచారాన్ని అప్‌లోడ్ చేసిన బిల్ కలెక్టర్ జగదీష్‌పై చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేయగా.. జిల్లా పంచాయతీ అధికారి జగదీష్‌ను విధుల నుంచి తొలగించారు. భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి 18 మంది లబ్ధిదారులు బేస్‌మెంట్ వరకు నిర్మాణం పూర్తి చేశారనే తప్పుడు సమాచారాన్ని ఆన్‌లైన్ లో నమోదు చేశారని, దీనిపై సంబంధిత బిల్ కలెక్టర్ కు మెమో జారీ చేయగా పొరపాటు-న ఈ సమా చారాన్ని అప్ లోడ్ చేయడం అయిందని సంజా యిషి ఇవ్వడం తో ఆ బిల్ కలెక్టర్ ను ఉద్యోగాన్ని తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసినట్టు- జిల్లా పంచాయతీ అధికారి వెల్లడించారు.

## పేదరికం నుండి బయటపడుతున్న జనం

- కేంద్రం అనుసరిస్తున్న విధానాలే కారణం
- కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి

**కర్నూలు,ఏప్రిల్18:** కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల ప్రజలు పేదరికం నుండి బయటపడుతున్నారని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు. శుక్రవారం కర్నూలులోని గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ సైట్‌ను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. గత 10 సంవత్సరాల నుంచి ప్రధాని నరేంద్ర మోదీ పరిపాలనలో దేశం అగ్రగామిగా దూసుకుపోతుందన్నారు. దేశంలో 10 సంవత్సరాల క్రిందట 18 వేల 700 గ్రామాలకు కరెంటు సౌకర్యం ఉండేదని, ప్రస్తుతం ప్రతి ఇంటిలోనూ కరెంటు-తో పని చేసే వస్తువులు ఉన్నాయన్నారు. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా పేదలు తక్కువ ఛార్జీలకే విద్యుత్ వినియోగించుకుంటు-న్నారు. ఒకసారి వాడిన నీటితో విద్యుత్ ఉత్పత్తి చేయడం, విద్యుదుత్పత్తికి మళ్లీ అదే నీటిని వాడటం చాలా మంచి విధానం. ఈ విధమైన ఆలోచనలు, యూనిక్ ప్రాజెక్టు వల్ల దేశం మరింత అభివృద్ధి చెందుతుంది. ఈ ప్రాజెక్టుకు 60 సంవత్సరాలకు పైగా పని చేసే సామర్థం ఉంది. అతి త్వరలో పూర్తి సామర్థంతో పనిచేస్తుంది. కేవలం సోలార్ విద్యుత్ పైనే ఆధారపడి ఉండకూడదని ప్రత్యామ్నాయంగా గాలి విద్యుత్తు, నీటి విద్యుత్తును కూడా వినియోగించుకోవాలని అన్నారు.

## జపాన్ పర్యటనలో భారీ పెట్టుబడుల సాధన

(మొదటి పేజీ తరువాయి)

డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్, ఐటీ సర్వీసుల్లో ప్రపంచంలో పేరొందిన ఎన్‌టీటీ- డేటా, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫస్ట్ క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ నెయిసా నెట్ వర్క్స్ సంయుక్తంగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ముందుకొచ్చాయి. టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. దేశంలో అతిపెద్ద ఏఐ కంప్యూట్ మౌలిక సదుపాయం హైదరాబాద్‌లో నిర్మించబోయే ఈ సదుపాయం 400 మెగావాట్ల డేటా సెంటర్ క్లస్టర్. 25,000 జీపీయూలతో దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను సమకూరుస్తుంది. దేశంలో తెలంగాణను అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటుంది. 500 మెగావాట్ల వరకు గ్రిడ్, పునరుత్పాదక విద్యుత్తు మిశ్రమంతో ఈ క్లస్టర్ నిర్వమిస్తారు. లిక్విడ్ ఇమ్మర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను అవలంబిస్తారు. ఈ ప్రాజెక్లును అత్యున్నత ఈఎస్‌జీ (ఎన్విరాన్‌మెంటల్, సోషల్, గవర్నెన్స్) ప్రమాణాలతో అభివృద్ధి చేస్తారు. ఈ క్యాంపస్ తెలంగాణలోని విద్యా సంస్థల భాగస్వామ్యంతో ఏఐ ప్రతిభను పెంపొందిస్తుంది. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు దోహదం చేస్తుంది. ఈ భారీ పెట్టుబడుల ఒప్పందంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని అన్నారు. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా, సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. వీటితో పాటు రాష్ట్రంలో ప్రతిభావంతులైన నిపుణులు అందుబాటులో ఉండటంతో ఏఐ సంబంధిత డిజిటల్ సేవల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఎడబ్ల్యూఎస్, ఎస్‌టీటీ-, టిల్‌మన్ హోల్డింగ్స్, సీటీఆర్ఎల్ఎస్ వంటి పెద్ద కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టుల వరుసలో ఎన్‌టీటీ భారీ పెట్టుబడుల ఒప్పందంతో దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ స్థానం మరింత బలపడిందని అన్నారు. టోక్యోలో ప్రధాన కార్యాలయం కలిగిన ఎన్‌టీటీ- డేటా, ఐటీ సేవలు, డేటా సెంటర్లు, డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ లో పేరొందిన కంపెనీ. 50 కంటే ఎక్కువ దేశాల్లో 193,000 మంది ఉద్యోగులతో, ప్రపంచంలోని టాప్ 3 డేటా సెంటర్ ప్రొవైడర్లలో ఈ కంపెనీ ఒకటి. పబ్లిక్ సర్వీసెస్, బీఎఫ్ఎస్ఐ, హెల్త్‌కేర్, మాన్యుఫాక్చరింగ్, టెలికాం వంటి రంగాలకు ఈ సంస్థ సేవలు అందిస్తుంది.

## వైఎస్ జగన్‌కు కేసులో ఈడీ దూకుడు

(మొదటి పేజీ తరువాయి)

2009- 2010- 2011 మూడు సంవత్సరాల్లో నమోదైన సీబీఐ కేసులను ఆధారంగా చేసుకుని దాదాపు 12 సంవత్సరాలుగా ఈడీ కూడా దర్యాప్తు కొనసాగిస్తోంది. జగన్ కంపెనీలు, బినామీలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారనే అభియోగాలను సీబీఐ గతంలో మోపింది. సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను ఆధారంగా చేసుకుని ఈడీ అధికారులు ఈసీఐఆర్ నమోదు చేసి విచారణ కొనసాగించారు. 14 ఏళ్ల తర్వాత రూ.800 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసింది.పునీత్ దాల్మియా కంపెనీకి చెందిన రూ.793 కోట్లు- జప్తు చేసినట్లు- ఈడీ అధికారులు అధికారికంగా ప్రకటించారు. గతంలో కడప జిల్లాలో అక్రమంగా సున్నపురాయి గనులను పునీత్ దాల్మియా కంపెనీకి కట్టబెట్టడం, వారికి లాభాలు చేకూరడంతో ఆ కంపెనీ నుంచి డబ్బులు తీసుకున్నారనే విషయాన్ని సీబీఐతో పాటు- ఈడీ కూడా విచారణలో వెల్లడించింది. భారతీ సిమెంట్స్ క్విడ్ ప్రోకోకు పాల్పడిందంటూ గతంలో సీబీఐ తన చార్జ్‌షీట్‌లో స్పష్టం చేసింది. ఈడీ అధికారులు కూడా అదే అంశాన్ని స్పష్టం చేశారు. బినామీల పేరుపై ఉన్న ఆస్తులు, క్విడ్ ప్రోకు పాల్పడ్డాక లబ్ది పొందిన కంపెనీలకు చెందిన ఆస్తులను కూడా ఈడీ జప్తు చేసింది. కడప జిల్లాలో ఉన్న సున్నపురాయి గనులను దాల్మియా సిమెంట్స్‌కు కట్టబెట్టడం, వారికి లబ్ది చేకూర్చే విధంగా అప్పటి ఎంపీ జగన్ వ్యవహరించారని ప్రస్తుతం ఈడీ అధికారులు విచారణలో వెల్లడించారు. 2011లో కేసు నమోదు చేసిన సీబీఐ 2013లో చార్జ్‌షీట్ ఫైల్ చేసింది. ఛార్జ్‌షీట్‌లో ఎన్నో ముఖ్యవిషయాలను ప్రస్తావించింది సీబీఐ. భారతీ సిమెంట్స్‌లో దాల్మియా సిమెంట్స్ పెట్టుబడి పెట్టుందని సీబీఐ విచారణలో వెల్లడించింది.

## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

(మొదటి పేజీ తరువాయి)

పీజీ లా కాలేజ్ ఎదుట రోడ్డుపై ఓ చెట్టు కూలిపోయింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ట్యాంక్ బండ్ నుంచి లోయర్ ట్యాంక్‌బండ్ వెళ్లే రోడ్డులో చెట్టు- కూలిపోయి.. వాహనాలు భారీగా నిలిచిపోయాయి. లంగర్ హౌస్ బాపునగర్ కాలనీలో చెట్టు కూలి.. రెండు విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. వర్షానికి భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కొన్ని చోట్ల గాలి వానకు చెట్లు విరిగిపడ్డాయి.దీంతో రోడ్డు మార్గాన వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ , ఖైరతాబాద్, లక్డీకపూల్, పంజాగుట్ట, సికింద్రాబాద్,కూకట్ పల్లి, బషీర్ బాగ్, అల్వాల్, బాల్ నగర్ , ఎరియాల్లో గాలి దుమారం, రాళ్ళ వాన పడింది. గచ్చిబౌలి, హైటెక్ సిటీ-, కొండాపూర్, భారీ వర్షానికి ఎక్కడిక్కడ నీళ్లు నిలిచిపోయాయి. భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఒక్కసారిగా మారిన వాతావరణంతో పలు చోట్ల గాలి వాన కురిసింది. నగరంపై క్యుములో నింబస్ మేఘాలు ఆవరించాయి. సాయంత్రం 5 గంటల వరకు ఎండగా ఉన్న వాతావరణం.. ఒక్కసారిగా మారిపోయింది. చిమ్మ చీకట్లు అలుముకున్నాయి. దట్టమైన మేఘాలతో పగలే చీకట్లు అన్నట్లుగా వాతావరణం మారిపోయింది. ౦

## గచ్చిబౌలి భూ అక్రమాలపై విచారణ చేయించండి: కెటిఆర్



**హైదరాబాద్,ఏప్రిల్18 :** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రధానిగా పర్యావరణంపై చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన సమయమిదని కెటిఆర్ అన్నారు. ప్రధాని నరేంద్రమోదీకి భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కీలక విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు 'ఎక్స్' ద్వారా ప్రధానిని ఆయన కోరారు. కంచ గచ్చిబౌలి భూముల ఆర్థిక అక్రమాలపై విచారణ చేపట్టాలి. కాంగ్రెస్, భాజపా కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలి. దీనిపై ప్రధాని వ్యాఖ్యలకే పరిమితం కాకుండా చర్యలు తీసుకోవాలి. కంచ గచ్చిబౌలి అంశం వందల ఎకరాల పర్యావరణ విధ్వంసం మాత్రమే కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రూ.10వేల కోట్ల ఆర్థిక మోసం. దీనిపై ఇప్పటికే దర్యాప్తు సంస్థలకు ఆధారాలతో సహా తెలిపాం. ఆర్థిక అవకతవకల అంశాన్ని కేంద్ర సాధికార కమిటీ- నిర్ధరించింది. స్వతంత్ర విచారణ చేయాలని సూచించింది. దీనిపై వెంటనే కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలని కేటీఆర్ కోరారు.

## రాష్ట్రానికి ఏం చేశారో కిషన్ రెడ్డి చెప్పాలి

- ఊకదంపుడు ఉపన్యాసాలు మానాలి
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం




**హైదరాబాద్,ఏప్రిల్18:** తెలంగాణలో బీజేపీ,బీఆర్ఎస్ నాటకాలాడుతన్నాయని టీపీసీసీ చీఫ్ ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్‌తో కలిసి కిషన్ రెడ్డి లాలూచీ నాటకాలా డుతున్నారని మండిపడ్డారు. పొద్దున లేస్తే కులాలు ,మతాలు పంచాయతీ పెట్టేప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కిషన్ రెడ్డి కాదు కిస్మత్ రెడ్డి. కష్టం లేకుండా గెలుస్తున్నారని అన్నారు. మీడియాతో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. పొద్దున లేస్తే కిషన్ రెడ్డి ముస్లిమ్ జపం చేస్తడు. అక్బరుద్దిన్ ఒవైసీ మీదనే కిషన్ రెడ్డి రాజకీయం చేస్తడు. పోయిన జన్మలో ఒవైసీ, కిషన్ రెడ్డి బ్రదర్స్ అయి ఉంటారని అన్నారు. చెప్పుతో ఎవరిని కొడతారు కిషన్ రెడ్డి. నువ్ మగాడివి అయితే 10 ఏండ్లలో నీ నియోజకవర్గ అభివృద్ధి గురించి చర్చకు రా అంటూ సవాల్ చేశారు. దిగజారుడు భాష రాజకీ యాల్లో మంచిది కాదు. 8 మంది ఎంపీలు ఎమ్మెల్యేలు,ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండీ రాష్ట్రా నికి ఏం తెచ్చారని నిలదీసారు.. కిషన్ రెడ్డికి మతం తప్ప అభివృద్ధిపై దృష్టి లేదు. రాష్ట్ర అభివృద్ధిపై కిషన్ రెడ్డి, సంజయ్ ..ఎంపీలతో ఏనాడైనా మాట్లాడారా.పనికిరాని వాళ్లు ఏఐ పోస్టులు పెడితే కిషన్ రెడ్డి వాటిని కాపీ కొడతాడు. బండి సంజయ్ ఎపుడు ఏం మాట్లాడుతాడో ఆయనకే తెలియదు. సన్న బియ్యం కేంద్రానివి అంటడు. మరి బీజేపీపాలిత రాష్ట్రాల్లో ఎందుకివ్వట్లేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సోనియా,రాహుల్ చట్టాలకు అతీతులా?

(మొదటి పేజీ తరువాయి)

హెరాల్డ్ కేసులో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ లను లక్ష్యంగా చేసుకొని ఆయన విమర్శల వర్షం కురిపించారు. నేషనల్ హెరాల్డ్ ఆస్తులను దోచుకునేందుకు యంగ్ ఇండియా సంస్థ పేరుతో 50 వేల కోట్ల రూపాయల ఆస్తులను స్వాధీనం చేసుకోవాలన్న కుట్రలో ఈ కుటుంబం మునిగిపోయిందని ఆరోపించారు. ఇదంతా యూపీఏ హయాంలోనే బయటపడిందని, నిందితులు అరెస్ట్ కాకుండా బెయిల్ తెచ్చుకున్నారని చెప్పారు. ఇందులో మోదీ, బీజేపీ పాత్ర ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు.నేషనల్ హెరాల్డ్ ఆస్తుల్లో మీకు వాటా ఉందని నమ్మితే, ధర్నా చేయాల్సింది -టె-న్ జనపథ్ (సోనియా ఇంటి ముందు) అని కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తప్పు చేస్తే ఎవరు అయినా జైలుకెళ్లాల్సిందేనని స్పష్టం చేశారు. తెలంగాణలో వక్ఫ్ ఆస్తులపై జరుగుతున్న రాజకీయాల పట్ల బండి సంజయ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఒవైసీ కుటుంబం వక్ఫ్ ఆస్తులను ఆక్రమించుకొని లబ్ధి పొందుతుండగా, పేద ముస్లింలకు ఏ ప్రయోజనం లేదని విమర్శించారు. ఆలయాలు, గురుద్వారా, క్రైస్తవ మత్సకారుల భూములపై కూడా వక్ఫ్ పేరు చెప్పి దోచుకున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా మజ్లిస్ చేస్తున్న ఆందోళనకు రేవంత్ ఆర్థికంగా సహకరిస్తున్నారంటూ సంచలన ఆరోపణ చేశారు. ఈ పరిణామాలను అడ్డుకోకపోతే తలెత్తే సమస్యలకు ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఒవైసీ నిర్వహించబోయే సభ కాంగ్రెస్ స్పాన్సర్డ్ ప్రోగ్రామేనని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ ఎంఐఎంకు దూరంగా ఉండాలని చెబుతుండగా, వాస్తవంలో కాంగ్రెస్-ఎంఐఎం మధ్య గాఢమైన సహకారం ఉందని అన్నారు. లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎంకు వ్యతిరేకంగా ఓటేసి కాంగ్రెస్ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్పొరేటర్లు తమ అంతరాత్మను నమ్ముకొని ఓటేయాలని సూచించారు. ఓటింగ్‌కు దూరంగా ఉంటే, హైదరాబాద్ ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు.

## రేవంత్ సర్కార్ ఉంటుందో ..ఊడుతుందో!

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వ్యాఖ్యలు

**వరంగల్,ఏప్రిల్18:** అబద్ధాల పునాదులపై నిర్మితమైన రేవంత్‌రెడ్డి సర్కార్ ఏ క్షణాన ఏం జరుగుతుందోనన్న భయాందోళన నడుమ ఊగిసలాడుతున్నదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎద్దేవా చేశారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అసత్యపు హామీలు, ఆరు గ్యారెంటీ-లంటూ ప్రజలను నమ్మించి ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ సర్కార్ 16 నెలలుగా రాష్ట్రంలోని అన్ని వర్గాలతో ఛీత్కరింపులకు గురవుతున్నదని ఆరోపించారు. మంత్రివర్గ విస్తరణ తర్వాత రాష్ట్రంలో ముఖ్యమంత్రి మారుడో... ప్రభుత్వం కూలుడో తప్పక జరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోని నాలుగున్నర కోట్ల సబ్బండ వర్గాల ప్రజల ఆకాంక్షకు మేరకు పురుడుపోసుకున్న గులాబీజెండా, కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని తెలిపారు. పార్టీ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ నెల 27న హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి గులాబీ శ్రేణులు, కేసీఆర్ అభిమానులు, తెలంగాణవాదులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. రేవంత్‌రెడ్డి సర్కార్ అనతి కాలంలోనే ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందని, రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు పెడితే అబాసుపాలవుతామన్న భావనతోనే ప్రభుత్వం సాహసం చేయడంలేదని మండిపడ్డారు. ఉద్యమ రథసారధి కేసీఆర్ తలపెట్టిన రజతోత్సవ సభలో ఏం అద్భుతాలు జరుగుతాయో.., గులాబీ బాస్ ఏం ప్రసంగిస్తాడోనని ప్రపంచమంతా ఎల్కతుర్తి సభ వైపే ఉరకలేత్తే ఉత్సాహంతో ఎదురు చూస్తున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పలువురు పాల్గొన్నారు.

## లింగపల్లి రైల్వే స్టేషన్‌లో గంజాయి పట్టివేత

**హైదరాబాద్,ఏప్రిల్18 :** హైదరాబాద్ మహానగరంలో ప్రతిరోజు ఏదో ఒక మూలన మత్తు పదార్థాలు పోలీసుల రైడులో దొరుకుతూనే ఉన్నాయి. తాజాగా లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో మరోసారి గంజాయి స్మగ్లింగ్ ఘటన చోటు చేసుకుంది. గంజాయి సరఫరాకు రైలు మార్గాన్ని ఎంచుకున్న ముఠా అనుమానిత ప్రవర్తనతో పోలీసులకి చిక్కింది. తనిఖీల్లో భాగంగా కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తున్న సమయంలో ఉన్న ఓ బ్యాగుపై అధికారులు దృష్టి సారించారు.ఆ బ్యాగు పరిశీలన చేయగా.. అందులో 13 ప్యాకెట్లుగా ప్యాక్ చేసిన 12 కిలోల గంజాయి ఉన్నట్లు- రైల్వే పోలీసులు గుర్తించారు. ఇది సుమారు రూ. 6 లక్షల విలువచేసే గంజాయిగా అధికారులు తెలిపారు. దీనితో ఇప్పుడు ఈ బ్యాగును ఎవరు ఉంచారన్న కోణంలో రైల్వే పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇటీవలి కాలంలో గంజాయి తరలింపుకు రైలు మార్గం ఎక్కువగా ఉపయోగపడుతోందని పోలీసులు భావిస్తున్నారు. నిన్న (గురువారం) కూడా ఇదే తరహాలో దాధర్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న సమయంలో, 12 కిలోల గంజాయితో ఓ వ్యక్తిని పట్టు-కున్నారు. పోలీసుల విచారణలో ఒడిశా రాష్ట్రం భరంపురా నుంచి గంజాయి తరలింపుగా ఈ ఘటనలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అంతర్‌రాష్ట్ర గంజాయి స్మగ్లర్ సమీరా బిసోయ్‌ను కూడా జీఆర్‌పీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనల నేపథ్యంలో రైల్వే స్టేషన్లలో తనిఖీలు ముమ్మరం చేసినట్లు- అధికారులు తెలిపారు. ప్రమాదకర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు పోలీసులు కఠిన చర్యలు

# అర్హులైన యూనివర్సిటీ కాంట్రాక్ట్ మరియు పార్ట్ టైం అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

**- పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పృథ్వీ, ఉపాధ్యక్షులు బి.నరసింహారావు**




**వరంగల్ :** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో అన్ని అర్హతలు ఉండి దశాబ్దకాలంపైగా బోధన కొనసాగిస్తున్న కాంట్రాక్ట్ మరియు పార్ట్ టైం అధ్యాపకులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృధ్వి, ఉపాధ్యక్షులు బి.నరసింహారావు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం కాకతీయయూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పి.డి.ఎస్.యు) కె.యు. అధ్యక్షులు బి.బాలక్రిష్ణ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కాంపాటి పృధ్వి, బి.నరసింహారావు లు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ యూనివర్సిటీలో బోధిస్తున్న కాంట్రాక్ట్ మరియు పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలకు భరోసాతో కూడిన భద్రత కల్పిస్తామని హామీనిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీ.వో.నెంబర్ 21 తీసుకువచ్చి యూనివర్సిటీల్లో బోధిస్తున్న కాంట్రాక్ట్ ,పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలను ప్రశ్నార్థకంగా మార్చుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కాంట్రాక్ట్ మరియు పార్ట్ టైం అధ్యాపకుల వ్యవస్థనే లేకుండా చేస్తామని చెప్పిన కేసీఆర్ పదేళ్లయినా కాంట్రాక్టు వ్యవస్థను రూపుమాపకుండా వారితో ఎట్టి చాకిరి చేయించుకున్నాడని, అదే తరహాలో నేడు రేవంత్ రెడ్డి ఒక అడుగు ముందుకు వేసి కాంట్రాక్టు మరియు పార్ట్ టైం అధ్యాపకులుగా కొనసాగుతున్న వారిని ,వారి కుటుంబాలను శాశ్వతంగా అంధకారంలోకి నెట్టి వేసే కుట్రలకు పాల్పడుతున్నాడని తీవ్రంగా దుయ్యబట్టారు .ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కాంట్రాక్ట్ మరియు పార్ట్ టైం అధ్యపకులకు తగిన న్యాయం చేయాలని కోరారు. యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న టీచింగ్ మరియు నాన్ టీచింగ్ పోస్టులన్నింటిని రెగ్యులర్ ప్రతిపాదికన భర్తీ చేయాలని,తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న కాంట్రాక్ట్ మరియు పార్ట్ టైం అధ్యాపకుల పై రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న నిర్లక్ష్య పూరిత నిరంకుశ వైఖరిని వెంటనే విడనాడాలని డిమాండ్ చేశారు. లేకపోతే అన్ని విద్యార్థి సంఘాలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి వి.కావ్య, ఉపాధ్యక్షులు పి.అనూష, గణేష్, సహాయ కార్యదర్శులు యాదగిరి, సాధన, నాయకులు లోకేష్, శ్రీజ, వంశి తదితరులు పాల్గొన్నారు.

# సమాజ శాంతిని కమ్యూనిటీ పెద్దలు బాధ్యతగా తీసుకోవాలి





## హైకోర్టు చీఫ్ జస్టిస్ సుజోయ్ పాల్

**వరంగల్ :** సమాజంలో వ్యక్తులు, సమూహాల మధ్య వచ్చే వివాదాలను శాంతియుతంగా పరిష్కరించి, శాంతియుతమైన సమాజాన్ని స్థాపించడానికి కమ్యూనిటీ పెద్దలు నడుం బిగించాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ పిలుపునిచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలకు సంబంధించి ఆయా జిల్లాల న్యాయ సేవ సంస్థలు గుర్తించిన కమ్యూనిటీ మీడియేటర్ల మూడు రోజుల శిక్షణా కార్యక్రమాలను చీఫ్ జస్టిస్ శుక్రవారం ఉదయం హనుమకొండలో ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ ప్రసంగిస్తూఏ వివాదమైనా, ఒక వ్యక్తి మధ్యనో లేదా వ్యక్తి సమూహాల మధ్యనో ఏర్పడుతుందని, అయితే ఆ వ్యక్తి గాని సమూహం గాని ఏదో ఒక కమ్యూనిటీకి చెందిన వారై ఉంటారన్నారు. అటువంటి పరిస్థితిల్లో అదే కమ్యూనిటీ కి చెందిన పెద్దవారు వారికి నచ్చచెప్పినట్లయితే వివాదాలు సహృద్భావ వాతావరణంలో పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని, ఈ బృహత్తర ఆలోచన నుంచి ఉద్భవించినదే కమ్యూనిటీ మీడియేషన్ విధానమన్నారు. మొదటిసారిగా భారతదేశంలో కేరళ రాష్ట్రంలో ఈ విధానం విజయవంతం అయిందని, సమాజంలోని కమ్యూనిటీ పెద్దలు కోర్టుల దాకా రాకుండా వేల సంఖ్యలో వివాదాలను పరిష్కరించారన్నారు. ఆ తరువాత ఈ విధానం మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చేరి అక్కడ కూడా విజయవంతమైందన్నారు. అయితే 2023వ సంవత్సరంలో వచ్చిన మీడియేషన్ చట్టం ఈ విధానానికి చట్టబద్ధత కల్పించిందని ఆయన అన్నారు. ముఖ్యంగా గత కొన్ని దశాబ్దాలుగా భార్యాభర్తల మధ్య తగాదాలు మరియు తల్లిదండ్రులు, పిల్లల మధ్య తగాదాలు సమాజంలో పెరిగిపోతున్నాయని వీటికి చక్కటి పరిష్కారం కమ్యూనిటీ మీడియేషన్ అని జస్టిస్ సుజోయ్ పాల్ అన్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం కావడం, ఇంటిలో సర్ది చెప్పే పెద్దలు లేకపోవడం భార్యాభర్తల మధ్య ఈగో లు వారి మధ్య వివాదాలకు ఎక్కువగా కారణం అవుతున్నాయని వీటిని సమాజ కమ్యూనిటీ పెద్దలు పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయస్థానాలలోకేసులు ఉంటే, ఇరుపక్షాలలో ఒకరు గెలిస్తే



మరొకరు పైకోర్టుకు వెళ్తారని కానీ కమ్యూనిటీ మీడియేషన్ విధానంలో వివాదం పరిష్కారమైతే వ్యక్తులే కాకుండా కుటుంబాలు కూడా సంతోషంగా ఉంటాయని ఇటువంటి గురుతర బాధ్యతను పెద్దలు తమ భుజస్కంధాల మీద వేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మధ్యప్రదేశ్లోని గ్వాలియర్ లో ఒక విశ్రాంత వైస్ ఛాన్సర్ కమ్యూనిటీ మీడియేటర్ గా సాధించిన విజయాలను వివరించారు. కలహిస్తున్న భార్య భర్తలకు ఒక తండ్రి లాగా తాత లాగ నచ్చచెప్పి వారిని కలిపినట్లు ఆయన చెప్పారన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సిహెచ్ పంచాక్షరి మాట్లాడుతూ నిజామాబాద్ కామారెడ్డి హైదరాబాద్ లో ఈ కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్లు విజయవంతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. గత ఏప్రిల్ ఏడవ తారీకున కామారెడ్డి లో ఒకేసారి 12 కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో వరంగల్ హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు వి.బి. నిర్మలా గీతాంబ, సి.హెచ్. రమేష్ బాబు ఇతర జిల్లాల న్యాయమూర్తులు, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఎం.సాయి కుమార్, క్షమా దేశ్ పాండే తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు



**హనుమకొండ జిల్లా...** హాసన్పర్తి మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన సుంకరి రాజిరెడ్డి గారి కుమార్తె నిష్వణ రెడ్డి - వినయ్ రెడ్డి ల వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు అనంతరం భీమారాం జగతి గార్డెన్స్ నందు 65వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయ్యాల రాంరెడ్డి గారి బంధువులు సూరం భారతి - ధర్మారెడ్డి గార్ల కుమార్తె అపూర్వ రెడ్డి - సుధీర్ రెడ్డి ల వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు...ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుద్దే పెద్దన్న , హాసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# మాజీ ఎమ్మెల్సీ" కొండా మురళి ధర్ రావు ఆత్మీయ పరామర్శ



**వరంగల్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 25వ డివిజన్ కు చెందిన "కొల్లూరి సమ్మక్క" గారు ఇటీవల మరణించగా ఆ విషయం తీసుకున్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు గారు ఈరోజు వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించి ప్రగాఢ సానుభూతి తెలిపి కొండా దంపతులు ఎల్లవేళలా అండగా ఉంటారని మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది.

# కీర్చిపల్లి రాజుకు అంతర్జాతీయ గుర్తింపు






**హైదరాబాద్, ఏప్రిల్ 18(న్యూస్ 9):** తెలంగాణకు చెందిన కీర్చిపల్లి రాజుకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ప్రపంచవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నమో మిషన్ వందే గౌమాతరం సంస్థ యొక్క యూఎస్ఎ ఎంపవర్మెంట్ వింగ్‌కు వ్యవస్థాపక అధ్యక్షుడిగా ఆయన నియమితులయ్యారు. ఈ మేరకు సంస్థ ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. రాజు యొక్క నాయకత్వ నైపుణ్యాలు, వ్యూహాత్మక ఆలోచనలు, సమాజ సేవ పట్ల ఆయనకున్న నిబద్ధత ఈ పదవికి ఆయనను ఎంపిక చేయడంలో కీలక పాత్ర పోషించాయని సంస్థ పేర్కొంది. ఆయన నేతృత్వంలో యూఎస్ఎ మరియు అంతర్జాతీయ స్థాయిలో ఎంపవర్మెంట్ వింగ్ మరింత బలపడుతుందని ఆ ప్రకటనలో విశ్వాసం వ్యక్తం చేసింది. నమో మిషన్ వందే గౌమాతరం వ్యవస్థాపకురాలు వీర మద్విరాజ్ సీపెపెలి మాట్లాడుతూ, రాజును తమ నాయకత్వ బృందంలోకి స్వాగతించడం గర్వంగా ఉందని తెలిపారు. అభివృద్ధి పట్ల ఆయనకున్న నిబద్ధత సంస్థ లక్ష్యాలను చేరుకోవడంలో సహాయపడుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. రాజు యూఎస్ఎలో సామాజిక, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు, సంస్థ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తారని, ముఖ్యంగా వంచిత వర్గాల శక్తివంతీకరణపై ప్రత్యేక దృష్టి సారిస్తారని సంస్థ తెలిపింది. నమో మిషన్ వందే గౌమాతరం సంస్థ గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, గో సంరక్షణ వంటి రంగాల్లో సేవలందిస్తోంది. ఎంపవర్మెంట్ వింగ్ విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల ద్వారా వెనుకబడిన వర్గాలకు చేయూతనిస్తోంది. కీర్చిపల్లి రాజుకు అంతర్జాతీయ పదవి లభించడం తెలంగాణకు గర్వకారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఏఎస్ రావునగర్ లో ఆకాష్ ఇనిస్టిట్యూట్ 15వ బ్రాంచ్ ప్రారంభం




**ఉప్పల్, ఏప్రిల్ 18(న్యూస్ 9):** ఉప్పల్ నియోజకవర్గం డాక్టర్ ఏఎస్ రావునగర్ అణుపురం కాలనీలో ఆకాష్ ఇనిస్టిట్యూట్ 15వ బ్రాంచ్ ను శుక్రవారం ఆకాష్ ఇనిస్టిట్యూట్ తెలంగాణ స్టేట్ హెడ్ అమిత్ కుమార్ ఉరిటి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకాష్ ఇనిస్టిట్యూట్స్ దేశంలో 340 బ్రాంచులు ఉన్నాయని తెలిపారు. తెలంగాణలో ప్రస్తుతం 14 బ్రాంచ్ లు ఉన్నాయని, విద్యార్థుల డిమాండ్ మేరకు ఏఎస్ రావు నగర్ లో 15వ బ్రాంచ్ ను ప్రారంభించినట్లు తెలిపారు. విద్యార్థులకు మానసిక ఒత్తిడి లేకుండా అనుభవజ్ఞులైన అధ్యాపకులచే జేఈఈ, నీట్ కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఎనిమిది తొమ్మిది పది తరగతులలో నీట్ జెఈఈ ఫౌండేషన్ కోర్సు కు ఏఎస్ రావునగర్ బ్రాంచ్ లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు నీట్, జెఈఈ కోర్సులలో రెండు సంవత్సరాల దీర్ఘకాలిక కోర్సును అందజేస్తున్నామని అన్నారు. ఏఎస్ రావునగర్ బ్రాంచ్ ను ఏఎస్ రావు నగర్, ఈసీఐఎల్, దమ్మాయిగూడ, కుషాయిగూడ, నాగారం, ఘట్కేసర్, కీసర తదితర ప్రాంత విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆకాష్ ఇనిస్టిట్యూట్స్ రీజినల్ సేల్స్, గ్రోత్ హెడ్ భరత్ మండడి, దక్షిణ ప్రాంతీయ కార్యకలాపాలు నిశాంత్ శ్రీవాస్తవ, సెంటర్ హెడ్ దీపక్ కుమార్ తులా, ఎడి అకాడమిక్స్ కె.వి రామంజనేయులు, ఏరియా సేల్స్ హెడ్ కె.వి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# శనివారం రోజున వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు పర్యటన వివరాలు



**కాజీపేట:** ఉదయం 10:00 గం.లకు పర్వతగిరి మండల పరిధిలోని కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పర్వతగిరి ఎమ్మార్వో కార్యాలయం నందు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొంటారు.... మధ్యాహ్నం 02 గం.లకు కాజీపేట మండల పరిధిలోని మడికొండ గార్డెన్స్ నందు రైతులకు భూభారతి చట్టంపై నిర్వహించే అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొంటారు...కావున పై కార్యక్రమాలలో ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ, వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొనవలసిందిగా కోరుతున్నాము..

# ఐదేళ్ల తర్వాత ప్రారంభం కానున్న మానససరోవర యాత్ర"

**ఉత్తరాఖండ్:** దాదాపు ఐదేళ్ల తర్వాత కైలాస మానస సరోవర యాత్ర ప్రారంభం కానున్నది. ఈ యాత్రకు సన్నాహాలు జోరందుకున్నాయి. త్వరలోనే దీనిపై ప్రజానోటీసు జారీ చేస్తామని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు.త్వరలోనే యాత్ర ప్రారంభం అవుతుందన్నారు. చైనాతో సంప్రదింపుల తర్వాత యాత్ర కోసం మార్గాలను తిరిగి రూపొందించడాన్ని పరిశీలిస్తుందని జైస్వాల్ అన్నారు. దీనికి సంబంధించిన వివరాలు త్వరలోనే తెలుస్తాయన్నారు. మానస్ సరోవర్‌కు మూడు మార్గాలు ఉన్నాయి. ఆయా మార్గాల గుండా ప్రయాణానికి దాదాపు 14 రోజుల నుంచి గరిష్ఠంగా 21 రోజుల సమయం పడుతుంది. సముద్ర మట్టానికి కైలాస మానసరోవరం 22వేల అడుగుల ఎత్తుల ఉంటుంది. ఉత్తరాఖండ్‌లోని లిపులేఖ్ పాస్ నుంచి 65 కిలోమీటర్ల దూరంలో ఉంది. సిక్కింలోని నాథులా నుంచి 802 కిలోమీటర్లు, ఇక మూడు మార్గమైన నేపాల్ రాజధాని కాట్మండు నుంచి దాదాపు 500 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. అయితే, యాత్రలో పాల్గొనే పర్యాటకులంతా వందశాతం ఫిట్‌గా ఉంటే మాత్రమే ప్రయాణం



చేయాలి. లేకపోతే ఇబ్బందులుపడే అవకాశాలుంటాయి.

**కైలాస పర్వతం..** కైలాస పర్వతం, మానస సరోవరం టిబెట్‌లో ఉంది. ఏటా వేలాది మంది కైలాస, మానస సరోవర యాత్రలో పర్యాటకులు పాల్గొనేవారు. ఈ యాత్ర కరోనా మహమ్మారి కారణంగా 2020లో నిలిచిపోయింది. ఆ తర్వాత ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో యాత్ర నిలిచిపోయింది. పలు దఫాలుగా చర్చల తర్వాత.. యాత్ర పునరుద్ధరించడంతో పాటు విమాన సర్వీసులను తిరిగి ప్రారంభించాలని నిర్ణయించారు. ఇక త్వరలోనే ఇందుకు అవసరమైన ప్రణాళికను రూపొందించనున్నారు. కరోనా మహమ్మారి సమయంలో నిలిచిన యాత్ర ఇప్పుడు ప్రారంభం కానుంది.

# లింగపల్లి రైల్వే స్టేషన్‌లో గంజాయి పట్టివేత

**హైదరాబాద్,ఏప్రిల్18:** హైదరాబాద్ మహానగరంలో ప్రతిరోజు ఏదో ఒక మూలన మత్తు పదార్థాలు పోలీసుల రైడులో దొరుకుతూనే ఉన్నాయి. తాజాగా లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో మరోసారి గంజాయి స్మగ్లింగ్ ఘటన చోటు చేసుకుంది. గంజాయి సరఫరాకు రైలు మార్గాన్ని ఎంచుకున్న ముఠా అనుమానిత ప్రవర్తనతో పోలీసులకి చిక్కింది. తనిఖీల్లో భాగంగా కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తున్న సమయంలో ఉన్న ఓ బ్యాగుపై అధికారులు దృష్టి సారించారు.ఆ బ్యాగు పరిశీలన చేయగా.. అందులో 13 ప్యాకెట్లుగా ప్యాక్ చేసిన 12 కిలోల గంజాయి ఉన్నట్లు- రైల్వే పోలీసులు గుర్తించారు. ఇది సుమారు రూ. 6 లక్షల విలువచేసే గంజాయిగా అధికారులు తెలిపారు. దీనితో ఇప్పుడు ఈ బ్యాగును ఎవరు ఉంచారన్న కోణంలో రైల్వే పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇటీవలి కాలంలో గంజాయి తరలింపుకు రైలు మార్గం ఎక్కువగా ఉపయోగపడుతోందని పోలీసులు భావిస్తున్నారు. నిన్న (గురువారం) కూడా ఇదే తరహాలో దాదర్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న సమయంలో, 12 కిలోల గంజాయితో ఓ వ్యక్తిని పట్టు-కున్నారు. పోలీసుల విచారణలో ఒడిశా రాష్ట్రం భరంపురా నుంచి గంజాయి తరలింపుగా ఈ ఘటనలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అంతర్‌రాష్ట్ర గంజాయి స్మగ్లర్ సమీరా బిసోయ్‌ను కూడా జీఆర్‌పీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనల నేపథ్యంలో రైల్వే స్టేషన్లలో తనిఖీలు ముమ్మరం చేసినట్లు- అధికారులు తెలిపారు. ప్రమాదకర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటు-న్నారు. ప్రతి ప్రయాణికుడు అనుమానాస్పద వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఇటు-వంటి అక్రమ కార్యకలాపాలను వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పోగొట్టుకున్న ఫోన్లను బాధితులకు అప్పగించిన చిట్యాల సీఐ డి మల్లేష్



**చిట్యాల ఏప్రిల్ 18** పోగొట్టుకున్న ఫోన్లను శుక్రవారం చిట్యాల సిఐ డి మల్లేష్ బాధితులకు అప్పగించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో గల జూకల్ గ్రామానికి చెందిన సిరిగిరి రవీందర్ రెండు నెలల క్రితం తమ ఒప్పో మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్నాడు. అలాగే వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన ఉప్పుల రవీందర్ నెల క్రితం తన రెడ్ మీ ఫోన్ ను పోగొట్టుకోని..చిట్యాల పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా..సీఈఐఆర్ పోర్టల్ ద్వారా చిట్యాల పోలీసులు ఫోన్లను గుర్తించారు. కాగా శుక్రవారం చిట్యాల ఎస్ఐ శ్రవణ్ కుమార్ తో కలిసి చిట్యాల సిఐ డి మల్లేష్ బాధితులకు ఫోన్లను అప్పగించారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించిన కానిస్టేబుల్ లాల్ సింగ్ ని సీఐ మల్లేష్ అభినందించారు.

# ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి సీతక్క



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 18**
ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహంలో మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియే షన్ నాయకులు, అనంతరం టి డబ్ల్యూ జె ఏ నూతన డైరీ ని ఆవిష్కరిం చిన మంత్రి సీతక్క ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏజెన్సీ గ్రామాల లోని ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాలని మంత్రి సీతక్క ట్రైబల్ జర్నలిస్టులను సూచించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బానోతు, వెంకట్ నాయక్, ములుగు జిల్లా అధ్యక్షులు, బానోత్ వెంకన్న, గౌరవ అధ్యక్షులు భూక్య సునీల్, జిల్లా కార్యదర్శి, ముక్లాత్, శరత్, జిల్లా నాయకులు, భానోత్, యోగి కేతిరి బిక్షపతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# రామప్పలో తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ ఉగాది టు ఉగాది నూతన డైరీ ఆవిష్కరణ





**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 18** ములుగు జిల్లాలోని యునెస్కో గుర్తింపు పొందిన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వారసత్వ సంపద కాకతీయుల కాలంనాటి పాలంపేట రామప్ప దేవాలయంలో రామలింగేశ్వరుడు కొలువైన ఈ దేవాలయంలో అర్చక ఉద్యోగ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కోమాల్లపల్లి హరీష్ శర్మ, మోహనపుమఠం ఉమాశంకర్ దేవాలయ సిబ్బందితో కలిసి తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ ఉగాది టూ ఉగాది నూతన డైరీ ని ఆవిష్కరించడం జరిగింది. ఈ రామప్ప దేవాలయం కేంద్ర పురావస్తు శాఖ ఆధీనంలో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) దేవాలయం ముందు భాగంలో టూరిజం శాఖతో కలిపి అభివృద్ధికి పెద్దపీఠం వేస్తున్నారని ఉపేందర్ శర్మ పేర్కొన్నారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్రంలోని దేవాలయ అభివృద్ధి ప్రాచీన దేవాలయాల అభివృద్ధి కొరకు నిరంతరం వాటి అభివృద్ధికి దోహద పడుతూ నిధులు కేటాయిస్తూ ముందుకు సాగుతున్నారని అర్చక ఉద్యోగులు ధూపదీప నైవేద్య అర్చకుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జేఏసీ పక్షాన వినత పత్రం ఇవ్వడం జరిగిందని త్వరలోనే ముఖ్యమంత్రి స్వయంగా తన సదస్సు ఏర్పాటు చేస్తానని అర్చక ఉద్యోగులకు హామీ ఇచ్చారు.

# భూ భారతి పోర్టల్ పై హర్షం వ్యక్తం చేసిన రైతులు

**రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు**



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 18** :వెంకటాపూర్ మండలానికి చెందిన రైతు మొగిలి మాట్లాడుతూ గతంలోని పాలకులు ఏర్పాటు చేసిన ధరిణి తో అనేక ఇబ్బందులకు గురయ్యామని, తమభూమి తమ పేరు మీదికి మార్చుకోవడానికి చెప్పులు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరిగామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో తమ ఇబ్బందులు తొలిగిపోయే అవకాశం ఉందని ఆశా భావం వ్యక్తం చేశారు.తైనేని సరోజన.తమ పేరు మీదికి తమ భూమిని మార్చాలని కోరుతూ గత పది సంవత్సరాలుగా అన్ని కార్యాలయాల చుట్టూ తిరిగినప్పటికీ తన సమస్య పరిష్కారం కాలేదని మరో మహిళ రైతు తైనేని సరోజినీ ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో సాదా బైనమా ద్వారా పత్రాలు ఇచ్చినప్పటికీ ధరణి పోర్టల్ లో పేరు నమోదు కాకపోవడంతో రైతుబంధు అందలేదని, బ్యాంకులవారు రుణాలు ఇవ్వలేదని అన్నారు. తన ఇబ్బందులను గుర్తించి నూతన భూ భారతి లో పట్టా అందజేయాలని కోరారు.పర్వతాలు తాను సాగు చేసుకుంటున్న భూమిలో పలు రకాల పంటలు పండిస్తున్నప్పటికీ నేటి వరకు తన పేరుపై పట్టా కాలేదని మరో రైతు పర్వతాలు తెలిపారు. తాను మోకాపై ఉన్నప్పటికీ ఇతరుల పేరుపై భూమి ఉందని, ఇప్పటికైనా తన పేరుపై పట్టా చేయాలని కోరారు.

# నేల రాలిన పంటలు..అడుగంటిన ఆశలు

**అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి**
**-అసత్యపు ప్రచారాలు..వినతి పత్రాలతో ప్రజలకు ఒరిగేదేమీ లేదు**
**-భూపాలపల్లి ఎమ్మెల్యేకు రైతులపై ఏమాత్రం ప్రేమ ఉన్న తెలంగాణలో ఫసల్ బీమా యోజన అమలయ్యేలా ముఖ్యమంత్రిని ఒప్పించండి**
**-నష్టపోయిన రైతుల పంట పొలాలను పరిశీలిస్తున్న చందుపట్ల కీర్తిరెడ్డి**



**మొగుళ్ళ పల్లి ఏప్రిల్ 18** రెక్కల కష్టాన్ని నమ్ముకొని పంటలు పండించిన రైతన్నకు అకాల వర్షాలు తీవ్ర నష్టాన్నే మిగిల్చాయని..చేతికొచ్చిన పంట కళ్ళముందే కొట్టుకుపోతుంటే ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో రైతులు కూరుకుపోతున్నారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి ఆవేదనను వ్యక్తం చేశారు. ఈనెల 15న రాత్రి ఈదురు గాలులతో కురిసిన వడగండ్ల వాన వల్ల నష్టపోయిన రైతుల పంటలను శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మోరే వేణుగోపాల్ రెడ్డి, నేతృత్వంలోని బిజెపి బృందంతో పర్యటించి పంటలను పర్యవేక్షించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈదురు గాలులతో కురిసిన వడగండ్ల వానకు వరి, మామిడి, మొక్కజొన్న అరటి, మిర్చి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. రైతులపై ఏమాత్రం ప్రేమ ఉన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వెంటనే స్పందించి అకాల వర్షాలతో నష్టపోయిన పంటలను సర్వే చేయించి..పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ:50 వేలు ఇప్పించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించాలని డిమాండ్ చేశారు. అసత్యపు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. అధికారంలో ఉండి వినతి పత్రాలు ఇస్తే ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. దేశవ్యాప్తంగా బీమా యోజన అమలవుతుంటే, తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. దీంతో అకాల వర్షాలకు..ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉన్న సాన్నిహిత్యంతో తెలంగాణలో ఫసల్ బీమా యోజనను అమలు చేసే విధంగా కృషిచేసి రైతులను ఆదుకోవాలే తప్ప..మీ చేతకానితనాన్ని కేంద్ర ప్రభుత్వంపై నెట్టడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అన్నమనేని భూమారావు, బలుగూరి రాజేశ్వర్ రావు, లోకులబోయిన తిరుపతి, మండల ఉపాధ్యక్షులు బలుగూరి కిషన్ రావు, రంగపురం మాజీ ఉప సర్పంచ్ వైనాల ప్రియాంక శివకుమార్, నాయకులు బలుగూరి తిరుపతిరావు, అరికాంతపు కృష్ణారెడ్డి, చిలుకమారి రాజేంద్రప్రసాద్, రంగపురం బూత్ అధ్యక్షులు తక్కలపల్లి విజేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి కన్నీటిని తుడవటానికి తీసుకొచ్చిన చట్టమే భూభారతి











**పార్ట్- బి లో ఏడు లక్షలు ఎకరాలకు పరిష్కారం చూపిస్తాం.**
**అబాదీ ఇళ్లకు కూడా డాక్యుమెంట్లు.**
**త్వరలో భూభారతి టోల్‌ఫ్రీ నెంబర్.**
**గిరిజన ప్రాంత సమస్యలపై కమిటీ ఏర్పాటు.**
**ప్రభుత్వం ఒక చట్టం రూపొందిస్తే ఆ చట్టం పేదవాడికి చుట్టంలాగా ఉండాలి.**
**ఈ చట్టం ద్వారా ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరుగుతుంది.**
**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**

**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 18** గత ప్రభుత్వం కుట్ర పూరితంగా పార్ట్ -బి లో పెట్టిన 18 లక్షల ఎకరాలలో ఆరు నుంచి ఏడు లక్షల వరకు వ్యవసాయ భూములు ఉన్నాయని ఈ భూము లకు ఈ భూభారతి చట్టంతో పరిష్కారం చూపిస్తామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖమంత్రి దనసరి అనసూయ సీతక్క ,మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, ప్రిన్సిపాల్ సెక్రటరీ ఫైనాన్స్ రామకృష్ణ రావు, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు,వర్ధన్నపేట శాసన సభ్యులు నాగరాజు,ప్రిన్సిపాల్ సెక్రటరీ సి సిఎల్ ఏ రెవిన్యూ బుద్ధ ప్రకాష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. లతో భూభారతి పైలెట్ ప్రాజెక్టును ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేదల కన్నీటిని తీర్చేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చాం అన్నారు. ఎన్నికలకు ముందు ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని మేము ఇచ్చిన హామీని ప్రజలు విశ్వసించి ప్రజలు ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారు.ఇందిరమ్మ రాజ్యంలో భూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యంగా పనిచేస్తాం అన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టకుండా రైతులకు సేవలు అందిస్తాం అన్నారు. రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే చెప్పులు అరిగేలా అధికారుల చుట్టూ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగారని ఇప్పుడు ఇంకా ఆ అవసరం రైతులకు లేదని అధికారులే రైతుల వద్దకు వచ్చి వారి భూ సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిపై గత పాలకులు ఏనాడు కూడా రెవెన్యూ సదస్సు పెట్టలేదని ఒకవేళ రెవెన్యూ సదస్సులు పెట్టి ఉంటే ఆనాడే ఆ ప్రభుత్వం పై ప్రజలు తిరగబడేవారని, గత పాలకులు చేసిన తప్పులను ఇప్పటికీ గ్రహించడం లేదని వారికి జ్ఞానోదయం కావడం లేదన్నారు.గతంలో 2020- ధరణి చట్టాన్ని తీసుకువస్తే మేం దానిని బంగాళాఖాతంలోకి విసిరేసి సామాన్య ప్రజల కోసం 2025- భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చాం పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు డాక్యుమెంట్లు లేని అబాదీ ఇల్లు అని పిలుచుకునే నివాసగృహాలకు డాక్యుమెంట్లు ఇచ్చే దిశగా చర్యలు చేపడుతున్నాం అన్నారు.భూ భారతి సమస్యల పరిష్కారానికి గాను తమ కార్యాలయం, సిసిఎల్ఎ కార్యాలయంను అనుసంధానించే టోల్ ఫ్రీ నెంబరును త్వరలో ప్రజలకు తెలియజేస్తాం అని తెలిపారు.గిరిజన, గిరిజనేతరులు ఉండే ప్రాంతంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఒక కమిటీని నియమిస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు.2020 ధరణి చట్టంలో సాదా బైనమ అనే అంశాన్ని గత ప్రభుత్వం తొలగించిందనీ అన్నారు. గతంలో రైతులు సాదా బైనామ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న 9 లక్షల 24 వేల దరఖాస్తులలో సక్రమంగా ఉన్న దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ చట్టం ద్వారా భూమిపై ఎవరైతే కాస్తు లో ఉంటారో వారికే పాస్ బుక్ ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు.గ్రామాలకే రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల సమస్యలను పరిష్కరిస్తారని భరోసా కల్పించారు. ధరణి పార్ట్ బి లో ఉన్న ఆరు నుంచి ఆరున్నర లక్షల ఎకరాల పేదవారి భూములకు భూభారతి 2025 చట్టం ద్వారా పరిష్కారం దొరుకుతుందని తెలిపారు.నాయకుల స్వార్థం కోసం గాని, వారి ప్రయోజనాల కోసం చేసే చట్టం కాదు కేవలం పేద ప్రజల ప్రయోజనాల కోసం చేసిన చట్టమే భూభారతి చట్టం అని అన్నారు.ప్రజా ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుంది అన్నారు.ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందనీ, పేదవాడి చిరకాల కోరిక ఇందిరమ్మ ఇల్లు అని, కుల, మత, వర్ణ, వర్గ, ప్రాంత, పార్టీలకు అతీతంగా ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం అని హామీ ఇచ్చారు.ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందరికీ అందించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాబినెట్ మంత్రులు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు స్వయంగా పేదవాడి కష్టాన్ని వారి సమస్యలను తెలుసుకోని వాటి పరిష్కారం చూపాలన్నారు.రైతులు తొందరపడి భూభారతి చట్టం ద్వారా తమకు న్యాయం జరగలేదని ఎవరూ కూడా అపోహలకు నిరాశ నిస్పృహలకు లోను కావద్ధని అన్నారు.రైతులకు భూభారతి చట్టం అమలు విషయంలో ఏమైనా సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ భూభారతి చట్టంతో రైతులందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రైతులందరికీ తల్లి లాంటి భూభారతి చట్టాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు .రైతులు ఎవరు మధ్యవర్తులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు అన్నారు.స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. రైతును రాజు చేయాలనే ఉద్దేశంతోనే ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని పేర్కొన్నారు.చట్టాల అమలులో అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అవినీతి రహితంగా కొనసాగించాలని సూచించారు. తప్పులు చేసే అధికారులపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ..తల్లికి బిడ్డకు ఎలాంటి సంబంధం భూమికి రైతుకు అలాంటి సంబంధం.రైతుల సమస్యలను పరిష్కరించడానికి భూ భారతి చట్టం.పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.పేదల సంక్షేమ ధ్యేయంగా రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, తల్లి బిడ్డకు ఎలాంటి సంబంధం ఉంటుందో అదే తరహాలో భూమికి రైతుకు సంబంధం ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు.గత ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకొచ్చి రైతులు ఆత్మహత్యలకు కారకులు అయ్యారని, నేడు రైతుల భూ సమస్యను పరిష్కరించడానికి సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. కాస్తూలో ఉన్న నిజమైన రైతులకు భూమి హక్కు పత్రాలు కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు పోతున్నదని, భూమి రైతుకు ఆదాయం బలమని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం రైతులు పండించిన సన్నబడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వడమే కాకుండా పండించిన సన్న వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేసి బియ్యం రూపంలో తిరిగి ప్రజలకే ఉచితంగా అందిస్తున్నదని అన్నారు. ధరణి పేరుతో గత పాలకులు రైతులను దగా చేశారని, అధికారులను బెదిరించి గత ప్రభుత్వ నాయకులు అక్రమంగా వందల ఎకరాల భూములు వారి పేరు మీద నమోదు చేసుకొని కోట్లాది రూపాయల రైతుబంధు దిగమింగారిని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా ఆక్రమించుకున్న భూములతో పాటు ప్రభుత్వ భూములను కాపాడేందుకే ప్రభుత్వం నూతన చట్టాన్ని తెచ్చిందని, నూతన చట్టాన్ని అధికారులు చిత్తశుద్ధితో అమలు చేయాలని సూచించారు. ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ అప్పులు తీర్చుతూ సంక్షేమ ఫలాలను అందిస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 59 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నదని వివరించారు.మహిళలు ఆర్థికంగా ఎదగడానికి పలు వ్యాపారాలు చేయడానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలు గుర్తించాలని కోరారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణారావు మాట్లాడుతూ భూభారతి చట్టంతో రాష్ట్రమంతటా పండగ వాతావరణం మొదలైందని అన్నారు. ఈ చట్టంపై అవగాహన కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో అవగాహన కార్యక్రమాలు, జిల్లా కలెక్టర్ లు స్వయంగా ప్రతి రైతుతో మాట్లాడుతూ చట్టంపై అవగాహన పెంచుతూ రైతుల భూ సమస్యలను తెలుసుకుంటున్నారని వివరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా , ఏ భూమి పై కాస్తు లో ఉన్నారో , వారి ఆధీనంలో ఉన్న భూమిపై హక్కు ఎలా కల్పించాలో ఈ చట్టం వివరంగా ఉందని స్పష్టం చేశారు. మహబూబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల కళ్ళలో ఆనందం నింపాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు వాగ్దానంలో అన్నింటిని అమలు చేస్తున్నామని, ఇచ్చిన వాగ్దానాలు కాకుండా నూతన పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యంతో నిరుపేదలు కడుపునిండా తిండి తింటున్నారని హర్షం వ్యక్తం చేశారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఎన్ ఆర్ నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు ధరణి పేరుతో రైతులను దగా చేశారని, గత పది సంవత్సరాలుగా రైతులకు భూములపై హక్కులను కల్పించడంలో విఫలమయ్యారని అన్నారు. గ్రామ స్థాయిలో పనిచేస్తున్న వీఆర్వోలను అన్యాయంగా తొలగించి ఆవేదనకు గురి చేశారు అని, దున్నేవాడికే భూమి హక్కులు ఇవ్వాలని ఉద్దేశంతో భూభారతి పోర్టల్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. తీసుకువచ్చిన నూతన చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల పాపం తగిలే గత ప్రభుత్వం ఓటమి పాలైందని అన్నారు. జిల్లాలో పనిచేస్తున్న రెవెన్యూ అధికారులు రైతులను ఎవరికి ఇబ్బందులకు గురి చేయవద్దని కోరారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కోసం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాన్ని ఎంపిక చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. 2025 భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి కలిగి ఉండాలని సూచించారు. నూతన చట్టంలో 14 రకాల వెసులుబాటు పొందుపరచడం జరిగిందని అన్నారు.భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను స్థానిక రెవెన్యూ , ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ సత్వరమే పరిష్కరించే అవకాశం ఉన్నందున ఈ చట్టంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.మ్యూటేషన్ ద్వారా వచ్చే సమస్యలను పరిష్కరించడం కోసం స్థానిక రెవెన్యూ అధికారులు దరఖాస్తు చేసుకున్న గ్రామాన్ని సందర్శించి వివరాలను పరిశీలించిన అనంతరం రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు.భూమి సర్వే నెంబర్ , సరిహద్దులు , పూర్తి వివరాలు ఏర్పాటు చేసి ప్రతి భూమికి భూదార్ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.భూధార్ నెంబర్ ద్వారా అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని స్పష్టం చేశారు.

# తాటి ముంజల పోషకాలు మెండు





**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 18** :వేసవిలో మాత్రమే కనిపించే సీజనల్ ఫుడ్ తాటి ముంజలు..పోషకాల్లో మెండు..మండుతున్న ఎండల నుంచి ఉపశమనాన్ని కలిగించే దివ్య ఔషధం..ప్రకృతి వరప్రసాదంగా మారి ప్రజలకు ఎంతో మేలు చేస్తాయి..తాటి ముంజల వలన ఎన్నో ఉపయోగాలున్నాయి.

1) తాటి ముంజలు నీటి శాతం ఎక్కువ ఉండటం వల్ల వేసవిలో వడదెబ్బ తగలకుండా చేస్తాయి.

2) ఇవి శరీర ఉష్ణోగ్రతను తగ్గించి..శరీరాన్ని చల్లబరుస్తాయి.

3) వీటిలో ఉండే అధిక నీటి శాతం వలన శరీరం డీహైడ్రేషన్ భారీన పడకుండా చేసి శరీరానికి చలువని అందిస్తాయి.

4) వీటిలో పొటాషియం సమృద్ధిగా ఉండటం వలన రక్తపోటు అదుపులో ఉండి గుండె ఆరోగ్యానికి సహాయపడతాయి.

5) తాటి ముంజల్లో విటమిన్ బి 7, విటమిన్ కె, సోలెబుల్ ఫైబర్, పొటాషియం, క్యాల్షియం, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ డి, జింక్, ఐరన్ లతో పాటు న్యూట్రిన్స్ ఉంటాయి.

6) తాటి ముంజలు లో ఉండే పోషకాలు జీర్ణ సంబంధిత సమస్యలు తగ్గిస్తాయి. వీటిని తినడం వలన తీసుకున్న ఆహారం సక్రమంగా జీర్ణమై గ్యాస్, ఎసిడిటి, కడుపు ఉబ్బరంగా ఉండే ఉదర సంబంధిత సమస్యలు చాలావరకు తగ్గిపోతాయి.

7) వేసవిలో ఎండ కారణంగా వచ్చే వికారం, వాంతులను నివారిస్తాయి.

8) మహిళల్లో రొమ్ము క్యాన్సర్ అవకాశాలను బాగా తగ్గిస్తాయి.

9) వేసవిలో వచ్చే చికెన్ పాక్స్ ని నివారించి, శరీరాన్ని చల్లగా ఉంచుతాయి.

10) అలాగే శరీరంలోని అధిక బరువును తగ్గించేందుకు తాటి ముంజలు ఎంతో సహాయపడతాయి.

మామిండ్ల సంపత్ గౌడ్ గ్రామం లక్ష్మీదేవి పేట వెంకటాపూర్ మండలం జిల్లా ములుగు

# పోగొట్టుకున్న మొబైల్ ను బాధితునికి అప్పగించిన ఎస్ఐ అశోక్



**మొగుళ్ళ పల్లి ఏప్రిల్ 18** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రం శివారులో గల ఆరెపల్లికి చెందిన గైకాడి నరేష్ శుక్రవారం తన మొబైల్ ను పోగొట్టుకొని మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన కానిస్టేబుల్ జ్యోతి సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్ ను కనుగొన డంతో..ఎస్ఐ బి అశోక్ బాధితున్ని పోలీస్ స్టేషన్ కు పిలిపించి మొబైల్ ఫోన్ ను అప్పగించారు. వెంటనే స్పందించి మొబైల్ ఫోన్ ను కనుగొన్న కానిస్టేబుల్ జ్యోతిని ఈ సందర్భంగా ఎస్ఐ అభినందించారు.ద

# గీత కార్మికులను సాంఘిక బహిష్కరణ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి.

**రాజ్యాంగ విరుద్ధమైన విలేజ్ డెవలఫ్ కమిటీ లను నిషేధించాలి**



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 18** : కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెబోయిన రవి గౌడ్ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ములుగు జిల్లా వ్యాప్తంగా కల్లు గీత కార్మికుల నీరసనలు ములుగు :నిజామాబాద్ జిల్లా తాళ్ల రాంపూర్ గ్రామంలో గీత కార్మికులను సాంఘిక బహిష్కరణ చేసి, శ్రీరామనవమి నాడు గుడిలోకి వచ్చిన మహిళలను గెంటివేసి అవమానపరిచి, ఉపాధి కల్పించే ఈత చెట్లను తగులబెట్టిన విలేజ్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కల్లు గీత కార్మిక సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి. రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెబోయిన రవి గౌడ్ డిమాండ్ చేశారు,ఈ మేరకు ములుగు మండలం సర్వాపూర్ లో ఆయనగీత కార్మికుల తో నిరసన చేయడం జరిగింది.ఈసందర్భంగా రవిగౌడ్ మాట్లాడుతునిజామాబాద్ జిల్లా తాళ్లరాం పూర్లో జరిగినసంఘటన దృష్ట్యా విలేజ్ దేవాల్ప్ కమిటీ పెద్దలను తక్షణమే అరెస్ట్ చేయాలనీ రవిగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు..రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ములుగు జిల్లా వ్యాప్తంగకల్లు గీత కార్మికులు తాటి వనాల దగ్గర నిరసనతెలియ చేయడం జరిగింది. ప్రభుత్వా యంత్రాంగం ఇప్పటికైనా స్పందించి కల్లు గీత కార్మికుల ను ఇతర చేతి వృత్తి దారులను వారి వృత్తులు చేసుకోవడానికి రక్షణ కల్పించాలనిరవిగౌడ్ కోరారు.

# మండే ఎండల్లో మిమ్మల్ని కూల్ చేసే కీరా దోసతో ఆరోగ్య అద్భుతాలు!

కీరాదోసతో ఆరోగ్య ప్రయోజనాలు ముఖ్యంగా ఈ వేసవి కాలంలో కీరా దోసకాయ పంట బాగా వస్తుంది. సామాన్యులకు సైతం అందుబాటులో ఉండే కీరా దోసకాయ తినడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. కీరా దోసకాయ తినడం వలన జీరక్రియ మెరుగుపడుతుంది. మలబద్ధక సమస్యను అరికడుతుంది. అధిక బరువును నియంత్రిస్తుంది. కీరా దోసకాయను ఆహారంలో భాగంలో చేర్చుకోవడం వలన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. కంటి చూపు మెరుగుపడుతుంది.ఈ ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టే కీరా దోస కీరా దోసలో ఫైబర్ ఎక్కువగా ఉండటంతో కడుపులో ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గిస్తుంది. కీరా దోసకాయలో ఉండే మిటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచుతుంది.కీరా దోసకాయలలో ఉండే మిటమిన్ కే వలన ఎముకల సంబంధిత వ్యాధులు రాకుండా ఉంటాయి. మరియు ఎముకలు బలంగా తయారవుతాయి.చర్మ సంబంధిత వ్యాధులు రాకుండా కీరా దోస నివారిస్తుంది. చర్మం ముడతలు రాకుండా సహాయ పడుతుంది. చర్మం పొడిబారకుండా కాంతివంతంగా ఉంటుంది.. కీరాదోసతో షుగర్ కంట్రోల్ డయాబెటిస్ వ్యాధితో బాధ పడేవారికి కీరా దోసకాయ తినడం వలన మంచి ప్రయోజనం కలుగుతుంది. ఉదయం,మధ్యాహ్నం సమయాల్లో ఆహారంలో కీర దోస కాయను చేర్చుకుంటే మీ షుగర్ కంట్రోల్ అవుతుంది. కీరా దోసకాయలో చాలా పోషకాలు ఉండటం వలన మన ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తుంది. కీరా దోసకాయలను తినటం వలన రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఇది గుండె సంబంధిత వ్యాధులు రాకుండా చేస్తుంది.మానసిక ఒత్తిడికి చెక్ మన శరీరంలో ఉన్న టాక్సిన్స్ ను బయటకు పంపి శరీరాన్ని రిపేర్ చేస్తుంది. ఎండాకాలంలో కీరా దోసకాయ శరీరంలో వేడిని తగ్గించి శరీరాన్ని చల్లబరుస్తుంది. కీరా దోస మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. కీరా దోసలో క్యాన్సర్ ను నిరోధించే గుణాలున్నాయి.

# జర్నలిస్టులకు ఇంటి స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలి

**ఐజేయూ ములుగు జిల్లా అధ్యక్షుడు షఫీ**
**ఇంటి స్థాలాలు డబుల్ బెడ్రూమ్స్ ఇండ్లు జర్నలిస్టులకు కేటాయించాలి**
**ఐ జే యూ. టి యు డబ్ల్యూ జే. యూనియన్**



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 18** ములుగు జిల్లా వెంకటాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో భూ భారతి కార్యక్రమం ప్రారంభోత్సవానికి విచ్చేయడంతో. ఐజేయూ ములుగు జిల్లా అధ్యక్షులు ఎండి షఫీ. జిల్లా ఉపఅధ్యక్షులు బేతి సతీష్. గంపల శివ కుమార్. సాయిని శ్రీనివాసు. మధరి సురేష్. పిట్టల మదుసుదన్. సృజన్. అఫ్జల్ పాషా. తదితరులు ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ రాష్ట్ర మంత్రివర్యులు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. పంచాయతీరాజ్ శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క. దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ. ఎంపీ బలరాం నాయక్. వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ. గార్లకు జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలిని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రులు ఈ నెల చివరి వారంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు. ఇండ్లు మంజూరు చేయడం కోసం కృషి చేస్తామన్నారు. జర్నలిస్టుల సేవలు అందించడంలో ముందు ఉండి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తునారు అంటూ జర్నలిస్టుల సేవలను అభినందించారు. నిజాలను నిర్భయంగా స్వేచ్ఛగా ప్రజల సమస్యలు పరిష్కరం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు అన్నారు ఈ కార్య క్రమంలో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణితో రామప్ప కనుమరుగు

**భవిష్యత్తు ప్రమాదాలపై చర్చ**
**రామప్ప లో ప్రపంచ వారసత్వ దినోత్సవం**
**నిర్వహించిన కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్**



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 18**:సింగరేణి ఓపెన్ కాస్ట్ కు ప్రభుత్వం అనుమతులు ఇస్తే రాబోయే రోజుల్లో దానివల్ల వచ్చే పర్యవసానాల మూలంగా రామప్ప దేవాలయం కనుమరుగయ్యే అవకాశం ఉందని కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ పాండురంగారావు అన్నారు.ఆయన ఆ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ వారసత్వ దినోత్సవం రామప్ప దేవాలయంలో టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు ,మాజీ తెలంగాణ రాష్ట్ర జలవనుల అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈ ప్రకాష్ గారితో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా వారు భవిష్యత్తులో రామప్ప దేవాలయానికి ఏర్పడనున్న ప్రమాదాల గురించి చర్చించారు,రామప్ప దేవాలయం పరిరక్షనలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. 800 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ములుగు జిల్లాలో ఉండడం మనకెంతో గర్వకారణం అన్నారు.సింగరేణి సంస్థ 300 మీటర్ల లోతు వరకు ఓపెన్ కాస్ట్ నిర్వహించడం మూలంగా తలెత్తే ప్రమాదాలను ఈ సందర్భంగా ఆయన వివరించారు గతంలో రామప్ప దేవాలయ పరిసర ప్రాంతాల్లో భూకంపాలు వచ్చిన ఆనవాళ్లు కూడా ఉన్నాయన్నారు. సింగరేణి సంస్థ ఇక్కడ తవ్వ కలు చేపడితే రామప్ప సరస్సులో బుంగలు ఏర్పడి రామప్ప కట్ట కూడా తెగి ఆ నీటి మూలంగా దేవాలయంతోపాటు పరిసర గ్రామాలు కూడా మునక గురయ్యే అవకాశం ఉందన్నారు. సింగరేణి సంస్థ రామప్ప దేవాలయ పరిసరాల్లోకి పనులు పెట్టకుండా ప్రభుత్వం పర్మిషన్లు ఆపి ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప దేవాలయాన్ని కాపాడేందుకు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ దేవ ప్రతాప్, ప్రొఫెసర్ సాంబయ్య, ప్రొఫెసర్ గణపతి రామప్ప పరిరక్షణ సమితి అధ్యక్షులు రామ్మోహన్రావు,మాజీ ఎన్ ఐ టి వరంగల్ ప్రొఫెసర్ జి ఆర్ సి రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం తో పసిపాప మృతి

**బాధ్యులైన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి**
**బడే నాగ జ్యోతి గారు**
**మాజీ జడ్పీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్**
**పర్యాటనలు కాదు... ప్రభుత్వ ఆసుపత్రులను మెరుగుపరచండి...**
**ములుగు లో ఏం అభివృద్ధి చేశారని ఇన్ని హంగులు ఆర్భాటాలు చేస్తుంది సీతక్క..**
**పసిపాప చనిపోతే ఆ కుటుంబాన్ని పరామర్శించారా?**



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 18** ములుగు మండలం లోని బండారుపల్లి గ్రామానికి చెందిన బిల్లా రవళి పురిటి నొప్పులతో నిన్న సాయంత్రం ములుగు ప్రభుత్వ ఆస్పత్రికి రాగా వైద్యురాలు డెలివరీ చేస్తామని చెప్పి, మరో వైద్యురాలు నార్మల్ డెలివరీ ట్రై చేస్తున్నామని చెప్పిగా తెల్లవారుజామున డెలివరీ చేయగా పసిపాప మృతి చెందింది. కుటుంబ సభ్యులు ఆందోళన కు గురయ్యారు, ఈ విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో పసిపాప మృతి దేహాన్ని చూసి బాధ్యులైన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బడే నాగజ్యోతి అన్నారు, బాధ్యత కుటుంబానికి ఓదార్పు వారికి మనోధైర్యం ఇచ్చారు,ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల పోరం అధ్యక్షుడు పోరిక విజయ్ రామ్ నాయక్, జిల్లా యూత్ అధ్యక్షులు కోగిల మహేష్, తదితరులు పాల్గొన్నారు

# సీటీ స్కాన్‌తో క్యాన్సర్ ! వయసు ఎంత తక్కువైతే ముప్పు అంత ఎక్కువ

**ఈస్ట్ ఆంగ్లియా (యూకే):** మానవ శరీరంలో క్యాన్సర్‌ను కనుగొనడానికి సీటీ స్కాన్ నిర్వహిస్తారు. కానీ సీటీ స్కాన్ చేయడం వల్ల ఆరోగ్యంగా ఉన్న వారికి సైతం క్యాన్సర్ వచ్చే ప్రమాదమున్నదని తాజా అధ్యయనం వెల్లడించింది. ఆధునిక వైద్య పరిజ్ఞానంలో సీటీ స్కాన్ అనేది ఎంతో కీలకంగా మారిన సంగతి తెలిసిందే. సీటీ స్కాన్ చేయడం ద్వారా శరీరంలోని రుగ్మతలను వేగంగా, సమగ్రంగా తెలుసుకొనే అవకాశం కలుగుతుంది. డాక్టర్లకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారింది. అయితే ఈ పరిజ్ఞానంపై అధికంగా ఆధారపడటం ప్రమాదకరం కావచ్చని ఈ అధ్యయనం హెచ్చరించింది. జామా ఇంటర్నల్ మెడిసిన్ పత్రికలో ఈ వివరాలు ప్రచురించారు.ఇదే రీతిలో కొనసాగితే..అమెరికాలో 2023లో నిర్వహించిన సీటీ స్కాన్‌ల కారణంగా లక్ష క్యాన్సర్ కేసులు అధికంగా నమోదయ్యే అవకాశం ఉన్నదని ఆ అధ్యయనం హెచ్చరించింది. సీటీ స్కానింగ్‌ల రేటు ఇప్పుడున్న రీతిలోనే కొనసాగితే.. కేవలం సీటీ స్కాన్‌ల కారణంగానే ప్రపంచవ్యాప్తంగా ఐదు శాతం క్యాన్సర్ కేసులు పెరగవచ్చని తెలిపింది. ఇది ఆందోళనకరమని పేర్కొంది. అమెరికాలో గత పదేండ్ల కాలంలో సీటీ స్కాన్‌ల సంఖ్య 30 శాతం పెరిగిందని తెలిపింది. ఒకేఒక్కసారి సీటీ స్కాన్ చేయడం వల్ల ముప్పు చాలా తక్కువగా ఉండవచ్చు తప్ప అసలు లేకుండా పోయే అవకాశం లేదని పేర్కొంది. రోగి ఎంత



తక్కువ వయస్సువారైతే ముప్పు అంత అధికంగా ఉంటుందని తెలిపింది. సాధారణంగా వైద్యులు చిన్న పిల్లలకు సీటీ స్కాన్‌ను సిఫారసు చేయరు. 90 శాతం వరకు సీటీ స్కాన్‌లు వయోజనులపైనే జరుగుతున్న నేపథ్యంలో వారికే ముప్పు అధికంగా ఉంటుందని తెలిపింది.ఆ క్యాన్సర్ల ముప్పు..సీటీ స్కాన్ వల్ల ఊపిరితిత్తులు, పెద్ద పేగు, మూత్రాశయానికి క్యాన్సర్ సోకవచ్చని, లుకేమియా రావచ్చని, మహిళలకు రొమ్ము క్యాన్సర్ ముప్పు ఉంటుందని ఆ అధ్యయనం వెల్లడించింది. ఇదే అంశంపై 2009లో జరిగిన ఒక విశ్లేషణలో సీటీ స్కాన్‌ల వల్ల 29 వేల క్యాన్సర్ కేసులు నమోదు కావచ్చని అంచనా వేశారు. కానీ తాజా అంచనా అంతకు మూడు రెట్లు ఉండటం ఆందోళన కరం. పరిస్థితి ఇలాగే కొనసాగితే మద్యం, అధిక బరువు వల్ల ఎదురయ్యే ముప్పుతో సమానంగా సీటీ స్కాన్ బాధితులు కూడా ఉండవచ్చని అంచనా వేసింది. శరీరంలోని ఏ భాగాన్ని స్కాన్ చేసినా ఒకే విధమైన ముప్పు ఉండకపోవచ్చునని, ఉదరం, కటి భాగాన్ని సీటీ స్కాన్ చేయడం వల్ల మాత్రం భవిష్యత్తులో క్యాన్సర్ సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపింది. ఏడాది లోపు పిల్లల తలను సీటీ స్కాన్ చేయడం అత్యంత ప్రమాదకర మని హెచ్చరించింది.అవసరమైతే తప్ప సీటీ స్కాన్ వద్దు..సీటీ స్కాన్ వల్ల క్యాన్సర్ ముప్పు ఉన్నప్పటికీ ప్రాణాలు కాపాడటంలో ఆ పరిజ్ఞానం కీలకమని వైద్యులు పేర్కొంటున్నా రు. ఎమర్జెన్సీ పరిస్థితుల్లో రోగ నిర్ధారణకు సీటీ స్కాన్ దోహద పడుతుందని అంటున్నారు. తాజా హెచ్చరికల నేపథ్యంలో ఇకపై అవసరమైతే తప్ప వైద్యులు సీటీ స్కాన్‌ను సిఫారసు చేయక పోవడం మంచిదని ఆ అధ్యయనం సూచించింది. మరోవైపు సీటీ స్కాన్‌లు క్యాన్సర్ కారకాలని ఈ అధ్యయనం రుజువు చేయలేదని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ అధ్యయనం లోని అంచనాలన్నీ 'రిస్క్ మాడల్స్'పై ఆధారపడినవి తప్ప ప్రత్యక్ష ఆధారాలు కాదని అంటున్నారు. రేడియేషన్ వల్ల క్యాన్సర్ రావచ్చన్నది కొత్త ఆవిష్కరణ కాదని, ఆ ముప్పు మొదటి నుంచీ ఉన్నదని పేర్కొన్నారు.

# ఆకలి సరిగ్గా అవడం లేదా.. ఆహారం తినాలనిపించడం లేదా.. అయితే ఈ చిట్కాలను పాటించండి..

తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోతే అజీర్తి ఏర్పడుతుంది. దీంతో ఆకలి వేయదు. ఆహారం తక్కువగా తింటారు. ఆకలి తగ్గేందుకు పలు ఇతర కారణాలు కూడా ఉంటాయి. జీర్ణాశయంలో ఎంజైమ్‌లు లేదా జీర్ణ రసాల ఉత్పత్తి తగ్గడం, లివర్ పనితీరు మందగించడం, మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యలు ఉండడం వంటి కారణాల వల్ల కూడా ఆకలి ఉండదు. దీంతో ఆహారం సరిగ్గా తినలేకపోతుంటారు. అయితే పలు రకాల చిట్కాలను పాటిస్తే అజీర్తిని తగ్గించి ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేయవచ్చు. దీంతో ఆకలి కూడా పెరుగుతుంది. ఆకలి అసలు లేని వారు కొన్ని చిట్కాలను పాటిస్తే ఎంతో మేలు జరుగుతుంది. ఇక ఆ చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.మిరియాలు..ఆకలిని పెంచడంలో మిరియాలు అద్భుతంగా పనిచేస్తాయి. మిరియాలను పొడిగా చేసి చిటికెడు మోతాదులో తీసుకుని కాస్త తేనెతో కలిపి ఉదయం, సాయంత్రం భోజనానికి 30 నిమిషాల ముందు చప్పరించాలి. దీంతో అజీర్తి తగ్గుతుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. మిరియాల పొడిని మజ్జిగలో కలిపి తాగుతున్నా ఉపశమనం లభిస్తుంది. ఆకలి పెరుగుతుంది. మిరియాలలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థలో ఎంజైమ్‌ల ఉత్పత్తిని పెంచుతాయి. జీర్ణ రసాలు సక్రమంగా ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. దీంతో ఆకలి పెరుగుతుంది. మిరియాలను తేనెతో కలిపి తినడం వల్ల రోగ నిరోధక శక్తి



సైతం పెరుగుతుంది. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే మలబద్ధకం తగ్గుతుంది. మిరియాలతో కషాయం తయారు చేసి కూడా తాగవచ్చు.అల్లం రసం..ఆకలిని పెంచేందుకు అల్లం రసం కూడా ఎంతో పనిచేస్తుంది. ఒక టీస్పూన్ అల్లం రసాన్ని ఉదయం, సాయంత్రం భోజనానికి ముందు సేవించాలి. అల్లంలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవన్నీ పైత్యాన్ని తగ్గిస్తాయి. వికారం, అజీర్తి సమస్యల నుంచి బయట పడేస్తాయి. ఆకలి పెరిగేలా చేస్తాయి. ఆకలి లేని వారు రోజూ అల్లం రసాన్ని తాగుతుంటే ఫలితం ఉంటుంది. అలాగే ఉసిరికాయ జ్యూస్‌ను రోజూ తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఉసిరికాయల్లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థలో ఉండే ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. దీంతో అజీర్తి తగ్గి ఆకలి పెరుగుతుంది. రోజూ ఉదయం పరగడుపునే 30 ఎంఎల్ మోతాదులో ఉసిరికాయ జ్యూస్‌ను తాగుతుంటే మంచి ఫలితం ఉంటుంది.యాలకులు..యాలకులను కూడా ఆహారంలో భాగం చేసుకోవ చ్చు. భోజనం చేసిన తరువాత రాత్రి పూట ఒక యాలక్కాయను నేరుగా అలాగే నమిలి తినాలి. ఇది అజీర్తిని తగ్గిస్తుంది. జీర్ణాశయంలో గ్యాస్ ఉత్పత్తిని అరికడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. దీంతో ఆకలి పెరుగుతుంది. యాలకులను తినడం వల్ల రోగ నిరోధక శక్తి సైతం పెరుగు తుంది. అలాగే నోట్లో ఉండే బ్యాక్టీరియా తగ్గుతుంది. నోటి దుర్వాసన నుంచి ఉపశమనం లభిస్తుంది. యాలక్కాయను రాత్రి పూట తింటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## కుండల వ్యాపారికిరూ.13.55 కోట్ల ఐటీ నోటీసులు



**రాజస్థాన్ :**దేశంలోనే అత్యుత్తమ నెట్ వర్కు కలిగిన కొన్ని సంస్థలు చేసే తప్పులు.. వారి కారణంగా జరిగే పొరపాట్లు అందరిని ఆకర్షిస్తుంటాయి. తాజాగా అలాంటి ఉదంతమే ఒకటి చోటు చేసుకుంది. కుండలు వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారికి కోట్లాది రూపాయిల ఆదాయపన్నుబకాయి ఉందంటూ వచ్చిన నోటీసును చూసి అవాక్కు అయిన పరిస్థితి. తనకు వచ్చిన నోటీసుతో మీడియా ముందుకు రావటంతో ఇతగాడి నోటీసు ఇప్పుడు వైరల్ గా మారింది.రాజస్థాన్ లోని బూందీ జిల్లా ఝూలీజీ కా బరానా గ్రామానికి చెందిన కుండల వ్యాపారి 32 ఏళ్ల విష్ణుకుమార్ ప్రజాపత్. అతడికి వరుస పెట్టి ఆదాయ పన్ను అధికారుల నుంచి నోటీసులు వస్తున్నాయి. దీంతో.. అతగాడికి ఏం చేయాలో పాలుపోని పరిస్థితి. 2020 - 21 ఆర్థిక సంవత్సరానికి అతడికి నోటీసు పంపారు.అతడు రూ.13.55 కోట్ల ఆదాయపన్ను బకాయి ఉన్నట్లుగా ఐటీ శాఖ పేర్కొంది. అయితే.. బాధితుడి పాన్ కార్డు.. ఆధార్ వివరాలు ముంబయికి చెందిన ఒక కంపెనీ దుర్విని యోగం చేసినట్లుగా పోలీసులు గుర్తించారు. ఐపీసీ సెక్షన్ 420 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు.. నోటీసు అందుకున్న కుండల వ్యాపారి ప్రజాపత్ తన ఏడాది మొత్తం కష్టపడినా.. రూ.లక్ష కంటే తక్కువే మిగులుతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ.. తనకొచ్చిన నోటీసులు చూపిస్తున్నాడు. అందుకే.. మీ ఆధార్.. పాన్ కార్డులు ఒక్కోసారి దుర్వినియోగం అవుతుంటాయి. ఇలాంటి వేళలో.. సంప్రదిస్తే మంచిదని చెబుతున్నారు.

## రోడ్డు మీద హీరోలా ఫోజు పోలీసులు తీర్చారు వీడి మోజు



**బెంగళూరు :**ఇంటర్నెట్ వాడకం పెరిగిన తర్వాత ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్ కామన్ అయిపోయింది. అంతే కాకుండా సోషల్ మీడియా ప్రభావం కూడా భారీగా పెరిగి పోయింది. దీంతో సోషల్ మీడియాలో లైకులు, కామెంట్స్, వ్యూస్‌ల కోసం కొంతమంది యువత చేసే విన్యాసాలు శృతి మించిపోతున్నాయి. వాటి కోసం ఎలాంటి పనైనా చేసేందుకు వెనుకాడడం లేదు. అవి వారిని కొన్ని సార్లు ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో తమ రీల్స్‌ను ప్రపంచానికి కొత్తగా చూపించాలనే పిచ్చి తలకెక్కి ఏం చేస్తున్నారో కూడా మర్చిపోతున్నాయి. తాజాగా ఒక మహా ఘనుడు బెంగళూరు నడిరోడ్డునే తన స్టూడియోగా మార్చేశాడు. నడి రోడ్డు మీద దర్జాగా కుర్చీ వేసుకొని కూర్చుని, టీ సిప్ చేస్తూ.. ఏదో పెద్ద స్టార్ హీరోలా ఫోజులు కొడుతూ రీల్ తీశాడు. ఆ వీడియో పుణ్యమా అని తర్వాత పోలీస్ స్టేషన్‌లో పోలీసుల ముందు చేతులు కట్టుకుని నిలబడ్డాడు.సిలికాన్ సిటీ బెంగళూరులోని మగడి రోడ్డు ఇటీవల కాలంలో బాగా ఫేమస్ అయిపోతోంది. ఎందుకంటే అక్కడ ఒక యువకుడు చేసిన 'నడిరోడ్డు టీ పార్టీ' ఇప్పుడు హాట్ టాపిక్ గా మారిపోయింది. ఈ నెల 12న జరిగిన ఈ విచిత్రమైన ఘటనలో ఓ కుర్రాడు ఏకంగా నడిరోడ్డు మీద ఒక కుర్చీ వేసుకుని కూర్చున్నాడు. ఆ తర్వాత ఒక చేత్తో టీ కప్పు పట్టుకుని, మరో చేత్తో ఫోన్ పట్టుకుని ఏదో సినిమాలో హీరోలా బిల్డప్ ఇస్తూ రీల్ తీశాడు. బహుశా ఆ రీల్‌కు మిలియన్ల వ్యూస్ వస్తుండొచ్చని పాపం కలలు కన్నాడు. ట్విస్ట్ మొదలైంది.

## వైజాగ్ పై చేతులెత్తేసిన వైసీపీ విదేశీ క్యాంప్ నుంచే జంపింగులు





**విశాఖ:**యుద్ధానికి ముందే వైసీపీ అస్త్ర సన్యాసం చేసింది. రాష్ట్రంలోని అతిపెద్దైన మున్సిపల్ కార్పొరేషన్ పై పట్టుకోల్పోయింది. అవిశ్వాసంపై చర్చ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమా వేశానికి గైర్హాజరు కావాలని నిర్ణయించింది. దీంతో వైసీపీ మేయర్ హరి వెంకట కుమారికి పదవీ గండం పొంచివున్నట్లేనని చర్చ జరుగుతోంది. గత ఎన్నికల్లో విశాఖ కార్పొరేషనులో మెజార్టీ స్థానాలు దక్కించుకున్న వైసీపీ విశాఖ కార్పొరేషన్ పై జెండా ఎగరేసింది. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మెజార్టీ కార్పొరేటర్లు పార్టీని వీడటంతో మేయర్ హరి వెంకట కుమారి అవిశ్వాసాన్ని ఎదుర్కొంటున్నారు.విశాఖ కార్పొరేషన్ లో మొత్తం 98 మంది డివిజన్లు ఉండగా, వైసీపీ 58, టీడీపీ 30కి మంది కార్పొరేటర్లు ఉండేవారు. దీంతో వైసీపీకి చెందిన హరివెంకట కుమారిని మేయర్ గా ఎన్నుకున్నారు. అయితే ఎన్నికలు జరిగి నాలుగేళ్లు అయిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో వైసీపీ కార్పొరేటర్లు ఆ పార్టీని వీడి టీడీపీ కూటమిలో చేరిపోయారు. ఇలా వైసీపీకి చెందిన దాదాపు 28 మంది పార్టీ మారిపోవడంతో టీడీపీ కూటమికి మెజార్టీ వచ్చింది.

## కర్కస తల్లి బిడ్డల్ని కొడవలికి బలి చేసింది



**హైదరాబాద్ :**హైదరాబాద్ మహానగరంలో ఘోర ఘటన చోటు చేసుకుంది. విన్నంతనే ఉలిక్కిపడేలా.. విషయం తెలిసిన తర్వాత మనసంతా చేదుగా మారే ఈ దుర్మార్గపు ఘటన అమ్మతనానికి మాయని మచ్చలా మార్చింది. కన్నబిడ్డల మీద కసాయితనంతోకొడవలి వేట్లు వేసి.. ప్రాణాలు పోసిన చేతులతోనే ప్రాణాలు తీసింది. కోపం కొద్దీ పిల్లల్నిదండించినా.. తిట్టినా ఆ రోజంతా అమ్మ మనసు ఆందోళన చెందుతుంది. అయ్యో.. అనవసరంగా తిట్టానే.. కొట్టానే అని తల్లడిల్లిపోతుంది. అలాంటి అమ్మ.. పదేళ్ల లోపు ఇద్దరు పిల్లల్ని వేట కొడవలితో దారుణంగా నరికిన దారుణ ఉదంతం హైదరాబాద్ లోని గాజులరామారంలో చోటు చేసుకుంది.పోలీసుల వెల్లడించిన వివరాల ప్రకారం పెద్ద కొడుక్కి ఆరోగ్య సమస్యలు ఉండటం.. చిన్న కొడుకు ఆరోగ్యం దెబ్బ తినటం.. భార్యభర్తల మధ్య నిత్యం గొడవలు.. అన్నింటికి మించి తీవ్ర మానసిక సమస్యలతోనే ఈ కర్కస తల్లి ఇంతటి దారుణానికి తెగబడింది. పిల్లల్నిచంపి తాను చావాలని ముందే అనుకుందేమో..

## వాళ్ళ చావులతో వణికిపోతున్న గ్రామం



**ఆసిఫాబాద్ :**శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందిన నేటి రోజుల్లోనూ ఇంకా ఎన్నో చోట్ల దెయ్యాలు భూతాలు ఉన్నాయన్న భయం, ఊరికి ఏదో జరిగింది అన్న ఆందోళన తెలంగాణ రాష్ట్రం లోని ఓ గ్రామాన్ని వణికిస్తోంది. గ్రామంలో కొద్దిరోజుల వ్యవధిలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు చనిపోవడంతో ఒక్కసారిగా ఊరు ఊరంతా భయాందోళనకు గురైంది.భయం గుప్పిట్లో గ్రామంఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితిలో ఆ గ్రామస్తులు రాత్రివేళ ఇళ్లకు వెళ్లాలంటే భయపడుతున్నారు. రాత్రివేళ ఒక ప్రాథమిక పాఠశాలలో తల దాచుకుంటూ బిక్కుబిక్కుమంటూ జీవనం వెళ్లదీస్తున్నారు. అసలు ఇంతకీ ఆ గ్రామం ఎక్కడ ఉంది? అక్కడ పరిస్థితి ఏమిటి? అన్నది వన్ ఇండియా ప్రత్యేక కథనంలో..తెలంగాణ రాష్ట్రంలోని ఆసిఫాబాద్ జిల్లాలో భయంతో గ్రామాన్ని ఆదివాసీలు విడిచి వెళ్లిన సంఘటన చోటుచేసుకుంది. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న సమతులగుండం గ్రామానికి పెద్ద కష్టమే వచ్చింది.

## ఇక్రిశాట్‌లో బంధించిన చిరుత జూకు తరలింపు..



**హైదరాబాద్:** పటాన్‌చెరువు మండలం ఇక్రిశాట్ క్యాంపస్ సంచరిస్తున్న చిరుతను జూపార్కు అధికారులు బంధించి గురువారం జూపార్కుకు తరలించారు. ఇక్రిశాట్ క్యాంపస్‌లో చిరుత సంచరిస్తున్నట్లు ఉద్యోగులు, సిబ్బంది భయభ్రాంతులకు గురయ్యారు. ఈ విషయం ఉన్నతాధికారులు సంగారెడ్డి జిల్లా అటవీశాఖ అధికారులకు తెలిపారు. వారి ఆదేశాల మేరకు జూపార్కు రెస్క్యూ టీమ్ హెడ్ డాక్టర్ ఎం.ఎ హకీమ్ నేతృత్వంలో సిబ్బంది ఇక్రిశాట్‌కు వెళ్లి చిరుతను బోనులో బంధించారు. సుమారు ఆరేళ్ల వయస్సున్న చిరుత ఆరోగ్యంగా ఉందని క్యూరేటర్ జె.వసంత తెలిపారు.

# 'జై జవాన్.. జై కిసాన్' నినాదానికి నిజమైన అర్థం చెప్పిన సైనికులు

**నల్గొండ :**భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశం. మన దేశానికి రైతే వెన్నుముక. అలాగే సరిహద్దుల్లో శత్రువుల నుంచి కాపాడే జవాన్లే మన ధైర్యం. దేశానికి ఈ ఇద్దరూ రెండు కళ్లలాంటివారు. ఒకరు అన్నం పెడితే, మరొకరు మన ప్రాణాలు కాపాడతారు. మరి ఈ ఇద్దరి ప్రాధాన్యతను తెలిపే ఒక అద్భుతమైన ఘటన నల్గొండలో జరిగింది. అకాల వర్షంలో తడిసిపోతున్న రైతు పంటను కాపాడటానికి సైనికులు చూపిన మానవత్వం ప్రతి ఒక్కరినీ కదిలిస్తుంది. అందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.'జై జవాన్.. జై కిసాన్' ఈ నినాదం కేవలం మాటలు కాదని.. అది భారతీయ సైనికుడి , రైతుకు మధ్య ఉన్న గొప్ప అనుబంధాన్ని తెలియజేస్తుందని నల్గొండ జిల్లాలో జరిగిన అరుదైన ఘటన నిరూపించింది. అకాల వర్షం కారణంగా రోడ్డు మీద ఆరబోసిన ధాన్యం తడిసిపోతుంటే, తమకు సంబంధం లేకపోయినా వెంటనే స్పందించి సహాయం చేసిన జవాన్ల మానవత్వం అందరి మనసులను తాకింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా



మారడంతో జవాన్ల మీద ప్రశంసల వర్షం కురుస్తుంది. వివరాల్లోకి వెళితే.. నల్గొండ జిల్లాలో రైతులు తమ పంటను ఆరబెట్టడానికి సరిపడా స్థలం లేకపోవడంతో రోడ్డు పక్కన ఆరబోశారు. అయితే, హఠాత్తుగా వాతావరణం మారిపోయి వర్షం కురవడం మొదలైంది. రైతులు పొలం నుండి వచ్చి ధాన్యాన్ని కాపాడేలోపే అంతా తడిసి ముద్దయ్యే ప్రమాదం ఉంది. అదే సమయంలో దేవుళ్ల మాదిరి తమ విధులు ముగించుకుని అటుగా వెళ్తున్న కొందరు జవాన్లు రోడ్డు మీద తడిసిపోతున్న ధాన్యాన్ని గమనించారు.వారు ఓ క్షణం కూడా లేట్ చేయకుండా తమ వాహనం దిగిపోయారు. యుద్ధరంగంలోకి దిగిన సైనికుల్లా మరు క్షణంలోనే గుంపులుగా విడిపోయి.. ఆ తడిసిపోతున్న ధాన్యంపై టార్పాలిన్ పట్టాలు కప్పడం మొదలు పెట్టారు. దాదాపు 70 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తున్నా, వర్షంలో తడుస్తూ కూడా తమది కాని ధాన్యాన్ని కాపాడేందుకు జవాన్లు చూపిన చొరవ కోట్లాది మంది భారతీయులను కదిలించింది.ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. నెటిజన్లు జవాన్ల గొప్ప మనసును కొడియాడుతూ కామెంట్స్ చేస్తున్నారు. "నిప్పుల వర్షం కురిసినా, తూటాలు దూసుకుని వచ్చినా, అకాల వర్షంలో రైతులకు అండగా నిలిచేది ఒక్క సైనికుడే.. మీకు ఎవరూ సాటి రారు.. మీ త్యాగానికి జోహార్లు" అంటూ జవాన్లను పొగిడేస్తున్నారు. "జై జవాన్.. జై కిసాన్ అనే నినాదం ఊరికే రాలేదు" అని వారి సేవను గుర్తు చేసుకుంటున్నారు.

# కేంద్రంలో భారీ మార్పులు పది రోజుల్లో పరిణామాలు



**ఢిల్లీ:**దేశ రాజకీయాల్లో పెను మార్పులు చోటు చేసుకోనున్నాయా? అధికార బీజేపీకి నూతన అధ్యక్షుడి నియామకంతోపాటు కేంద్ర మంత్రివర్గంలోనూ భారీ మార్పులు ఉండే అవకాశాలు ఉన్నాయని రాజధాని ఢిల్లీలో జోరుగా ప్రచారం జరుగుతోంది. మరో వారం పది రోజుల్లోనే పార్టీ, ప్రభుత్వంలో ప్రక్షాళన ఉండొచ్చని కమలం పెద్దలు సంకేతాలు పంపుతున్నారు. అయితే కొత్త అధ్యక్షుడు కాబోయే నేత పార్టీతోపాటు ప్రభుత్వంపైనా పట్టుసాధించేలా ఉండాలని సంఘ్ పరివార్ కోరుకుంటుందనే ప్రచారమే ఆసక్తి రేపుతోంది.ప్రస్తుతం దేశ రాజకీయాల్లో ప్రధాని మోదీ శకం నడుస్తోంది. 2014లో ప్రధానిగా మోదీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రభుత్వం, బీజేపీలో మోదీ వన్ మేన్ షో నడిచేది.. ప్రస్తుతం నడుస్తుంది కూడా.. అయితే ఈ పరిస్థితిలో మార్పు రావాలని సంఘ్ పరివార్ కోరుకుంటోందని అంటున్నారు. మోదీ మూడోసారి ప్రధాని పదవీకాలం పూర్తయిన తర్వాత కూడా బీజేపీ బలంగా ఉండాలనే ఆలోచనతో ఉన్న సంఘ్ పరివార్ పార్టీ అధ్యక్షుడిగా బలమైన నేత ఉండాలని కోరుకుంటున్నారని అంటున్నారు. మహారాష్ట్ర, హరియాణా ఎన్నికల్లో బీజేపీని గెలిపించిన ఆర్ఎస్ఎస్ తాజా సూచనలను బీజేపీ పెద్దలు పాటించాల్సిన అనివార్య పరిస్థితులు ఉన్నాయంటున్నారు. దీంతో మరో వారం రోజుల్లోనే కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణతోపాటు పార్టీలోనూ భారీ మార్పులు ఉంటాయంటున్నారు. అదే సమయంలో నాలుగైదు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించే అవకాశం ఉందని అంటున్నారు.దేశంలో మెజార్టీ రాష్ట్రాల్లో బీజేపీ, మిత్రపక్షాల ప్రభుత్వాలే ఉన్నప్పటికీ గత సార్వత్రిక ఎన్నికల్లో అత్తెసరు సంఖ్యలో గెలవడం, మిత్రపక్షాల మద్దతుతో ప్రభుత్వాన్ని కొనసాగించాల్సి రావడాన్ని బీజేపీ పెద్దలతోపాటు ఆర్ఎస్ఎస్ అగ్ర నేతలు జీర్ణించుకోలే కపోతున్నారని అంటున్నారు. ఇదే సమయంలో కచ్చితంగా ఓడిపోతాయని సర్వేలు తెలిపిన మహారాష్ట్ర, హరియాణా ఎన్నికలల్లో ఆఎస్ఎస్ ఫార్ములా వర్క్ అవుట్ అవ్వడాన్ని గుర్తు చేస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి దేశవ్యాప్తంగా ఈ ఫార్ములా అమలు కావాలంటే బలమైన నేత పార్టీ అధ్యక్షుడిగా ఉండాలని ఆర్ఎస్ఎస్ సూచిస్తోందని అంటున్నారు. మరోవైపు కేంద్ర మంత్రివర్గంలో ఉన్న కొందరు మంత్రులను తప్పించాలని సూచనలు ఉన్నాయం టున్నారు .ప్రజలతో నేరుగా సంబంధం లేని చాలా మంది కేంద్ర మంత్రులుగా ఉన్నారని, దీనివల్ల ప్రజలను ఆకర్షించలేకపోతున్నామని ఆర్ఎస్ఎస్ అభిప్రాయపడుతోందని అంటున్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా పనిచేసిన కొందరి ప్రతిభ ఆధారంగా కేంద్ర మంత్రివర్గంలో చేర్చుకోవడం వల్ల రాజకీయంగా ప్రయోజనం దక్కడం లేదని ఆర్ఎస్ఎస్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో ఐపీఎస్ గా పనిచేసి రాజీనామా చేసిన తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు అన్నామలై వంటివారిని కేంద్ర మంత్రివర్గంలో చేర్చుకోవాలని ఆర్ఎస్ఎస్ నుంచి సూచనలు వస్తుండటం గమనార్హం అంటున్నారు.ఇదేవిధంగా కొంతమంది గవర్నర్ల వల్ల పార్టీకి చెడ్డ పేరు వస్తోందని బీజేపీతోపాటు ఆర్ఎస్ఎస్ నేతలు అంతర్గత సంభాషణల్లో వ్యాఖ్యానిస్తున్నారని చెబుతున్నారు. తమిళనాడు గవర్నర్ రవి ఆ రాష్ట్ర ప్రభుత్వంతో వివాదం పెట్టుకోవడం, తమిళనాడు ప్రభుత్వం జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకించడమే కాకుండా నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాలతో దక్షిణాదితో పార్టీని వేరు చేసే వ్యూహాన్ని అమలు చేయడాన్ని బీజేపీ పెద్దలు సీరియస్ గా తీసుకున్నారని అంటున్నారు. ఈ రాజకీయ వ్యూహం నుంచి బయటపడాలంటే గవర్నర్ ను మార్చాలనే అంశాన్ని పరిశీలిస్తున్నారని అంటున్నారు. అయితే ఒక్క తమిళనాడు గవర్నర్ ను మార్చితే స్టాలిన్ ప్రభుత్వానికి తలొగ్గినట్లు అవుతుందనే ఆలోచనతో దేశవ్యాప్తంగా నలుగురైదుగురు గవర్నర్లను మార్చాలనే ప్రతిపాదన పరిశీలిస్తున్నారని అంటున్నారు. దీంతో ఈ నెలాఖరు లేదా మే మొదటి వారంలో దేశ రాజకీయాల్లో భారీ మార్పులు జరుగుతోంది.

# వీళ్లు లాయర్లా గూండాలా కోర్టులోనే కొట్టుకున్నరు

**ఢిల్లీ:**దేశ రాజధాని ఢిల్లీలోని ఓ కోర్టు హాలు ఒక్కసారిగా రణరంగంగా మారిపోయింది. విచారణ జరుగుతుండగానే న్యాయవాదులు ఒకరి మీద మరొకరు పిడిగుద్దులు కురిపించుకున్నారు. కుర్చీలు ఎగిరాయి, కేకలు వినిపించాయి. ఇంతలో ఈ శబ్దాలు విన్న వాళ్లంతా ఏం జరుగుతుందో అని హాల్లోకి పరుగున వచ్చారు. ఇంతకీ అసలు కోర్టులో ఏం జరిగిందో తెలుసుకుందాం.ఢిల్లీలోని ఒక కోర్టు హాలులో విచారణ జరుగుతుండగా ఊహించని గందరగోళం నెలకొంది. ఈశాన్య జిల్లా కోర్టులో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. శాంతి భద్రతల ఉల్లంఘనలకు సంబంధించిన సెక్షన్లు 107, 151 కింద నమోదైన కేసులకు సంబంధించి విచారణ జరుగుతుండగా ఇద్దరు వ్యక్తులు వాగ్వాదానికి దిగారు. ఆ వాగ్వాదం ముదిరి ఒకరి మీద మరొకరు కుర్చీలు విసురుకునే స్థాయికి చేరుకుంది. కోర్టు హాలులో జరిగిన ఈ ఘటనతో అక్కడున్న వారంతా



ఒక్కసారిగా అవాక్కయ్యారు. అయితే, ఈ గొడవకు పాల్పడిన వ్యక్తులు ఎవరనేది మాత్రం ఇంకా తెలియలేదు. చాలా మంది వీరిద్దరు ఆ కోర్టులోని న్యాయవాదులే అయి ఉండొచ్చని భావిస్తున్నారు.కోర్టు హాలులో ఇలాంటి హింసాత్మక పరిస్థితులు చాలా అరుదుగా ఏర్పడుతుంటాయి. ఇది కోర్టు మర్యాదకు తీవ్రభంగంగా పరిగణిస్తారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో మీద ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. న్యాయస్థానాల్లో కూడా భద్రత, నియంత్రణ లేకపోవడంపై చాలా మంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉంటే.. ఢిల్లీ యూనివర్సిటీలోని లక్ష్మీబాయి కాలేజీలో మరో విచిత్ర ఘటన జరిగింది. కాలేజీ ప్రిన్సిపల్ ప్రత్యూష ఒక తరగతి గది గోడలకు ఆవు పేడ పూస్తున్న వీడియో వైరల్ అయింది. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. ప్రస్తుతం వేసవి కావడంతో ఉష్ణోగ్రత నియంత్రణకు సంప్రదాయ పద్ధతులపై జరుగుతున్న పరిశోధన ప్రాజెక్ట్‌లో భాగంగా ఆమె ఇలా చేస్తున్నట్లు తెలిపారు. ఆవు పేడ సహజమైన ఇన్సులేటింగ్ లక్షణాన్ని కలిగి ఉంటుందని అందువల్లే ఇలా చేస్తున్నట్లు తెలిపారు. ఇది ప్రాచీన భారతీయ విజ్ఞాన శాస్త్రం ఆధారంగా చేస్తున్నట్లు ప్రత్యూష వివరించారు. ఈ ప్రాజెక్ట్‌పై వారం రోజుల్లో వివరణాత్మక పరిశోధన ఫలితాలను విడుదల చేస్తానన్నారు. శాస్త్రీయ ఉద్దేశాన్ని అర్థం చేసుకోకుండా ఆమె ఆరోపించారు.

# టీడీపీ సోషల్ మీడియా వేట వైసీపీ కార్యకర్త

**గుంటూరు:**ఏపీలో సోషల్ మీడియా కార్యకర్తలు అరెస్టుల పర్వం కొనసాగుతోంది. సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారు ఎవరైనా జైలే గతి అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించిన నేపథ్యంలో పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారని అంటున్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సతీమణి భార్యపై అనుచితంగా మాట్లాడిన ఐటీడీపీ కార్యకర్త కిరణ్ ను అరెస్టు చేయించిన కూటమి ప్రభుత్వం తాజాగా వైసీపీకి చెందిన ఓ మహిళా కార్యకర్తను అరెస్టు చేసి జైలుకు పంపింది.మంత్రి నారా లోకేశ్ నియోజకవర్గానికి చెందిన వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త పాలేటి క్రిష్ణవేణి గత కొంతకాలంగా కూటమి ప్రభుత్వానికి ముఖ్యంగా టీడీపీ సోషల్ మీడియాకు టార్గెట్ గా మారారు. గతంలో టీడీపీలో పనిచేసిన క్రిష్ణవేణి ఆ పార్టీలో కొందరి నేతలతో విభేదించి వైసీపీలో చేరారు. అయితే ఆ తర్వాత వైసీపీ సోషల్ మీడియా ఇచ్చిన స్క్రిప్టును తన సోషల్ అకౌంట్లలో పోస్టు చేస్తుండేవారని ఆరోపణలు ఉన్నాయి. వైసీపీ మహిళా విభాగం అధికార ప్రతినిధి హెూదాలో ఆమె పరిధులు దాటి చేసిన వ్యాఖ్యలు, పోస్టులు ఇప్పుడు ఆమె పాలిట ముప్పుగా



మారాయి.
టీడీపీ సోషల్ మీడియా కార్యకర్త కిరణ్ అరెస్టుకు ముందు 'కిరణ్ ను అరెస్టు చేయకపోతే మేము కూడా నారా వారి కుటుంబంలో ఆడోళ్లను తిట్టి ఆ తర్వాత క్షమాపణలు చెప్పి వీడియో విడుదల చేస్తామంటూ' క్రిష్ణవేణి హెచ్చరిస్తూ చేసిన పోస్టు కూటమి ప్రభుత్వానికి ఆగ్రహాన్ని తెప్పించింది. అదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును గౌరవించకుండా చేస్తున్న పోస్టులు కూడా టీడీపీ సోషల్ మీడియాను ఆగ్రహానికి గురిచేసింది. ఈ నేపథ్యంలో కొద్ది రోజుల క్రితం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మనవడి వివాహ వేడుకలో మంద క్రిష్ణ మాదిగకు అవమానం జరిగిందని క్రిష్ణవేణి చేసిన పోస్టు తెరపైకి వచ్చింది. ఆ పోస్టు ద్వారా వెంకయ్యనాయుడుతోపాటు మంత్రి నారా లోకేశ్ పై క్రిష్ణవేణి అనుచిత వ్యాఖ్యలు చేయడంతో గుంటూరు జిల్లా దాచేపల్లి పోలీసులు అరెస్టు చేశారు. తనపై కేసు నమోదైందని తెలుసుకున్న క్రిష్ణవేణి మంగళగిరి నుంచి హైదరాబాద్ వెళ్లిపోయినా పోలీసులు వదల్లేదు. ఆమె ఆచూకీ తెలుసుకుని గురువారం హైదరాబాద్ లో అదుపులోకి తీసుకుని గుంటూరు తీసుకువచ్చారు. ఆమెకు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించడంతో ప్రస్తుతం టీడీపీ సోషల్ మీడియా కార్యకర్త కిరణ్ ఉన్న జైలుకే క్రిష్ణవేణి వెళ్లాల్సివచ్చింది. అయితే క్రిష్ణవేణి అరెస్టు ఎపిసోడులో టీడీపీ సోషల్ మీడియా తీరుపై చర్చ జరుగుతోంది. క్రిష్ణవేణిని అరెస్టు చేసేవరకు ప్రభుత్వంపై టీడీపీ సోషల్ సైనికులు యుద్ధం చేయడంతో ఆఘమేఘాలపై క్రిష్ణవేణిని అరెస్టు చేసేందుకు పోలీసులు కదిలారంటున్నారు.

# టీసీఎస్ పై వివక్ష ఆరోపణలు అమెరికాలో కలకలం



**అమెరికా :**భారతదేశానికి చెందిన ప్రముఖ ఐటీ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్) ప్రస్తుతం అమెరికాలో చిక్కుల్లో పడింది. అమెరికన్ ఉద్యోగులను తొలగించి భారతీయులను కొనసాగి స్తున్నారనే ఆరోపణలపై అమెరికా ప్రభుత్వం సీరియస్ అయిం ది. వెంటనే ఫిర్యాదుల ఆధారంగా విచారణకు ఆదేశించింది.బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం.. 2023చివరి నుంచి దాఖలైన దాదాపు 20కి పైగా ఫిర్యాదుల నేపథ్యంలో అమెరికా ఈఈఓసీ టీసీఎస్‌పై విచారణ నిర్వహిస్తోంది.ఫిర్యాదు చేసిన వారిలో చాలా మంది 40ఏళ్లకు పై బడిన వారే. పైగా దక్షిణాసియా నేపథ్యం లేని వారే ఉన్నారు. వారిని అన్యాయంగా తమ ఉద్యోగం నుంచి తొలగించారని అయితే భారతీయ ఉద్యోగులను మాత్రం ముఖ్యంగా హెచ్-1బీ వీసాలపై ఉన్నవారిని కొనసాగిస్తున్నారని ఆరోపించారు. టీసీఎస్ ఈ ఆరోపణలను ఖండించింది. టీసీఎస్ చట్టవిరుద్ధమైన వివక్షకు పాల్పడుతుందన్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని కంపెనీ ప్రతినిధి ఒకరు తెలిపారు. అమెరికా కార్యకలాపాల్లో సమాన అవకాశాలు కల్పించేందుకు తమ సంస్థ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.కాకపోతే దర్యాప్తు గురించి మాట్లాడేందుకు ఈఈఓసీ నిరాకరించింది. అయితే, ఈ విచారణ అధ్యక్షుడు బైడెన్ హయాంలో ప్రారంభమై, ప్రస్తుత అధ్యక్షుడు ట్రంప్ పరిపాలనలో కూడా కొనసాగుతున్నట్లు బ్లూమ్ బర్గ్ నివేదించింది. ఇప్పుడు వచ్చిన ఈ ఫిర్యాదులు కరోనా సమయంలో అంటే 2020లో మరో అవుట్‌సోర్సింగ్ సంస్థ అయిన కాగ్నిజెంట్‌పై ఈఈఓసీ కేసును గుర్తు చేస్తున్నాయి.టీసీఎస్ కేసు కూడా ఇదే తరహాలో సాగుతున్నట్లు కనిపిస్తోంది. కంపెనీ గ్లోబల్ హెచ్ఆర్ హెడ్ మిలింద్ లక్కడ్ భారతీయ మీడియాతో మాట్లాడుతూ.. టీసీఎస్ తన పెట్టుకుందని చెప్పారు.

# టీడీపీకి వింత అనుభవాలు

**అమరావతి:**తెలుగుదేశం పార్టీ అంటేనే క్రమశిక్షణ కలిగిన పార్టీగా అంతా చెబుతారు. అధినాయకత్వం ఒక మాట అన్నది అంటే దానికి టాప్ టూ బాటమ్ అంతా కట్టుబడి ఉంటారు. ఇక తెలుగుదేశం పాలన అంటే ఒక పద్ధతిలో సాగుతుంది. ప్రతీ అడుగులో బాబు మార్క్ కనిపిస్తుంది. కానీ ఈసారి అలా కనిపించడం లేదు అని అంటున్నారు. 2024 లో తొలిసారిగా రెండు పార్టీలతో కలిసి తెలుగుదేశం పార్టీ ఏపీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. మిత్రులకు నాలుగు మంత్రి పదవులు ఇచ్చింది. అవి కూడా కీలకమైన శాఖలు. ఇక ఏపీలో పది నెలల కూటమి పాలన పూర్తి అయింది. అయినా కానీ ప్రభావవంతమైన స్థాయిలో పాలన సాగడం లేదని అంటున్నారు. ఇక చంద్రబాబు నాలుగున్నర దశాబ్దాల విశేష అనుభవం ఉన్న వారు ముఖ్యమంత్రిగా ఉంటే జనసేన అధినేతగా తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా ఉంటున్నారు. ఈ ఇద్దరికీ ప్రభుత్వంలో సమాన భాగస్వామ్యం ఉండేలాగానే టీడీపీ పెద్దలు చూసుకుంటున్నారు. ఇదిలా ఉంటే కూటమిలో జనసేన అధినాయకుడు తీరు టీడీపీకి అంతు పట్టకుండా ఉందని అంటున్నారు. ఆయన కీలక సమావేశాలకు డుమ్మా కొడుతున్నారు. ఆయనకు అనారోగ్య సమస్యలు ఉన్నాయని తెలుసు. కానీ అదే సమయంలో ఆయన కొన్ని సార్లు కలివిడిగా ఉండటం లేదని మౌనంగా ఉంటున్నారని అంటున్నారు. ఆయన మనసులో ఏదైనా అసంతృప్తి ఉందా అన్నది కూడా కూటమి పెద్దలకు అర్థం కావడం లేదుట. పవన్ అయితే బాహాటంగా అనేకసార్లు చంద్రబాబు మరో పదిహేనేళ్ళ పాటు ఏపీకి సీఎం గా ఉండాలని కోరుకున్నారు. మరి అంతలా



మద్దతు ఇచ్చిన వారు అంతలోనే సైలెంట్ గా ఉంటూ వస్తున్నారు. కొన్ని సార్లు కలుగచేసుకుని అనేక కీలక మంత్రిత్వ శాఖల మీద తన అభిప్రాయాన్ని చెబుతారు. మరి కొన్నిసార్లు అయితే పూరిగా మౌన ముద్ర దాలుస్తారు. దీంతో ఆయన ధోరణి అయితే టీడీపీ పెద్దలకు తెలియకుండా ఉందని అంటున్నారు. పవన్ ని మిత్రుడిగానే టీడీపీ చూస్తోంది. కానీ అదే సమయంలో ఆయన బీజేపీకి అత్యంత సన్నిహిత మిత్రుడుగా మారారు అన్న అనుమానాలూ ఉన్నాయి.

ఇంకో వైపు చూస్తే బీజేపీ తీరు కూడా ఇబ్బందికరంగానే ఉంది అని అంటున్నారు. బీజేపీ కీలక నేతలు కొందరు మా వల్లనే ఏపీలో కూటమికి అధికారం వచ్చింది అని అంటున్నారు. మేము లేకపోతే గెలుపు ఉండేది కాదు అన్న ధోరణిలో వ్యవహరిస్తున్నారు. ఇక చంద్రబాబుని టీడీపీ అధినాయకత్వాన్ని ఘాటుగా విమర్శించి వ్యతిరేకించిన వారికి కోరి మరీ నామినేటెడ్ పదవులు వస్తున్నాయి. వాటిని అలా టీడీపీ ఇవ్వాల్సి వస్తోంది. ఇక రాజ్యసభ సీట్లకు ఖాళీలు ఏర్పడితే వాటిని కూడా బీజేపీ అధినాయకత్వం తన పలుకుబడితో తమ ఖాతాలో వేసుకుంటోంది. ఏపీకి బీజేపీ వల్ల పూర్తి స్థాయిలో ప్రయోజనాలు కేంద్రం నుంచి ఎంత మేరకు వస్తున్నాయో తెలియదు కానీ ఏపీలో కూటమి పెద్దల మీద ప్రభుత్వం మీద తనదైన నియంత్రణను మాత్రం చేస్తోంది అని అంటున్నారు.

వక్ఫ్ సవరణ బిల్లు అన్నది బీజేపీ ఒత్తిడి మేరకే టీడీపీ అంగీకరించి ఓటు చేయాల్సి వచ్చిందని అంటున్నారు. దాని వల్ల ఇబ్బందులు భవిష్యత్తులో టీడీపీకే తప్ప బీజేపీకి లేవు, జనసేనకూ లేవని అంటున్నారు. ఇక కూటమి ప్రభుత్వం విషయంలో కానీ అభివృద్ధి సంక్షేమం విషయంలో కానీ టీడీపీ పడుతున్న ఆరాటం కానీ తపన కానీ మిగిలిన వారు అంతగా తీసుకోలేకపోతున్నారు అని అంటున్నారు.

ఈ విధంగా చూస్తే టీడీపీకి పూర్తి వెసులుబాటు లేకుండా ఉంది. అదే సమయంలో క్రెడిట్ వస్తే అందరిదీ అవుతోంది. ఇబ్బందులు వస్తే టీడీపీకే పరిమితం అవుతున్నాయి. ఇక టీడీపీలో పదవుల విషయంలో ఎంతో మంది నేతలు ఆశలు పెట్టుకున్నా వారికి ఈ పొత్తుల వల్ల దక్కడం లేదని అంటున్నారు. ఇవన్నీ చూసిన వారు టీడీపీ టోటల్ పొలిటికల్ హిస్టరీలో ఇది గతంలో ఎన్నడూ చూడని వింత అనుభవమేనని అంటున్నారు. ఇంకా నాలుగేళ్ళకు పైగా కూటమి ప్రభుత్వం ఉంది. మిత్రుల సహకారంతోనే ముందుకు అడుగులు వేయాల్సింది ఉంది. మరి ఆ ముచ్చట ఎలా సాగుతుందో అన్నది అంతా ఆలోచిస్తున్నారు.

# 70 ఏళ్ల కేసీఆర్‌పై 27 ఏళ్ల ఎమ్మెల్యే వివాదాస్పద వ్యాఖ్యలు



**హైదరాబాద్:**ప్రస్తుతం రాజకీయాల్లో భాషా సంస్కారం మంటగలి సిపోతుందా ఎవరూ ఊహించని విధంగా 27 ఏళ్ల ఎమ్మెల్యే నోట బూతు పురాణం విని అందరూ షాక్ తిన్నారు. 70 ఏళ్ల వయసు, పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి మీద ఆ దారుణ వ్యాఖ్యలు చేసిన ఏ ఎమ్మెల్యే ఎవరూ ? రాజకీయ దుమారం రేపుతున్న ఆ వీడియోలో ఏముంది? ఈ కథనంలో తెలుసు కుందాం.రాజకీయాల్లో ఎన్నో ఏళ్లుగా ఉన్న సీనియర్ నేతలు కొన్నిసార్లు వివాదాస్పద, కఠినమైన పదాలు వాడడం సాధా రణమే. కానీ కొత్త తరం రాజకీయ నాయకులు మాత్రం సంస్కారవంతమైన భాషను ఉపయోగించాలని అందరూ కోరు కుంటున్నారు. అయితే, తెలంగాణలోని 27 ఏళ్ల ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాత్రం ఈ విషయంలో ఆ హద్దులు దాటి అందరికీ షాక్ ఇచ్చాడు. తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక వీడియోలో రోహిత్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అత్యంత అసభ్యకరమైన పదజాలాన్ని ఉపయోగి ంచాడు."నేను ఎవ్వడికీ భయపడను. కేసీఆర్ గాడు సీఎం గా ఉన్నప్పుడే ఉచ్చ పోయించినా" అంటూ రోహిత్ వ్యాఖ్యానిం చాడు. తన ఉద్దేశంలో అతను ఎవరికీ భయపడనని, కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనకే భయం తెప్పించానని చెప్పాడు. అయితే, యువ ఎమ్మెల్యే ఈ వ్యాఖ్యలు చేయడానికి గల కారణం ఇంకా స్పష్టంగా తెలియలేదు.ఇక్కడ గమనించాల్సిన ముఖ్యమైన విషయం ఏమిటంటే.. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రోహిత్ రాజకీయాల్లోనే లేడు. అంతే కాకుండా 70ఏళ్లకు పైబడిన వ్యక్తి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన, పదేళ్లు కొత్త రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన అసామాన్య వ్యక్తి మీద 27 ఏళ్ల యువ ఎమ్మెల్యే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఎవరికీ నచ్చడం లేదు. సోషల్ మీడియాలో నెటిజన్లు రోహిత్ తన ప్రవర్తనను మార్చుకో వాలంటూ హితవు పలుకుతున్నారు. ఇలాంటి అసభ్యకరమైన భాష వల్ల రాజకీయాల్లో ఎక్కువ కాలం నిలదొక్కుకోవడం కష్టమని హెచ్చరిస్తున్నారు.మరో ముఖ్య విషయం ఏంటంటే.. రోహిత్ తండ్రి హనుమంతరావు 2023 అసెంబ్లీ ఎన్నికల వరకు బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారు. కాబట్టి, కేసీఆర్‌పై ఇలాంటి భాషను ఉపయోగించే నైతిక హక్కు రోహిత్‌కు లేదని బీఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# బంగారం రూ.లక్ష ఎప్పుడు...


**హైదరాబాద్:**బంగారం ధరలు చూస్తుంటే ప్రస్తుతం సామాన్యుడికి కంటి మీద కునుకు కరువైంది. ఎప్పుడు లక్ష రూపాయల మార్కును దాటుతుందోనని భయం వారిలో పట్టుకుంది. నిన్నటి వరకు వేలల్లో ఉన్న ధరలు ఇప్పుడు లక్షకు చేరువయ్యాయి. మరి ఈ రోజే ఆ ముహూర్తం వస్తుందా? రేపే షాక్ ఇస్తుందా? లేక ఇంకొన్ని రోజులు గుండెలు అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తుందా అని ఎదురు చూస్తున్నారు. ఒకప్పుడు పెట్టుబడికి భరోసాగా నిలిచిన బంగారం, ఇప్పుడు కొనాలంటేనే భయపడే పరిస్థితికి చేరుకుంది. గత కొద్ది రోజులుగా బంగారం ధరలను చూస్తుంటే, ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్నట్లు అనిపిస్తుంది. మధ్యతరగతి వారికి మాత్రం ఇది అందని ద్రాక్షగా మారుతోంది.ఈ వారం మొదట్లో తగ్గుతున్నట్లు అనిపించినా.. చివరకు మళ్లీ పైపైకి ఎగబాకుతున్నాయి. ఈ వారం బంగారం ధరలు కాస్త ఒడిదుడుకులతో సాగాయి. ప్రారంభంలో రెండు రోజులు



స్వల్పంగా తగ్గగా ఇక కొనుక్కుందాం అనుకున్న వారికి మళ్లీ నిరాశే ఎదురైంది.ఆ తర్వాత వరుసగా మూడు రోజులు మళ్లీ తన విశ్వరూపం చూపించింది. ఈ మూడు రోజుల్లోనే గ్రాముకు భారీగా పెరిగిపోయింది. ఈ వారంలోనే 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం గ్రాముకు ఏకంగా రూ.240 పెరగడం గమనార్హం. ఇక 22 క్యారెట్ల ఆభరణాల బంగారం కూడా గ్రాముకు రూ.225 మేరకు పెరిగింది. పెళ్లిళ్ల సీజన్ కావడంతో బంగారం కొనాలనుకునే వారికి ఇది నిజంగా చేదు వార్తే.

నిన్నటి ట్రేడింగ్‌లో కూడా ఇదే జోరు కొనసాగింది. 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర ఏకంగా రూ.270 పెరిగి రూ.97,310కి చేరుకుంది. ఈ దూకుడు చూస్తుంటే, కొద్ది రోజుల్లోనే లక్ష రూపాయల మార్కును తాకినా ఆశ్చర్యం లేదు. మార్కెట్ నిపుణులు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులు, డాలర్ విలువలో మార్పులు, కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లు వంటి కారణాల వల్ల బంగారం ధరలు పెరుగుతూనే ఉంటాయని వారు అంచనా వేస్తున్నారు. పెళ్లిళ్ల సీజన్ కూడా డిమాండ్‌ను పెంచడంతో ధరలకు మరింత రెక్కలొచ్చాయి. నిపుణుల అంచనాల ప్రకారం, ఈ పెరుగుదల కొనసాగితే ఈ రోజుల లేదా రేపటిలోగానే బంగారం రూ.లక్ష మార్కును తాకినా ఆశ్చర్యం లేదు. ఇది ఇలా నేడు స్వల్పంగా తగ్గాయి.

# ఎమర్జెన్సీ ల్యాండింగ్‌తో తప్పిన ప్రమాదం



**అమెరికా:**విమానం ఎయిర్ పోర్టు నుంచి బయలు దేరింది. వినీల ఆకాశంలో విహరిస్తున్న విమాన ప్రయాణాన్ని ప్రయాణికులంతా ఎంజాయ్ చేస్తున్నారు. ఇంతలోనే ఇంజిన్ కు మంటలంటున్నాయని ప్రాణాలు ఆగిపోయే వార్త వారిని కలవరపెట్టింది. క్షణాల్లో వారంతా భయంతో వణికిపోయారు. మంటలకు కారణం ఓ చిన్న కుందేలు. అది చేసిన పనికి వందల మంది ప్రాణాలు ప్రమాదంలో పడ్డాయి. ఇంతకీ ఆ కుందేలు ఏం చేసింది. విమానానికి మంటలు ఎలా అంటున్నాయో తెలుసుకుందాం.అగ్రరాజ్యం అమెరికాలో ఓ ఊహించని ఘటన చోటు చేసుకుంది. గాలిలో ప్రయాణిస్తున్న ఓ విమానం ఇంజిన్ లో హఠాత్తుగా మంటలు చెలరేగాయి. దీంతో అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు భయాం దోళనకు గురయ్యారు.చివరకు విమాన పైలట్స్ చాకచక్యంగా వ్యవహరించి విమానాన్ని ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రయాణికులు బతుకు జీవుడా అనుకున్నారు. ఇంతకు అసలు ఏమి జరిగిందంటే...యునైటెడ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం డెన్వర్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుండి ఎడ్మింటన్‌కు బయలుదేరింది. విమానం టేకాఫ్ అయిన కాసేపటికే కుడివైపు రెక్క కింద ఉన్న ఇంజిన్ నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగడం మొదలయ్యాయి. విమానం ఎగురుతుండగా ఒక్కసారిగా పెద్ద సౌండ్ రావడంతో ప్రయాణికులు ఉన్నఫలంగా ఉలిక్కి పడ్డారు. పెద్ద శబ్దం కిటికీల నుండి చూస్తే ఇంజిన్‌లో మంటలు కనిపించడంతో ఈ ప్రయాణమే తమ జీవితంలో ఆఖరిది అనుకున్నారు.పరిస్థితి తీవ్రతను గమనించిన పైలట్లు మాత్రం ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కు సమాచారం చేరవేశారు. ఆ తర్వాత అత్యవసరంగా విమానాన్ని వెనక్కి తిప్పి డెన్వర్ ఎయిర్ పోర్టులో సేఫ్ గా ల్యాండ్ చేశారు. అధికారులు వెంటనే స్పందించి ప్రయాణికులందరినీ క్షేమంగా దించేశారు.

# రావోయి విజయసాయి మాజీ ఎంపీ కోసం సిట్ ఎదురుచూపులు

**విజయవాడ :**లిక్కర్ స్కాంలో విచారణకు వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కోసం సిట్ అధికారులు ఎదురుచూస్తున్నారు. వాస్తవానికి ఈ రోజు రమ్మంటూ మూడు రోజుల క్రితం విజయసాయికి సిట్ పోలీసులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ముందస్తు కార్యక్రమాల వల్ల 18వ తేదీ శుక్రవారం రాలేనంటూ విజయసాయి సిట్ కు సమాచారం ఇచ్చారు. అదే సమయంలో 17న గురువారం వస్తానని చెప్పారు. అయితే ఆయన చెప్పిన మాటను ఆయనే తప్పారు. గురువారం సిట్ విచారణకు గైర్హాజరయ్యారు. ఈ రోజు వస్తానంటూ వర్తమానం పంపారు. నిన్న విజయసాయి కోసం మధ్యాహ్నం వరకు సిట్ చీఫ్, విజయవాడ సీపీ



రాజశేఖర్ బాబు ఎదురుచూశారు. ఇక ఈ రోజు వస్తానంటూ విజయసాయిరెడ్డి చెప్పడంతో పోలీసులు ఎదురుచూస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం ఉదయం 10 గంటలకే విజయసాయిరెడ్డి సిట్ విచారణకు రావాల్సివుంది. కానీ, ఆయన 11 గంటల వరకు రాలేదు. దీంతో విజయసాయిరెడ్డి వస్తారా? రారా? అన్న చర్చ జరుగుతోంది. మద్యం స్కాంలో కీలక సాక్షిగా విజయసాయిరెడ్డిని పరిగణిస్తున్నందున ఆయన హాజరుపై ఆసక్తి నెలకొంది. విజయసాయిరెడ్డి తన వాంగ్మూలంలో ఏం చెబుతారనే విషయంపై రాష్ట్ర వ్యాప్తంగా ఆసక్తి కనిపిస్తోంది. స్కాంపై విజయసాయిరెడ్డి వాంగ్మూలమే ప్రధాన ఆధారంగా భావిస్తున్నారు. దీంతో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేతలు టెన్షన్ పడుతున్నారు.

# శ్రీవారి భక్తుల కోసం డిజిటల్ సేవలు



**తిరుమల :**తిరుమలలో భక్తుల కోసం టీటీడీ కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. సౌకర్యాల పెంపు పైన ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. కొత్తగా ఏఐ ఆధారిత దర్శనం.. సేవల కోసం పైలెట్ ప్రాజెక్టుగా అమలుకు కసరత్తు జరుగుతోంది. అదే సమయంలో వేసవిలో భక్తుల రద్దీకి అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నారు. ఈ సమయంలో అసెంబ్లీ అంచనాల కమిటీ టీటీడీ అధికారులతో సమావేశం నిర్వహించింది. భక్తుల సేవల విషయంలో కీలక సూచనలు చేసింది. భక్తుల కోసం సాంకేతికత ఆధారిత సేవలు టీటీడీ ప్రారంభించనుందిఅసెంబ్లీ కమిటీ పరిశీలనటీటీడీ లో అసెంబ్లీ అంచనాల కమిటీ పర్యటించింది. భక్తులకు అందుతున్న సేవలను పరిశీలన చేసింది. ఆ తరువాత టీటీడీ అధికారులతో పలు అంశాల పైన ఆరా తీసింది. భక్తులకు సేవలు బాగున్నాయని ప్రశంసించింది. అదే విధంగా క్యూ లైన్ల నిర్వహణలో కొన్ని సూచనలు చేసింది. భక్తులకు అత్యవసరమైన సమయంలో అందుబాటులో ఉన్న వైద్య సేవల గురించి వివరాలు సేకరించింది. దర్శనంలో సాంకేతికంగా తీసుకొస్తున్న మార్పుల పైన ఆసక్తి చూపించింది.

# తిరుమలలో అగ్ని ప్రమాదం

**తిరుమల :**ప్రపంచంలోనే అత్యంత పవిత్ర క్షేత్రమైన తిరుమలలో వరుస అపచారాలు చోటుచేసు కుంటోండటం పట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆందోళన వ్యక్తం చేస్తోంది. తిరుమల లడ్డూపై దుష్ప్రచారంతో ఆరంభమైన ఈ ఉదంతాలు.. చివరికి శ్రీవారి ఆలయంలోకి చెప్పులతో ప్రవేశం చేంత వరకు చేరాయంటూ మండిప డుతోంది.తిరుపతి లడ్డూ కౌంటర్ల వద్ద



తొక్కిసలాట, గోశాలలో గోవుల మృత్యువాత వంటి ఘటనలు సంభవిస్తోన్నాయని, దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమంటూ ఆరోపిస్తోంది.కూటమి ప్రభుత్వం ఏర్పాడిన తరువాత వరుసగా జరుగుతున్న ఈ గోమరణాలను టీటీడీ ఎందుకు దాచిపెట్టే ప్రయత్నం చేస్తోందంటూ భూమన కరుణాకర్ రెడ్డి ప్రశ్నించిన విషయం తెలిసిందే. దేశంలో గోవును అత్యంత పవిత్రమైన జంతువుగా హిందువులు పూజిస్తుంటారని, సకల దేవతల స్వరూపిణీ అయిన గోమాతకు టీటీడీ గోశాలలో దారుణమైన పరిస్థితి దాపురించిందని ఆయన విమర్శించారు.దీనిపై తెలుగుదేశం పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ స్పందించడం, సవాల్ విసరడం.. ఈ ఉదంతం మొత్తం మరో మలుపు తిరగడానికి కారణమైంది.

# వారికి అదిరిపోయే శుభవార్త చెప్పిన ఏపీ ప్రభుత్వం



**అమరావతి:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పాలన పగ్గాలు చేపట్టిన నాటి నుండి ఏపీలో అనేక కీలక నిర్ణయాలు తీసుకుంటూ పాలనలో తన మార్కు చూపిస్తున్నారు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు. తాజాగా ఆంధ్ర పదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని జీవిత ఖైదు అనుభవిస్తున్న ఖైదీలకు క్షమాభిక్ష పెట్టేందుకు మరో కీలక నిర్ణయం తీసుకుంది. క్షణికావే శంలో నేరాలు చేసి రాష్ట్రంలోని వివిధ జైళ్ళలో మగ్గుతున్న వారికి శుభవార్త చెప్పింది.ఖైదీలకు క్షమాభిక్ష మార్గదర్శకాలను ఖరారు చేసిన ఏపీ ప్రభుత్వంసత్ప్రవర్తన కలిగిన ఖైదీలను త్వరలోనే విడుదల చేస్తామని ప్రకటించిన ఏపీ ప్రభుత్వం వివిధ కేసులలో జీవిత ఖైదు అనుభవిస్తున్న ఖైదీలకు శిక్ష నుంచి మినహాయింపు ఇచ్చి ముందస్తుగా విడుదల చేయడానికి మార్గదర్శకాలను ఖరారు చేసింది. అర్హులైన, సత్ప్రవర్తన కలిగిన ఖైదీల వివరాలతో జాబితా సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని జైళ్ళ శాఖ డీజీ ని ఆదేశించింది.

# భూమిపై రైతుకే సర్వ హక్కులు

**ఆత్మకూరు :** భూమిపై రైతుకే సర్వహక్కులు కల్పించేందుకు భూభారతి చట్టం తెచ్చామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. భూభారతిపై మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సును కలెక్టర్ హనుమంతరావుతో కలిసి ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



అయిలయ్య మాట్లాడుతూ భూమికి, రైతుకు ఆత్మీయ సంబంధం ఉందని, భూ సమస్యలు పరిష్కారంచేసి, రైతుకు భరోసా కల్పించడానికి సీఎం రేవంత్‌రెడ్డి భూభారతి చట్టాన్ని తెచ్చారని చెప్పారు. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' అన్నదమ్ములు, కుటుంబసభ్యుల మధ్య చిచ్చు పెట్టిందని, అది కేవలం దోపిడీ దొంగలకు మాత్రమే ఉపయోగపడినట్లు ఆరోపించారు. భూభారతిపై గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన డీసీసీబీ ఆత్మకూరు(ఎం) నూతన శాఖ(బ్యాంక్)ను ఉమ్మడి జిల్లాల సహకార బ్యాంక్ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.

# సర్టిఫికెట్‌తో వచ్చేయండి జాబ్‌తో తిరిగి వెళ్లండి




**హైదరాబాద్:** భారతదేశంలో అగ్రగామి ఏరోస్పేస్ డిఫెన్స్ సొల్యూషన్స్ ప్రైవేట్ కంపెనీలలో ఒకటైన టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ హైదరాబాద్‌లో వాక్-ఇన్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. ఏప్రిల్ 20, 2025 ఆదివారం నాడు ఉదయం 10:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. కంపెనీ అసెంబ్లీ ఆపరేటర్ కోసం నైపుణ్యం కలిగిన గ్రాడ్యుయేట్లు అప్రెంటిస్‌లను కోరుతోంది.

# మాయమైపోతున్నడమ్మా.. మనిషన్నవాడు..

**హైదరాబాద్:** చూడగానే ముద్దొచ్చే కుక్క పిల్లలను కిరాతకంగా చంపిన ఘటన అల్వాల్ పరిధిలో జరిగింది. ఇంకా కళ్లు కూడా తెరవని కూనలను అపార్ట్‌మెంట్ సెల్లార్ గోడలకు, పిల్లర్లకు విసురుతూ, కాలుతో తొక్కుతూ దారుణంగా చంపి రాక్షసానందాన్ని పొందినట్లు సీసీ టీవీ ఫుటేజీలో బయటపడింది. అల్వాల్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్ రాహుల్‌దేవ్



తెలిపిన వివరాల ప్రకారం.. మచ్చబొల్లారంలోని ఇండిస్ వీబీసీటీ గేటెడ్ కమ్యూనిటీకి ఆరు నెలల క్రితం ఆశిష్ (32) అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో కలిసి అద్దెకు వచ్చాడు. బాలానగర్ ఇంటీరియర్ షాప్ ఉంది. ఈ నెల 14వ తేదీన ఆశిష్ తన ఫ్లాట్ నుంచి పెంపుడు కుక్కతో కలిసి సెల్లార్‌కు వచ్చాడు. సెల్లార్‌లో వీధికుక్కకు పుట్టిన పిల్లలు ఉన్నాయి. అవి తన పెంపుడు కుక్కపైకి వస్తున్నాయని వాటిని క్రూరంగా హతమార్చాడు. నేలపైనా, సెల్లార్ పిల్లర్లకు బలంగా విసిరి, ఇటుకలతో బాది, కాలుతో తొక్కి దారుణంగా నాలుగు కుక్క పిల్లలను చంపాడు. కుక్కపిల్లలు తీవ్రగాయాలతో సెల్లార్‌లో చనిపోయి ఉండటాన్ని చూసి అపార్ట్‌మెంట్‌వాసులు షాక్‌కు గురయ్యారు. ఇంత దారుణానికి ఎవరు పాల్పడ్డారనే విషయం తెలుసుకోవడానికి సీసీఫుటేజీని పరిశీలించగా, ఆశిష్ వాటిని చంపిన తీరును చూసి నిర్ఘాంతపోయారు. అతడిపై అల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గేటెడ్ కమ్యూనిటీలోకి వచ్చే వీధికుక్కలపై ఆశిష్ రాళ్లు, కర్రలతో దాడి చేసేవాడని ఇదే కమ్యూనిటీలో నివసించే సత్తర్‌ఖాన్ తెలిపారు. అతడిపై జంతు సంరక్షణ చట్టాల ప్రకారం కేసు నమోదు చేయాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బీజేపీలో మరోసారి బయటపడ్డ అసంతృప్తి



**హైదరాబాద్, ఏప్రిల్ 18:** తెలంగాణ బీజేపీలో మరోసారి అసంతృప్తి బయటపడింది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికపై జరుగుతున్న సమావేశానికి ఎమ్మెల్యే రాజాసింగ్ డుమ్మాకొట్టారు. నగరంలోని బీజేపీకి ఉన్న ఏకైక ఎమ్మెల్యే రాజాసింగ్ రాకపోవడంపై పార్టీలో చర్చ జరుగుతోంది. కాగా.. కొద్ది రోజులుగా కిషన్ రెడ్డి, రాజాసింగ్ మధ్య తీవ్ర స్థాయిలో విబేధాలు నడుస్తున్నట్లుగా పార్టీలో జోరుగా చర్చ జరుగుతోంది. బీజేపీ జాతీయ సమైక్యత కోసం పాటుపడుతున్న పార్టీ. అన్ని కులాలకు, వర్గాలకు పెద్ద ఎత్తున ప్రాధాన్యత ఇచ్చే పార్టీ. అటువంటి బీజేపీ రాష్ట్ర నాయకత్వంలో కేవలం ఒక వర్గానికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చే విధంగా రాజకీయాలు నడుస్తున్నాయని, రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే ప్రతీ ఒక్క వర్గాన్ని, ప్రతీఒక్క నేతను కలుపుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంటుందని, అయితే రాష్ట్ర అధ్యక్ష హోదాలో ఉన్న కిషన్ రెడ్డి కొద్దిమందికి మాత్రమే ప్రాధాన్యం ఇస్తున్నారని, కొద్ది సంవత్సరాలుగా పార్టీలో సీనియర్లు పేరుకుపోయారని, వారిని తక్షణమే పార్టీ నుంచి బయటకు పంపిస్తే తప్ప బీజేపీ రాష్ట్రంలో మనుగడ లేదు అని కొద్దిరోజులుగా బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే.

# పిల్లల సరదా ఆట విషాదం కావొద్దు



**హైదరాబాద్:**విద్యార్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చేస్తున్న వేసవి సెలవులు రానే వచ్చేశాయి. వార్షిక పరీక్షలు అయిపోవడంతో స్కూళ్లకు సెలవు ప్రకటించేశారు యాజమాన్యాలు. అంతకు ముందే ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో ఒంటిపూట బడులు నడిచాయి. ఇక ఫైనల్ ఎగ్జామ్స్ అయిపోవడంతో పిల్లలకు హాలిడేస్ ఇచ్చేశారు. దాదాపు నెలన్నర పాటు పిల్లలకు సెలవులు ఉంటాయి. సెలవులు వచ్చేయడంతో ఇక పిల్లలు ఊర్ల బాట పట్టారు. అమ్మమ్మ వాళ్లింటికి లేదా బంధువుల ఇళ్లకు వెళ్తున్నారు. ఇక సెలవుల్లో పిల్లల ఆటకు అంతే ఉండదు. ప్రస్తుతం చదువు కూడా ఏమీ లేకపోవడంతో ఆటల్లో పడుతుంటారు. ఇందుకు పెద్దలు కూడా అడ్డు చెప్పరు. అయితే ప్రస్తుతం ఎండలు తీవ్రత ఎక్కువగా ఉంది. ఇక ఊర్లల్లోకి వెళ్లే చిన్నారులు వేసవి తాపాన్ని తీర్చుకునేందుకు బావులు, చెరువులు వద్దకు వెళ్తుంటారు. సరదాగా అక్కడ ఈత కొడుతూ ఎండ బారి నుంచి ఉపశమనం పొందుతారు. అయితే బావులు, చెరువుల వద్దకు పిల్లలు వెళ్లినప్పుడు తగు జాగ్రత్తలు తీసు కోవాల్సిందే. లేకపోతే సరదా ఆటలో కూడా ప్రమాదం అవకాశాలు లేకపోలేదు.

# కాచిగూడ రైల్వేస్టేషన్‌కు 109 ఏళ్లు..




**హైదరాబాద్:** ఎంతో చరిత్ర కలిగిన కాచిగూడ రైల్వే స్టేషన్ నిర్మించి నేటికి 109 ఏళ్లు పూర్తయ్యాయి. అఖరి నిజాం నవాబ్ మీర్ ఉస్మాన్ అలీఖాన్ ఆధ్వర్యంలో నిర్మించిన ఈ రైల్వే స్టేషన్‌ను 1916 జూన్‌లో ప్రారంభించారు. కాచిగూడ రైల్వే స్టేషన్ వారసత్వ భవనాలు చరిత్రకు నిలువెత్తు సాక్ష్యంగా నిలిచాయి. నిజాం రాష్ట్ర రైల్వేకు ఈ స్టేషన్ ప్రధాన కేంద్రంగా ఉండేది. చుట్టూ మీనార్లు, మధ్యలో డోమ్‌లతో గోతిక్ ఆర్కిటెక్చర్ శైలిలో స్టేషన్‌ను నిర్మించారు. ఈ భవనాన్ని చారిత్రక వారసత్వ సంపదగా గుర్తించి పరిరక్షిస్తున్నారు. రైల్వే స్టేషన్‌లో కొత్త భవనాలను నిర్మించినా చారిత్రక కట్టడాలకు నష్టం కలగకుండా దక్షిణమధ్య రైల్వే ప్రత్యేక చర్యలు తీసుకుంది. స్టేషన్‌కు 2023లో గ్రీనరీ ప్లాటినమ్, సోలార్ విద్యుత్ అవార్డుతోపాటు పలు అవార్డులు వచ్చాయి. రైల్వే స్టేషన్ నుంచి నిత్యం 50 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు.

# కెమెరాతో పైప్‌లైన్ లీకేజీ గుర్తింపు



**హైదరాబాద్ :** పొల్యూషన్ ఐడెంటిఫికేషన్ మెషిన్ కెమెరా సాయంతో పైపులైన్ లీకేజీని వాటర్‌బోర్డు అధికారులు గుర్తించారు. మరమ్మతులు చేసి కలుషిత నీరు సరఫరా కాకుండా చర్యలు తీసుకున్నారు. రెడ్‌హిల్స్ పరిధిలోని పుల్లీబౌలి చౌరస్తా వద్ద నాలాలోంచి నిర్మించిన 350 ఎంఎం డయా సీఐ ట్రంక్ మెయిన్ పైప్ శిథిలమవడంతో ఆ ప్రాంతంలో కలుషిత నీరు సరఫరా అవుతోందని ప్రజల నుంచి ఫిర్యాదులు అందాయి. ఎక్కడ లీకేజీ అవుతుందో గుర్తించడం అధికారులకు కష్టమైంది. పొల్యూషన్ ఐడెంటిఫికేషన్ మెషిన్ సాయంతో ట్రంక్ మెయిన్‌లోకి పంపిన కెమెరాతో పైపులైన్ దెబ్బతిన్న ప్రాంతాన్ని గుర్తించారు. లీకేజీ గుర్తించిన ప్రదేశం ప్రధాన రహదారిపై ఉండడంతో ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా పోలీసులు, అధికారులు సమన్వయంతో మరమ్మతులు చేశారు. మూడు రోజులుగా రాత్రింబవళ్ళు నిరంతరంగా పనులు చేసి కలుషిత నీటి సరఫరా సమస్యను పరిష్కరించారు.

# అసలేం తినేటట్టు లేదు.. తాగేట్టూ లేదుగా



**సంగారెడ్డి, ఏప్రిల్ 18:** ఇప్పుడు ఎక్కడ చూసినా కల్తీ... ఏది ముట్టుకున్నా నాసిరకమే. సరదాగా బయటకు వెళ్లి తినాలంటే భయపడే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఏది తింటే అందులో నుంచి ఏది బయటపడుతుందో అని.. ఏ ఆహారంలో ఎలాంటి వస్తువులను చూడాల్సి వస్తుందో అనే భయం. ఆహారం విషయంలో వ్యాపారస్తులు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కస్టమర్ల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. డబ్బు సంపాదించడమే ధ్యేయంగా నాసిరకం పదార్థాలతో మమ అంటున్న పరిస్థితి. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎన్నో సార్లు దాడులు చేసినప్పటికీ పరిస్థితిలో ఎలాంటి మార్పు రావడం లేదు. ఇప్పుడు తాజా సంగారెడ్డి జిల్లాలో ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. ఓ ముగ్గురు యువకులు సరదాగా బయటకు వచ్చి హోటల్‌లో కూల్ డ్రింగ్ తాగారు. ఆ తరువాత అందులో ఒకరు అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలయ్యారు. ఇంతకీ కూల్‌డ్రింక్‌లో ఏం బయటపడిందో ఇప్పుడు చూద్దాం. జిల్లాలోని సదాశివపేట మండలం పెద్దాపూర్‌లోని ఓ హోటల్‌కు వచ్చారు ముగ్గురు యువకులు. బాగా ఎండగా ఉండటంతో కూల్ డ్రింక్ ఆర్డర్ పెట్టారు. సర్వర్ కూల్ డ్రింక్ తెచ్చి ఇవ్వగా సరదా కబుర్లు చెప్పుకుంటూ ఆ యువకులు దాన్ని తాగారు.

## ఇందిరాగాంధీ ఉదంతం గుర్తులేదా జగదీప్ ధన్‌ఖడ్‌కు సిబల్ కౌంటర్



**న్యూఢిల్లీ:** తమిళనాడు బిల్లులను క్లియర్ చేస్తూ సుప్రీంకోర్టు ఇటీవల కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి బిల్లు లు క్లియర్ చేయాలని పేర్కొంది. అయితే సుప్రీం వ్యాఖ్యలను ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ప్రశ్నించడం ఇప్పుడు చర్చనీయాం శ మవుతోంది. ధన్‌ఖడ్ వ్యాఖ్యలపై సీనియర్ న్యాయ వాది, రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ తాజాగా కౌంటర్ ఇచ్చారు. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రాష్ట్రపతిని ఆదేశించే విధంగా న్యాయ వ్యవస్థ వ్యహరించడాన్ని జగ్‌దీప్ ధన్‌ఖడ్ వ్యతిరేకించారు. రాజ్యాంగంలోని 142వ అధికరణ ద్వారా సుప్రీంకోర్టుకు ప్రత్యేక అధికారాలు వర్తిస్తాయని, అయితే ఆ అధికరణ ప్రజాస్వామ్య వ్యవస్థలపై న్యూక్లియర్ మిజైల్స్ తరహాలో వాడుతున్నారని ఆరోపించారు. డెడ్‌లైన్ ప్రకారం పనిచేయాలని రాష్ట్రపతిని ఆదేశించడం సరికాదన్నారు. జడ్జీలే శాసనసభ వ్యవహారాలు చూస్తున్నట్టు, ఎగ్జిక్యూటివ్ ఆదేశాలు అమలు చేస్తున్నట్టు, సూపర్ పార్లమెంటును నడిపిస్తున్నట్టు ఉందన్నారు.

# హెూం మంత్రి పదవి మీద ఆశ పడిన టీఎన్ శేషన్




**ఢిల్లీ:**ఇప్పటి తరానికి టీఎన్ శేషన్ పెద్దగా పరిచయం లేకపోవచ్చు. కానీ.. ఇప్పటికి నలభైల్లో ఉన్న వారికి టీఎన్ శేషన్ సుపరిచితుడే. అప్పటివరకు సాగిన ఎన్నికల ప్రక్రియను సమూలంగా మార్చేయటమే కాదు.. కేంద్ర ఎన్నికల సంఘం ఎంత పవర్ ఫుల్ అన్న విషయాన్ని దేశం మొత్తానికి తెలిసేలా చేసిన ఘనుడు. అంతేకాదు.. విధినిర్వహణలో ముక్కుసూటిగా వ్యవహరిస్తారన్న పేరుతో పాటు.. ఎవరికి తలవంచరన్న పేరు ఆయన సొంతం. అయితే.. ఆయనకు సంబంధించి ఇప్పటివరకు ఎప్పుడూ బయటకు రాని ఆసక్తికర అంశాలు బయటకు వచ్చాయి. అదెలానంటే.. దివంగత మాజీ రాష్ట్రపతి ఆర్ వెంకట్రామన్ వద్ద సంయుక్త కార్యదర్శిగా పని చేసిన గోపాలక్రిష్ణ గాంధీ తాజాగా ఒక పుస్తకం రాశారు. 'ద అన్ డైయింగ్ లైట్: ఎ పర్సనల్ హిస్టరీ ఆఫ్ ఇండిపెండెంట్ ఇండియా' పేరుతో రాసిన పుస్తకాన్ని తాజాగా ఢిల్లీలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన పలు ఆసక్తికర అంశాల్ని ప్రస్తావించారు. ఆయన మాటల్లో నాటి కేంద్ర ఎన్నికల సంఘానికి ప్రధాన కమిషనర్ గా వ్యవహరించిన టీఎన్ శేషన్ కు సంబంధించిన అంశాలు ఇప్పుడు సంచలనంగా మారాయి. ఆయనేం చెప్పారన్నది గోపాలక్రిష్ణ గాంధీ మాటల్లోనే చదివితే.. "1991 మే 21న మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ హత్య జరిగింది. అదే రోజు రాత్రి శేషన్ ఉరుకులు పరుగుల మీద రాష్ట్రపతి భవన్ కు వచ్చారు. రాష్ట్రపతికి కేవలం 12 అడుగుల దూరంలో నుంచున్నారు. ముకుళిత హస్తాలతో కళ్లు పెద్దవి చేసుకొని పరిస్థితిని గుసగుసగా వినిపించటం మొదలుపెట్టారు. రాజీవ్ గాంధీ హత్య జరిగినందున.. ఎన్నికల ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని సూచన చేశారు. దేశంలో శాంతిభద్రతలను వెంటనే అదుపులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు తాను సీఈసీ బాధ్యతలను దాటి అదనపు సేవలనూ అందిస్తానని చెప్పారు. ఒకవేళ మీరు అంగీకరిస్తే.. దేశ హెూం మంత్రిగా పని చేస్తానని ప్రతిపాదించారు" అని అప్పట్లో జరిగిన విషయాల్ని గుర్తు చేసుకున్నారు. ఆ తర్వాతేం జరిగిందన్న విషయాన్ని ఆయన చెబుతూ.. 'శేషన్ వెళ్లిన కాసేపటికి అప్పటి ప్రధానమంత్రి చంద్రశేఖర్.. కేబినెట్ సెక్రటరీ నరేశ్ చంద్ర రాష్ట్రపతిని కలిశారు. శాంతి భద్రతలు అదుపులోకి తెస్తామన్నారు. ఎన్నికల ప్రక్రియ కొనసాగించాలని విన్నవించారు. ఎన్నికలు వాయిదా పడవని అర్థమైన శేషన్.. ఆ తర్వాత జరగాల్సిన ఎన్నికల దశల్ని వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో జూన్ 15న వీకే సింగ్.. ఐకే గుజ్రాల్ లు.. రాష్ట్రపతిని కలిసి ఎన్నికల సంఘం తీరుపై కంప్లైంట్ చేశారు' అని వెల్లడించారు. ఈ సందర్భంగా దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్య చేశారు. తనకు తెలిసి.. దేశంలో ఆఖరి స్టేట్స్ పర్సన్ మన్మోహన్ సింగ్ గా గోపాల క్రిష్ణ గాంధీ పేర్కొనటం గమనార్హం. 'ఆయన చిన్న డెస్కు ముందు కూర్చునేవారు. అది బ్యాటిల్ (యుద్ధ) బోర్డు కాదు. ఆయన పెన్ను రాసేది. కాకుంటే అది డిక్రీ కాదు. రాజకీయాల్లో ఇంకా విలువలు ఉన్నాయని ఆయన నిరూపించారు" అన్న వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి

# రాత్రికి రాత్రే యూఎస్ వీసా స్లాట్స్ మాయం గందరగోళం




**అమెరికా :**ఉన్నత విద్య చదువుతున్న ప్రతి ఒక్కరి కల అమెరికా వెళ్లడం. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను అమెరికా పంపాలని ఎన్నో కలలు కంటున్నారు. అలాంటి వారికి పెద్ద షాక్ తగిలింది. ఈ వేసవిలో అమెరికా వెళ్లాలని ప్లాన్ చేసుకున్న వేలాది మంది అహ్మదాబాద్ స్టూడెంట్స్‌కు వీసా అపాయింట్‌మెంట్ స్లాట్లు ఉన్నట్లుండి మాయమైపోయాయి. వాస్తవానికి జనవరిలో వీసా స్లాట్లు దొరికిన వాళ్లకు అంతా సాఫీగానే జరిగింది. కానీ గత 20 నుంచి 25 రోజులుగా సీన్ పూర్తిగా మారిపోయింది. ట్రావెల్ ఇండస్ట్రీ ఎక్స్‌పర్ట్స్ తెలిపిన వివరాల ప్రకారం.. మార్చి మధ్య నుంచి ఆయా విద్యార్థుల వీసా ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్స్ కనిపించడం లేదు. దీనితో స్టూడెంట్స్‌తో పాటు వీసా కన్సల్టెంట్స్ కూడా ఏం చేయాలో తెలియక అయోమయంలో ఉన్నారు. అహ్మదాబాద్‌కు చెందిన వీసా కన్సల్టెంట్ మౌలిన్ జోషి మీడియాతో మాట్లాడుతూ.. ఫిబ్రవరి, మార్చి నెల మొదట్లో అపాయింట్‌మెంట్స్ బుక్ చేసుకున్న స్టూడెంట్స్ కు ఏప్రిల్ నెలలో స్లాట్స్ వచ్చాయి. కానీ ఇప్పుడు మే నెల అపాయింట్‌మెంట్ డేట్స్ అస్సలు లేవు. వాళ్ళు యూనివర్సిటీల నుంచి అడ్మిషన్లు, ఐ-20 ఫారంలు తెచ్చుకున్నారు. కానీ వీసా ఇంటర్వ్యూ ఎప్పుడు ఉంటుందో తెలీక గందరగోళంలో ఉన్నారు" అని అన్నారు.
గతేడాది చివర్లో ఎన్నికలు అయిపోయిన తర్వాత వీసా ప్రాసెస్ చాలా సులభంగా జరిగింది. జనవరి నెలలో యూనివర్సిటీల్లో జాయిన్ అవ్వాల్సిన స్టూడెంట్స్ తొందరగా అపాయింట్ మెంట్స్ లభించాయి. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. యూఎస్ ఎంబసీ ఇటీవల ఇండియాలో తీసుకున్న కొన్ని చర్యలు కూడా ప్రస్తుత పరిస్థితికి కారణం కావచ్చని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. వీసా అపాయింట్‌మెంట్ స్లాట్లను అక్రమంగా సంపాదించేందుకు కొంతమంది తప్పుదోవ పడుతున్నారు. అలాంటి మార్గాలను మూసి వేయడానికి అమెరికా ఎంబసీ తన సిస్టమ్స్ అప్ గ్రేడ్ చేస్తోందని ఇమ్మిగ్రేషన్ కన్సల్టెంట్ ఒకరు తెలిపారు.
మార్చి 10 నుంచి స్టూడెంట్ వీసాల కోసం ఒక్క స్లాట్ కూడా లేదని ఫారిన్ ఎడ్యుకేషన్ కన్సల్టెంట్ భావిన్ థాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. గతేడాది అపాయింట్‌మెంట్స్ అందుబాటులో ఉన్నప్పటికీ రిజక్షన్ రేటు ఎక్కువగా ఉండడంతో స్టూడెంట్స్ భయపడ్డారని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత యూఎస్ ఇమ్మిగ్రేషన్ పాలసీల్లో చాలా పెద్ద మార్పులు చోటు చేసుకున్నాయి. ఇది విద్యార్థులను మరింత ఆందోళనకు గురి చేస్తుంది. అమెరికా స్టూడెంట్ వీసా అపాయింట్‌మెంట్ స్లాట్స్ ఎప్పుడు ఓపెన్ అవుతాయోనని విద్యార్థులు చాలా ఒత్తిడిలో ఉన్నారు.

# విమానంలో టెన్షన్ కత్తితో విమాన హైజాక్‌కు యత్నం



**అమెరికా:**అంత సేపు విమాన ప్రయాణం ప్రశాంతంగా కొనసాగుతోంది. ఇంతలో ఒక్క సారిగా ఓ వ్యక్తి కత్తితో నిలబడి అందరినీ బెదిరిస్తూ విమానం హైజాగ్ చేస్తున్నట్లు బెదిరించాడు. ఇంతలోనే హీరోలా మరో ప్రయాణికుడు లేచి దుండగుడిని క్షణాల్లో మట్టుబెట్టాడు. బెలిజ్‌లో జరిగిన ఈ ఘటన సినిమాను తలపించే విధంగా ఉంది. ఇంతకీ అసలు ఏం జరిగింది ? ఆ హీరో ఎవరు అన్న సంగతులను ఈ కథనంలో తెలుసుకుందాం. సెంట్రల్ అమెరికాలోని బెలిజ్‌లో గురువారం ఓ విమానంలో ఊహించని ఘటన చోటు చేసుకుంది. అప్పటి వరకు ప్రశాంతంగా సాగుతున్న విమాన ప్రయాణంలో ఒక్కసారిగా కుదుపు మొదలైంది. ఉన్నట్లుండి విమానంలో భయానక పరిస్థితి నెలకొ ంది. ఒక దుండగుడు అందరినీ కత్తితో బెదిరిస్తూ విమానాన్ని తన ఆధీనంలోనికి తీసుకునేందుకు ప్రయత్నించగా, అక్కడే ఉన్న మరో ప్రయాణికుడు ధైర్యం చేసి తన లైసెన్స్ డ్ తుపాకీతో కాల్పులు జరిపి అతడిని హతమార్చాడు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ప్రయాణికులంతా ఊపిరి పీల్చుకున్నారు .ట్రాఫిక్ ఎయి ర్‌కు చెందిన ఒక చిన్న విమానం కొరొజాల్ నుంచి శాన్ పెడ్రోకు బయలుదేరిన కాసేపటికే ఈ సినిమాటిక్ సీన్ చోటు చేసుకుంది. విమానం గాల్లో ఉండగా, అకిన్యేలా సావా టేలర్ అనే అమెరికాకు చెందిన వ్యక్తి హఠాత్తుగా తన దగ్గరున్న కత్తిని బయటకు తీసి సిబ్బందిని బెదిరించడం మొదలు పెట్టాడు. విమానాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని దేశం వెలుపలికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశాడు. ఈ క్రమంలో కొంతమంది ప్రయాణికులను కూడా గాయపరిచాడు. విమానంలో మొత్తం 14మంది ప్రయాణికులు, మరో ఇద్దరు సిబ్బంది ఉన్నారు. ఈ ఊహించని దాడితో అందరూ ఒక్కసారిగా భయంతో వణికిపోయారు. అయితే, ఆ సమయంలోనే ఒక రియల్ హీరోలా ఒక ప్రయాణికుడు ముందుకు దూకాడు. తన వద్ద ఉన్న లైసెన్స్‌డ్ తుపాకీని తీసి దుండగుడిని అడ్డుకునే ప్రయత్నం చేశాడు. కానీ దుండగుడి ప్రతిఘటన తీవ్రంగా ఉండటంతో అతడు కాల్పులు జరపాల్సి వచ్చింది. ఈ కాల్పులలో దుండగుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. బెలిజ్ అధికారులు ఈ ఘటనను ధృవీకరించారు. హైజాక్‌కు ప్రయత్నించిన టేలర్ కత్తిని విమానంలోకి ఎలా తీసుకువచ్చాడనే దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

# ఏపీ రాజ్యసభ రేసులో అన్నామలై



**అమరావతి:**ఏపీలో బీజేపీకి కేటాయించిన రాజ్యసభ స్థానం నుంచి పెద్దల సభలో అడుగుపెట్టే అదృష్టవంతుడు ఎవర్న చర్చ జరుగుతోంది. వైసీపీ మాజీ నేత విజయసాయిరెడ్డి రాజీనామా చేసిన రాజ్యసభ స్థానానికి త్వరలో ఉప ఎన్నిక జరగనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే షెడ్యూల్ విడుదల కావడం, ఈ స్థానాన్ని బీజేపీకి వదిలేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించడంతో రాజ్యసభ లక్కీచాన్స్ ఎవరికన్న చర్చ మొదలైంది. ఏపీ బీజేపీ నుంచి పెద్దల సభలో అడుగుపెట్టే ఆలోచనలో ఉన్న నేతలు ఒకరిద్దరు ఉండగా, ఎక్కువ మంది ఇతర రాష్ట్రాల నేతల పేర్లే వినిపిస్తుండటంతో కమలనాథుల నిర్ణయం ఎలా ఉంటుందనే ఆసక్తి పెంచుతోంది. రాష్ట్రంలో టీడీపీ, జనసేనతో కూటమి కట్టడంతో బీజేపీ నేతలు పదవుల పండగ చేసుకుంటున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 8 మంది ఎమ్మెల్యేలు అయ్యే అవకాశం దక్కించుకోగా, ముగ్గురు ఎంపీలుగా గెలిచారు. ఇక తెలంగాణకు చెందిన బీసీ నేత క్రిష్ణయ్య కు బీజేపీ కోటలో రాజ్యసభ సీటు దక్కింది. అయితే ఇప్పుడు విజయసాయిరెడ్డి రాజీనామా చేసిన స్థానం కూడా బీజేపీకి కేటాయించడంతో ఆ పదవికి ఎవరిని ఎంపిక చేస్తారనేది సస్పెన్స్ గా మారింది. ప్రస్తుతం ఏపీ బీజేపీలో రాజ్యసభ స్థానానికి ఎంపికయ్యే చాన్స్ కొద్దిమందికే ఉందన్న టాక్ వినిపిస్తోంది. ప్రధానంగా మాజీ ఎమ్మెల్సీ మాధవ్ తోపాటు మాజీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు, పార్టీ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, అధికార ప్రతినిధి పాతూరి నాగభూషణం వంటి కొద్ది మంది మాత్రమే ఎమ్మెల్యే, ఎంపీ స్థాయి నేతలుగా ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కేడర్ ఉన్నా, వారిలో సీనియర్లుగా, ఎంపీ, ఎమ్మెల్యే స్థాయి పదవులను చేపట్టే అనుభవం ఉన్న వారు పెద్దగా కనిపించడం లేదని టాక్ వినిపిస్తోంది. దీంతో రాజ్యసభ స్థానాన్ని ఆశిస్తున్న ఇతర రాష్ట్రాల వారికి అవకాశం ఇవ్వాలని బీజేపీ నేతలు ఆలోచిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే విజయసాయిరెడ్డి రాజీనామా చేసిన స్థానాన్ని మళ్లీ ఆయనకే కేటాయించే అవకాశాలు ఉన్నాయనే ప్రచారం కూడా ఓ వైపు జరుగుతున్నా, అది ప్రస్తుతానికి సాధ్యం ఉన్నాయి.

# వైసీపీ నేత బోరుగడ్డపై హైకోర్టు సీరియస్




**రాజమండ్రి :**వైసీపీ నాయకుడు.. సోషల్ మీడియాలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లపై ఇష్టాను సారంగా వ్యాఖ్యలు చేయడంతోపాటు.. వారి ఇంట్లోని మహిళలపైనా నోరు చేసుకున్న బోరుగడ్డ అనిల్ కుమార్‌కు హైకోర్టులో భారీ షాక్ తగిలింది. అంతేకాదు.. హైకోర్టు కూడా.. ఆయనపై తీవ్రంగా మండిపడిం ది. ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న బోరుగడ్డ అనిల్.. తనకు బెయిల్ ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేసుకున్నారు. ఈ పిటిషన్ వాస్తవానికి శుక్రవారం విచారణకు రావాల్సి ఉంది. కానీ, రాలేదు. ఈ విషయాన్నే బోరుగడ్డ తరఫున న్యాయవాది హైకోర్టును ప్రశ్నించారు. బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిగి.. సాధ్యమైనంత వేగంగా బెయిల్ ఇవ్వాలని కోరారు. అయితే.. కోర్టును, పోలీసులను కూడామోసం చేశారని.. ముందు ఆ కేసు తేలిన తర్వాతే.. బోరుగడ్డకు బెయిల్ ఇచ్చే విషయంపై దాఖలైన పిటిషన్‌ను విచారణ చేస్తామని హైకోర్టు తేల్చి చెప్పింది. అంతేకాదు.. తల్లిదండ్రులను చంపేసిన వ్యక్తి.. తాను అనాథనని బెయిల్ ఇవ్వమని కోరుతున్నట్టుగా ఉందని వ్యాఖ్యానించడం గమనార్హం. సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన బోరుగడ్డను రెండు మాసాల కిందటే పోలీసులు అరెస్టు చేసి రాజమండ్రి జైలుకు తరలించారు. అయితే.. అప్పట్లోనే ఆయన బెయిల్ పిటిషన్ పెట్టుకున్నారు. తన తల్లికి బాగోలేదని.. ఆసుపత్రిలో ఉన్నారని.. చెన్నై వెళ్లి ఆమె ఆరోగ్యాన్నిమెరుగు పరిచేలా చూడాల్సి న బాధ్యత తనపై ఉందని పేర్కొన్నారు. దీంతో కోర్టు ఆయనకు బెయిల్ ఇచ్చింది. అయితే.. ఈ క్రమంలో బోరుగడ్డ కోర్టుకు సమర్పించిన డాక్టర్ సర్టిఫికెట్‌పై పోలీసులకు అనుమానం వచ్చింది. తీగలాగితే డొంక కదిలినట్టుగా.. ఈ కేసును విచారించగా.. సదరు సర్టిఫికెట్ ఇచ్చిన డాక్టర్ లలితా సూపర్ స్పెషాల్టీ హాస్పటల్ వైద్యుడు డాక్టర్ పివి రాఘవ శర్మ తాను ఆ సర్టిఫికెట్ ఇవ్వలేదన్నారు. దీంతో మరో పిటిషన్ దాఖలై.. బోరుగడ్డ బెయిల్ రద్దయింది. ఈ క్రమంలో ఈ నకిలీ సర్టిఫికెట్ వ్యవహారం తేలిన తర్వాతే.. రెగ్యులర్ బెయిల్ పిటిషన్ విచారిస్తామని హైకోర్టు తేల్చి చెప్పింది. అప్పుడు కూడా.. నిరూపించుకోవాలని పేర్కొంది.

# పట్టణాభివృద్ధి పారిశ్రామిక వేత్తలు,దాతలు సహకారం ఎంతో అవసరం ... కలెక్టర్...

### తణుకు పట్టణంలోని పార్కు లఅభివృద్ధికి పారిశ్రామికవేత్తలు, దాతలు సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్పష్టం చేశారు....



**తణుకు:** శుక్రవారం తణుకు పురపాలక సంఘ కార్యాలయం సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్ష తన పి-4 లక్ష్యంగా ప్రభుత్వం, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యం భాగంగా పార్కుల అభివృద్ధికి పారిశ్రామికవేత్తలతో సమావే శాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు తణుకు శాసన సభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదల వాడ నాగరాణి మాట్లాడుతూ తణుకు పట్టణంలో పారిశ్రామి కవేత్తలు, దాతలు పట్టణంలో పార్కులు, బస్ షెల్టర్స్, ప్రభు త్వ సంక్షేమ వసతి గృహాలలో మౌలిక సదుపాయాల కల్పన కు తమ వంతు సహకారం అందించాలని కోరారు.తణుకు పారిశ్రామి కవేత్తలు, దాతలు ఎంతో చైతన్యతులని, సమాజాభివృద్ధికి తమ వంతు సహకారం అందించడానికి ముందు ఉంటారనేది అందరికీ తెలిసిందేనన్నారు. ఇటీవల కాలంలో దాతలు, పారిశ్రామికవేత్తల సహకారంతో భీమవరం పట్టణంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై సభలో వివరించారు. ప్రముఖంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్, కాస్మోపాలిటిన్ క్లబ్, భీమవరం హాస్పిటల్స్, లైన్స్ క్లబ్ తదితర దాతల సహకారం మరువలేని దన్నారు. ఇతర దాతల సహకారంతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఇప్పటికే చేపట్టిన పనులు దాదాపు పూర్తికావచ్చాయని, కొన్నింటిని ప్రారంభించడం జరిగిందని కూడా తెలిపారు. ప్రభుత్వం ఒక్కటే అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయాలంటే సాధ్యం అయ్యే పని కాదని దీనికి దాతల సహకారం కూడా ఎంతో అవసరమని ఉన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి పి-4 విధానంలో అన్ని విధాల అభివృద్ధిని కాంక్షిస్తున్నారని, గత మాసం తణుకు పట్టణ పర్యటనలో కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశారన్నారు. వారి లక్ష్యాలు, ఆకాంక్షలకు అనుగుణంగా సమాజాభివృద్ధికి మనమందరం సహాయ సహకారాలను అందించి లక్ష్యాలను సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మీరందరూ మీ తణుకు పట్టణం అభివృద్ధికి కంకణబద్దులై ఆర్థిక సహాయాన్ని అందిస్తూ కృషి చేయాలని కోరారు. పట్టణంలోని పార్కులు, బస్సు షెల్టర్స్, ప్రభుత్వ వసతి గృహాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే ఏ విధంగా ముందుకు వెళ్లాలో ఒక అవగాహన కలుగుతుందని, ఆ దిశగా ఆలోచన చేయాలన్నారు. ముఖ్యంగా పార్కులలో వాకింగ్ ట్రాక్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలో ఆట స్థలాలు గుర్తించి వాటిలో కబాడీ, బ్యాట్మెంటన్, వాలీబాల్ ఆటలు అదే విధంగా తీర్చిదిద్దితే విద్యార్థులకు ఆటల పై మక్కువ ఏర్పడుతుందన్నారు. మీరు చేపట్టదలుచుకున్న పనుల వివరాలను మున్సిపల్ కమిషనర్ కు తెలియజేస్తే, ఆ మేరకు పట్టణాభివృద్ధికి ఒక కార్యాచరణ ప్రణాళిక తయారుచేసి అమలు చేయడం జరుగుతుందన్నారు. తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రారంభించిన పి-4 కార్యక్రమంలో భాగంగా సంపన్నులు సహకారం,భాగస్వామ్యంతో సమాజంలోని అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం. కృషి చేయాలన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా మనం అందరు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తణుకు పట్టణ సుందరీకరణ, పార్కుల అభివృద్ధిని గత నెలలో ముఖ్యమంత్రి తణుకు పర్యటన సందర్భంగా ప్రస్తావించడం జరిగిందన్నారు. రామన్న రెండు, మూడు నెలల్లో పట్టణంలోని పార్కుల అభివృద్ధికి పక్కా ప్రణాళికలను సిద్ధం చేయడం జరుగుచున్నదన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పారిశ్రామికవేత్తలు, దాతలు, ఎన్ ఆర్ ఐలు తమ వంతు సహకారం అందించి పట్టణ. అభివృద్ధికి తోడ్పాటును అం దించాలని కోరారు.ఇప్పటికే పట్టణంలో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ ను నిషేధించామన్నారు. పార్కులు అభివృద్ధి, సుందరీక రణ పనులు చేపట్టి పట్టణంలో మార్పు తీసుకురావాలనేదే నా ధ్యేయంఅన్నారు.ముఖ్యమంత్రి స్వర్ణాంధ్ర లక్ష్యసాధనకు పారిశ్రామిక వేత్తలు, దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని కోరారు. తొలత మున్సిపల్ కమిషనర్ టి.రామకుమార్ తణుకు మున్సిపల్ పరిధిలో అభివృద్ధి చేయనున్న రెడ్డి అండ్ రెడ్డి లేఅవుట్, శ్రీ కుమార్ లేఅవుట్ వన్, తేతలి వీరరాఘవులు రెడ్డి లేఅవుట్ ఓపెన్ స్పేస్, కరుటూరి రంగారావు నగర్ లేఅవుట్, 17వ వార్డు మాంటిసోరి స్కూల్ వద్ద, యూ పి హెచ్ సి బ్యాక్ సైడ్, పైడిపర్రు చెరువు, రజకుల చెరువు, అరుంధ తీయుల చెరువు, జనగం చెరువు, తదితర ప్రాంతాల్లో చేపట్టబోయే పార్కుల అభి వృద్ధి, ఓపెన్ జిమ్, గ్రీసరీ, వాకింగ్ ట్రాక్, ఫెన్సింగ్ వర్క్, షటిల్, బ్యాట్మెంటన్, కబాడీ కోర్ట్ లు ఏర్పాటు పనులు, వాటి అంచనా వ్యయంపై సమావేశంలో పవర్ ప్రజెంటే షన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో ఆంధ్ర షుగర్స్ జి.ఎంఏ. సాంబశివరావు, అక్క మాంబ టెక్స్టైల్స్ లిమిటెడ్ ప్రతినిధులు ఎన్.కే మొహిద్దిన్, కె.రామకృష్ణ, ఎన్.కె. మెరైన్స్ ప్రతినిధి వి. శ్రీనివాస్, జి.రాజే ష్, దేవి సీఫుడ్స్ ప్రతినిధులు ఎన్.శివకుమార్, వై. కళ్యాణ్, ప్లటస్ టెక్ ల్యాబ్ ప్రైవేట్ లిమి టెడ్ ప్రతినిధులు సిహెచ్ ఫణిం ద్ర, ఎం.వెంకట్ రాజు, తదిత రులు పాల్గొన్నారు.

# గ్రామాలను అభివృద్ధి వైపు నడిపిస్తా ఎమ్మెల్యే వెంకట్రాజు



**గోపాలపురం :**నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు అన్నారు.నియోజకవర్గ, మండల ముఖ్యమైన గోపాల పురంలో సుమారు 80 లక్షల రూపాయలు నిధులతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శుక్రవారం భూమి పూజ చేశారు. అలాగే పలు సమస్యాత్మక ప్రదేశాలను పరిశీలించారు. గోపాలపురం జాతీయ రహదారి నుండి పెద్దగూడెం వెళ్లే రహదారి లో ఉన్న వంతెన, మురుగునీటి కాలువ నిర్మాణంతో పాటు గ్రామంలో పంచాయతీకి వెళ్లే రహదారి, సాయిబాబా వారి ఆలయానికి వెళ్లి రహదారిల వద్ద కలవట్ల నిర్మాణం పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించి పంచాయ తీల అధికారులు ప్రణాళికల సిద్ధం చేసి త్వరితగతిన పనులు ప్రారంభించాలని సూచించారు. జాతీయ రహదారి వద్ద గ్రామ నమూనా పటాన్ని ఎమ్మెల్యే పరిశీలించి ఎక్కడ సమస్యలు ఉన్నాయి అనేది గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. వాటి గురించి అధికారులతో చర్చించారు. ఆ సమయంలో రజక పేటకు చెందిన కాలనీవాసులు ఎమ్మెల్యే మద్దిపాటిని కలిశారు. కొద్దిపాటి వర్షం కురిస్తే తమ కాలనీజల దిగ్బంధంలో ఉంటున్న దని అలాగే మురికి నీటి కాలువల నిర్మాణం లేక రోడ్లు అస్తవ్యస్తంగా ఉంటున్నాయని ఎమ్మెల్యేకి తెలిపారు.ఈ సమస్యల పై స్పందించిన ఆయన వాటి పరిష్కారాని కి కృషి చేస్తానని మహిళలకు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల్ని నేరుగా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గోపాల పురం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆంధ్ర రాష్ట్రంలో అగ్రగామి గా నిలపడమే తన ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. అధికారులు అంకితభావంతో పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.ప్రజల సమస్యలు పరిష్కరిం చడానికి తానున్నానని ప్రజలకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు రొంగల సత్యనారా యణ, ఆర్డబ్ల్యూసి ఏఈ బంగారయ్య, టిడిపి నాయకులు జేష్ట శ్రీధర్, మద్దిపాటి రమేష్, భూ రెడ్డి వాసు, ఎంట్ర ప్రగడ మంగారావు, జొన్నలగడ్డ ప్రసాద్, గద్దె హరిబాబు, కూనపోము ప్రసాద్,దాసరి రవి, ఉండవల్లి దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

# భీమవరం లో విస్తృతంగా విజిబుల్ పోలిసింగ్...

### తనిఖీలలో స్వయంగా పాల్గొన్న జిల్లా ఎస్పీ...



**,భీమవరం:** భీమవరం లో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా రాత్రి 9 గంటల నుంచి 11 గంటల వరకూ విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్ కార్యక్ర మం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాహన తని ఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్, గంజాయి అక్రమ రవాణా మరియు వినియోగం, రోడ్డు భద్రత నియమాల ఉల్లంఘన వంటి పలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై జిల్లా పోలీసు అధికారులు ప్రత్యేక నిఘా పెట్టి, కేసులు నమోదు చేయడం జరిగింది. అదేవిధంగా మానస్పద వ్యక్తుల కదలికలపై దృష్టి సారించి, నేరాల నివారణ మరియు నియంత్రణకు పకడ్బం దీ చర్యలు తీసుకో వడం జరిగింది. ఈ కార్యక్ర మాన్ని మరింత ప్రభావవం తంగా నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి స్వయంగా భీమవరం బస్ స్టాండ్ పరిసర ప్రాంతాల్లో తనిఖీల్లో పాల్గొన్నారు. స్థానిక పోలీసు అధికారులతో కలిసి తాను పర్యవేక్షించిన ప్రాంతా ల్లో వాహన తనిఖీలు, అను మానాస్పద వ్యక్తుల వివరాలు, ప్రజలతో ప్రత్యక్ష సంభాషణ ద్వారా భద్రతపై వారి అభిప్రా యాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ అధికారుల కుపలుసూచనలుచేస్తూ,నేరాల నివారణకు ప్రతి ఒక్క పోలీస్ అధికారి తన కర్త వ్యాన్ని నిబద్ధతతో నిర్వహిం చాలి. ప్రజల విశ్వాసం మనపై మ పెరిగేలా చర్యలు తీసుకో వాలి అని దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా ప్రజల సైతం తమ చుట్టుపక్కల ప్రాంతాల్లో అను మానాస్పద వ్యక్తులు,చట్ట వ్యతిరేక కార్యకలాపాలు గమ నించినట్లయితే వెంటనే పోలీ సులకు సమాచారం అందించాలని, ప్రతి పౌరుడు భాగ స్వామిగా ఉన్నప్పుడు సమాజం నేరరహితంగా మారు తుందని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు భీమవరం డీఎస్పీ ఆర్. జయసూర్య, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి. పుల్లా రావు, భీమవరం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం.నాగరాజు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# విద్యా సంక్షోభం : విరుగుడేమిటో మీకు తెలియదా?

తెలంగాణ శాసనమండలిలో విద్యారంగం మీద కొన్ని గంటల పాటు కొందరు సభ్యులు చేసిన ప్రసంగం మీద పౌరసమాజం తప్పక చర్చించాలి. తీన్మార్ మల్లన్న, తక్కెల్లపల్లి రవీందర్‌రావు చేసిన ప్రసంగాలు...తెలంగాణ శాసనమండలిలో విద్యారంగం మీద కొన్ని గంటల పాటు కొందరు సభ్యులు చేసిన ప్రసంగం మీద పౌరసమాజం తప్పక చర్చించాలి. తీన్మార్ మల్లన్న, తక్కెల్లపల్లి రవీందర్‌రావు చేసిన ప్రసంగాలు, ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడిన విషయాలు కొన్ని ప్రశ్నలను తెలంగాణ సమాజం ముందు ఉంచాయి. 'ప్రభుత్వ రంగంలో నడుస్తున్న విద్య సంక్షోభంలో ఉందని, వేల కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేస్తున్నా తగిన ఫలితం రావటం లేదని, విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు కనీస స్థాయిలో లేవని, తల్లిదండ్రులకు ప్రభుత్వ విద్య పట్ల విశ్వాసం సడలిందని, ఉపాధ్యాయులు, అధ్యాపకులు వృత్తి నిబద్ధత, సామాజిక బాధ్యతను ప్రదర్శించటం లేదని' సభ్యుల, ముఖ్యమంత్రి చర్చల సారాంశంగా మనం అర్థం చేసుకోవచ్చు.ప్రభుత్వ విద్యారంగం పతనం ఇవాల్టికి ఇవ్వాళ ప్రారంభం కాలేదు. దేశంలోకి నూతన ఆర్థిక విధానాలు ప్రవేశించాక సంక్షేమరంగం మీద, ముఖ్యంగా విద్యారంగం మీద, ప్రభుత్వ కేటాయింపులు తగ్గుతూ వచ్చాయి. విద్య ప్రభుత్వ ప్రాధాన్యంలో లేకుండా పోయింది. ఫలితంగా విద్యార్థులు చదువుకోవడానికి కావలసిన మౌలిక వసతులు తరగతిగదుల నిర్మాణం నిలిచిపోయింది. ఉపాధ్యాయుల నియామకాలు నామమాత్రమయ్యాయి. ప్రభుత్వం విద్యా రంగం మీద కేటాయించే బడ్జెట్ కేవలం టీచర్ల జీతభత్యాలకే సరిపోయేది. కాబట్టి ఈ ప్రభావమంతా బోధన మీద పడింది. ఈ పరిస్థితిని గమనించిన కొందరు వ్యాపారవేత్తలు విద్యా రంగంలోకి ప్రవేశించి ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు నెలకొల్పారు. ఈ క్రమంలో ఆర్థిక వెసులుబాటు ఉన్న కుటుంబాలు తమ పిల్లలను ఫీజులు చెల్లించి ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో చేర్పించారు. సహజంగానే ప్రభుత్వ విద్యాసంస్థలు పేదల, కింది కులాల విద్యార్థులకు పరిమితం అయ్యాయి. విద్యలో ఒక విభజన రేఖ ఏర్పడింది.లాభసాటిగా మారిన విద్యా వ్యాపారంలోకి ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రవేశించడం వల్ల ప్రైవేట్ విద్యారంగానికి నష్టం జరగని విధాన రూపకల్పన ముందుకు వచ్చింది. రాజకీయ పార్టీలకు ఎన్నికలలో డబ్బును సమకూర్చే స్థాయికి విద్యా వ్యాపారవేత్తలు ఎదిగారు. ఫలితంగా 'పూనుస్పర్థలు విద్యలందు వైరములు వాణిజ్యమందు' అని గురజాడ చెప్పిన మాట తలకిందుల్కె విద్యా వ్యాపారంలోకి వైరం ప్రవేశించింది. గ్లోబల్కెజేషన్ వ్యక్తి ప్రాధాన్యాన్ని ముందుకు తీసుకొచ్చింది. కెరియరిజానికి పెద్దపీట వేసింది. సామూహిక ఆలోచనలు, విలువలు, సామాజిక ప్రయోజనం, బాధ్యతల స్థానంలో వ్యక్తి ఒక విలువగా ఈ కాలం ప్రదర్శించింది. నిబద్ధతతో పాఠం బోధించాల్సిన టీచర్లు కూడా ప్రపంచీకరణ కదుపుకు గురయ్యారు. ఉదాత్త ఆశయాలు, విలువలు సమాజంలో లుప్తమవుతున్న సందర్భం కూడా తరగతి గదిని ప్రభావితం చేసింది. అవసరానికి మించిన సంపాదన ఒక లక్ష్యంగా సమాజంలోకి వ్యాపించింది. ప్రభావిత సమూహంగా ఉన్న కొందరు ఉపాధ్యాయులు చిట్టీల, రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లోకి ప్రవేశించారు. ప్రభుత్వం స్థాయిల వారీగా చేయాల్సిన పర్యవేక్షణ ను గాలికొదిలేసింది.ప్రజా ఉద్యమాలకు, విప్లవోద్యమాలకు, కమ్యూనిస్టులకు, బహుజన పార్టీలకు విద్య ప్రధాన ఎజెండా కాకుండా పోయింది. ఇది కేవలం తమ అనుబంధ అధ్యాపక, విద్యార్థి సంఘాల నినాదంగా మారిపోయింది. ప్రభుత్వ విద్యను కాపాడితేనే ఓట్లు అడగాలనే చ్కెతన్యాన్ని ప్రజలలో కల్పించి పాలకపార్టీల మీద ఒత్తిడి పెంచి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. ఇన్ని కారణాల వల్ల ప్రభుత్వ విద్య పట్ల మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి విముఖత ప్రదర్శిస్తోంది. కాబట్టి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు అనాథలయ్యాయి.ప్రైవేట్, ప్రభుత్వ విద్య అనే తేడా లేకుండా ఈ పాతికేళ్లలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు తగిన స్థాయిలో లేవని రేవంత్‌రెడ్డి ఆవేదన చెందారు.వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నా ఫలితం తగినంత తగా లేదని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అయితే 'గాయం ఒక చోట ఉంటే మందు మరో చోట' రాస్తే సరైన ఫలితాన్ని ఆశించలేం. ఒక విద్యార్థి మీద ప్రభుత్వం ఏడాదికి చేస్తున్న ఖర్చు రూ.లక్షకు పైగా ఉంటోందని విధాన మండలిలో ముఖ్యమంత్రి చెప్పారు. నిజమే, కానీ ఆ లక్ష రూపాయల్లో ఉపాధ్యాయుల, పాఠ్యేతర ఉద్యోగుల జీతాలు, పాఠశాల కరెంట్ బిల్లులు కూడా కలిసి ఉంటాయని ఆయన తెలియక మాట్లాడారా? ప్రతి విద్యార్థి కి ప్రాథమిక పాఠశాల కేంద్రంగా అభ్యసనం జరగాలి. కానీ పాతికేళ్లుగా మన పాలకులు ప్రాథమిక విద్యను గాలికి వదిలి వేసారు.మన దేశంలో టీచర్లను తయారుచేసే 'ఉపాధ్యాయ శిక్షణా విద్య' అధమ స్థాయిలో ఉంది. సర్టిఫికెట్లు ఇచ్చి సమాజం మీదికి పంపటం తప్ప ఆ కళాశాలల్లో సృజనాత్మకత శూన్యం. అపరిమిత సంఖ్యలో ప్రైవేట్, డి.ఎడ్., బి.ఎడ్ కళాశాలలు ప్రవేశించాక విద్యా ప్రమాణాలు దిగజారిపోయాయి. రికార్డులు రాయకపోయినా, టీచింగ్ ప్రాక్టీస్ చేయకపోయినా అభ్యర్థుల వద్ద డబ్బులు తీసుకొని మార్కులు వేసే కళాశాలలే అధికంగా ఉన్న చోట నాణ్యమైన, ప్రతిభావంతమైన ఉపాధ్యాయులను ఎలా ఆశించగలం?విశ్వవిద్యాలయాల్లో చదువుకున్న విద్యార్థులే ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఆచార్యులు అవుతారు. కానీ విశ్వజ్ఞానాన్ని అందించవలసిన విశ్వవిద్యాలయాలు తెల్లపేపరును విద్యార్థి నల్లగా చేస్తే మార్కులు వేసి, పట్టాలు ఇచ్చి పంపుతున్నాయి. అక్షరాలను సరిగ్గా రాయలేని, చదువలేని వాళ్లకు కూడా పీహెచ్‌డీ లాంటి అత్యున్నత డిగ్రీని ఇచ్చి సత్కరిస్తున్నాయి.

# పార్లమెంట్ హాజరులో అమలాపురం ఎంపీ టాప్



**అమలాపురం:**18వ పార్లమెంట్ సమావేశాలకు టీడీపీ ఎంపీ లు, జీఎమ్ హరీశ్ మాధుర్ కలిశెట్టి అప్పల నాయుడు 99 శాతం హాజరై టాప్ గా నిలిచారు. వైజాగ్ ఎంపీ శ్రీభరత్ (97), చిత్తూరు ఎంపీ ప్రసాద్ (93) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. తక్కువ హాజరుతో వైసీపీ ఎంపీ అవినాశ్ (54) చివరిస్థానంలో ఉన్నారు. ప్రశ్నలు సంధించడంలోనూ కలిశెట్టి ముందున్నారు. ఆయన మొత్తం 89 ప్రశ్నలు వేశారు. ఆ తర్వాత మాగుంట (84) ఉన్నారు. జనసేన ఎంపీ తంగెళ్ల ఉదయ్ తక్కువగా 22 ప్రశ్నలే అడిగారు.

### ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు గ్రామంలోని

# ఆర్.సి.యం చర్చిలో గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థన





**మైలవరం ప్రతినిధి:**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ,పాల్గొన్న విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ ( చిన్ని ) అనంతరం మాట్లాడుతూ..ప్రేమాప్యాయతలను అందరికీ పంచాలని బోధించిన కరుణామయుడు యేసు క్రీస్తు,కి యేసుక్రీస్తు జీవితం, త్యాగం ప్రపంచ ప్రజలకు ఆదర్శం. ,స్ఫూర్తిదాయకం. యేసుక్రీస్తు ఇచ్చిన సందేశం మానవాళికి శాంతి సామరస్యం, సోదర భావం వాటిని అందరూ పాటించాలి .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, మండల పార్టీ అధ్యక్షుడు రామినేని రాజశేఖర్ , మూలపాడు పార్టీ అధ్యక్షులు కాకి నాగరాజు గరికపాటి శివ , ఏసీఏ కోశాధికారి దండుమూడి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# నోటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే.. ప్రాణాంతక క్యాన్సర్‌కు ముప్పు!

మనలో చాలా మందిమి నోటి ఆరోగ్యం అంటే కేవలం దంతాలు శుభ్రంగా ఉంచుకోవడం, చిరునవ్వు అందంగా ఉండటం వరకే పరిమితం అనుకుంటాం. కానీ, నోటి ఆరోగ్యం మన మొత్తం ఆరోగ్యంపై చాలా ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా చిగుళ్ల వ్యాధి వంటి సమస్యలు వస్తే, అవి కేవలం దంతాలకే కాకుండా, శరీరంలోని ఇతర భాగాలకు కూడా ప్రమాదకరంగా మారవచ్చు.చిగుళ్ల వ్యాధి అంటే ఏమిటి? చిగుళ్ల వ్యాధి అనేది నోటిలో ఉండే బ్యాక్టీరియా వల్ల వచ్చే ఒక సాధారణ ఇన్ఫెక్షన్. మనం సరిగ్గా బ్రష్ చేసుకోకపోతే, పళ్ళు , చిగుళ్లపై ఒక జిగురు పదార్థం పేరుకుపోతుంది. దీన్నే ఫలకం (ప్లేక్) అంటారు. ఈ ఫలకంలో ఉండే బ్యాక్టీరియా చిగుళ్లను చికాకుపరుస్తుంది, ఇన్ఫెక్షన్ కలిగిస్తుంది.చిగుళ్ల వ్యాధి లక్షణాలు: చిగుళ్ళు ఎర్రగా మారడం , వాపు రావడం వంటి సమస్యలు తలెత్తుతాయి. చిగుళ్ల నుండి రక్తం కారడం (ముఖ్యంగా బ్రష్ చేస్తున్నప్పుడు లేదా ఫ్లాస్ చేస్తున్నప్పుడు) , నోటి దుర్వాసన, చిగుళ్ళు పళ్ళ నుండి వెనక్కి తగ్గడం, పళ్ళు కదలడం లేదా ఊడిపోవడం వంటి లక్షణాలు కన్పిస్తాయి. చిగుళ్ల వ్యాధి- క్యాన్సర్ మధ్య సంబంధం ఏమిటి? ఇటీవలి పరిశోధనల ప్రకారం, చిగుళ్ల వ్యాధికి కారణమయ్యే బ్యాక్టీరియా తల , మెడ క్యాన్సర్లకు కారణమయ్యే ప్రమాదాన్ని పెంచుతుంది. ముఖ్యంగా నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, స్వరపేటిక క్యాన్సర్ వంటి ప్రమాదాలు పెరిగే అవకాశం ఉంది. ఎలా జరుగుతుంది? చిగుళ్ల వ్యాధి దీర్ఘకాలిక మంటను కలిగిస్తుంది. ఈ మంట శరీరంలోని కణాలను దెబ్బతీస్తుంది, క్యాన్సర్ కణాలు పెరగడానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది. కొన్ని రకాల బ్యాక్టీరియా, ముఖ్యంగా పోర్ఫిరోమోనాస్ జింగివాలిస్ ,ఫ్యూసోబాక్టీరియం న్యూక్లియేటం వంటివి చిగుళ్ల వ్యాధిలో ఎక్కువగా కనిపిస్తాయి. ఈ బ్యాక్టీరియా నేరుగా క్యాన్సర్ కణాల పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. రోగనిరోధక వ్యవస్థను బలహీనపరుస్తాయి.ప్రమాదాన్ని తగ్గించుకోవడం ఎలా? తల , మెడ క్యాన్సర్లు అంటే ముఖం, నోరు, గొంతు, స్వరపేటిక, ముక్కు , లాలాజల గ్రంథులలో వచ్చే క్యాన్సర్లు. ఈ క్యాన్సర్లు చాలా ప్రమాదకరమైనవి , చికిత్స చేయడం కష్టంతో కూడుకోని ఉంటుంది. అయితే ఈ ప్రమాదాన్ని తగ్గించుకోవడానికి కొన్ని మార్గాలు ఉన్నాయి. నోటి పరిశుభ్రతను పాటించాలి. రోజుకు రెండుసార్లు బ్రష్ చేయండి, ఫ్లాస్ చేయండి.క్రమం తప్పకుండా దంత వైద్యుడిని సందర్శించండి. ప్రతి ఆరు నెలలకు ఒకసారి దంత పరీక్షలు చేయించుకోండి , వృత్తిపరమైన శుభ్రత చేయించుకోండి. ధూమపానం , మద్యపానం మానుకోండి. ఇది తల , మెడ క్యాన్సర్లకు ప్రధాన ప్రమాద కారకాలు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి. పండ్లు మరియు కూరగాయలు ఎక్కువగా తినండి. హ్యూమన్ పాపిల్లోమావైరస్ సంక్రమణ కూడా కొన్ని మెడ క్యాన్సర్లకు కారణమవుతుంది. టీకా తీసుకోవడం ద్వారా ఈ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. నోటి ఆరోగ్యం కేవలం దంతాలకే కాదు, మొత్తం ఆరోగ్యానికి ముఖ్యం. చిగుళ్ల వ్యాధి వంటి సమస్యలు ప్రాణాంతక క్యాన్సర్లకు దారితీయవచ్చు. కాబట్టి, మీ నోటి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. సరైన నోటి పరిశుభ్రతను పాటించడం మరియు క్రమం తప్పకుండా దంత వైద్యుడిని సందర్శించడం ద్వారా మీరు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చు, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు.మీ దంత సంరక్షణపైశ్రద్ధ వహించండి,అది మీ ఆరోగ్యాన్ని కాపాడుతుంది!

# బీ అలర్ట్.. ఈ జిల్లాలో వింత వ్యాధి.. జనాల జుట్టు, గోళ్లు ఊడిపోతున్నాయి..?

మానవాళిని వింత వింత వ్యాధులు చుట్టుముట్టడం సాధారణంగా మారిపోయింది. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, ఇతర అనేక కారణాల వల్ల మనుషులు వింత, అరుదైన వ్యాధుల బారిన పడుతున్నారు. అటు జంతువులు, పక్షులు, ఇతర కీటకాల నుంచి కూడా మానవులు ఈ వ్యాధుల బారిన పడుతున్నారు. తాజాగా ఈ జిల్లాలో ప్రజలు వింత వ్యాధి బారిన పడ్డారు. ఈ వ్యాధి సోకిన వాళ్లకు మొదట జుట్టు, ఆ తర్వాత గోళ్లు ఊడిపోతున్నాయంటూ భయభ్రాంతులకు గురవుతున్నారు. మరి ఈ గ్రామస్థులకు సోకిన వ్యాధి ఏంటి ?మహారాష్ట్ర బుల్ధానా జిల్లాలోని షేగావ్ తహసీల్ లో ఒక వింత వ్యాధితో ప్రజలు అల్లాడుతున్నారు. జిల్లాలోని అనేక గ్రామాల్లోని జనాలకు జుట్టు, గోళ్లు ఊడిపోతున్నాయని భయభ్రాంతులకు లోనవుతున్నారు. స్థానికంగా బట్టతల వైరస్ అని పిలుస్తున్నారు.

ఈ వైరస్ కారణంగా తీవ్రమైన జుట్టు రాలడంతో బాధపడుతున్నారు. ఆ తర్వాత గోళ్లు కూడా ఊడిపోతున్నాయని అన్నారు. స్థానికుల సమాచారం ప్రకారం ఈ ఆందోళనకరమైన పరిస్థితి మొదటిసారిగా డిసెంబర్ 2024లో వెలుగులోకి వచ్చిందట. బొండ్‌గావ్, దాని చుట్టుపక్కల గ్రామాలకు చెందిన దాదాపు 300 మంది గ్రామస్థులు వేగంగా జుట్టు రాలుతుందని ఫిర్యాదు చేశారు. ఇప్పుడు ఏకంగా చాలా మంది గోళ్లు కూడా ఊడిపోతున్నాయని ఫిర్యాదు చేశారు.ఇదే విషయంపై బొండ్‌గావ్ గ్రామ సర్పంచ్ స్పందించారు. ఈ సమస్య డిసెంబర్ చివర్లో అకస్మాత్తుగా జుట్టు రాలడంతో మొదలైంది. ఇప్పుడు గత నాలుగు ఐదు రోజులుగా ప్రజల గోళ్లు కూడా ఊడిపోతున్నాయి అని తెలిపారు. ఇక తాజాగా జిల్లా ఆరోగ్య శాఖకు చెందిన బృందం ప్రభావిత ప్రాంతాలను సందర్శించి విశ్లేషణ కోసం రోగుల రక్త నమూనాలను సేకరించింది. ఈ వ్యాధిపై పరిశోధనలు చేస్తున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఉత్తరాంధ్ర వెనుకబాటుకు కారణమైన వారికి మాట్లాడే హక్కు లేదు

**విశాఖపట్నం :**
జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో విశాఖ లోక్సభ సభ్యులు ఎం శ్రీ భరత్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం హయాంలో ఉత్త రాంధ్ర అభివృద్ధి కుంటి పడింది గతంలో వచ్చిన సంస్థలు వైసీపీ ప్రభుత్వంలో వెనక్కి వెళ్లిపోయాయి విశాఖ లో 33 ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారు ఒకరి ఇల్లు కోసం 450 కోట్లు వైసీపీ ప్రభుత్వం ఖర్చుపెట్టింది భోగాపురం ఎయిర్ పోర్టు కనెక్టివిటీ కోసం 400 కోట్లుతో 17 రోడ్లను ప్రతి పాదించాము టిసిఎస్ విశాఖ లో ఏర్పాటు చేయాలని కోరాము వారు సాను కూలంగా స్పందించారు ఐటీ సంస్థలు అడిగిన చిన్న చిన్న విషయాలు గత ప్రభుత్వం నెరవేర్చలేకపోయింది విద్య ప్రమాణాలు పెరగాలి అనేదే మా ఆలోచన విశాఖను ఐటీ హబ్ గా చేయాలని మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారు టాటా కోసం మాట్లాడే స్థాయి కి వైసీపీ లేదు టాటాకు అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తాము గత ఐదేళ్లలో జీడీపీ 5 శాతంగా ఉంటే కూటమి వచ్చి10 నెలలో దేశంలో రెండవ స్థానంలో ఏపీ ఉంది గతంలో అవకాశం



ఉన్న బొత్స సత్యనారాయణ విశాఖ కు ఓక్స్ వేగన్ తీసుకు రాలేదు కీయాతో అనంత పురం చాలా అభివృద్ధి చెందింది విమానాలు రద్దు పై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో మాట్లాడాము ఐటీ సంస్థలకు ఇవాల్సిన ఇంసెంటివ్స్ వైసీపీ ప్రభుత్వం ఇవ్వలేదు గత ఆరు నెలలు గా కంపెనీ లకు ఇంసెంటివ్స్ చెల్లిస్తున్నాము రైల్వే జోనల్ కార్యాలయం పనులు త్వర లో ప్రారంభం అవుతాయి విజయనగరం లోక్ సభ సభ్యు లు కలిశెట్టి అప్పల నాయుడు మాట్లాడుతూ సీఎం చంద్ర బాబు,లోకేష్ లు ఉత్తరాంధ్ర అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టారు అభి వృద్ధి చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారు ఉత్తరాంధ్ర వెనుకబాటుకు కారణమైన వారికి మాట్లాడే హక్కు లేదు కేంద్ర మంత్రి ప్రపంచ వ్యాప్తంగా పేరు తెచ్చుకున్నారు విశాఖ స్టీల్ ప్లాంట్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు కేంద్రంతో మాట్లాడి స్టీల్ ప్లాంట్ కు ఆర్థిక పరిపుష్టి తెచ్చారు ప్రజలు మాకు ఇచ్చిన అవకాశాన్ని విని యోగించుకొని ఉత్తరాంధ్రను అభివృద్ధి చేస్తున్నాము వైసీపీ నాయకులు ఎన్ని అసత్య ప్రచారాలు చేసిన ఉత్తరాంధ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళు తున్నాము రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి మాట్లాడు తూ వైసిపి కార్యా లయానికి ఎకరానికి రెండు రూపాయలకి ఇచ్చినప్పుడు నోరు మెదపని వారు ఇప్పుడు టాటా వంటి వారు వస్తుంటే ఓర్వలేక పోతున్నా రని అన్నారు సమావేశంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతాబ్బాయ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమర శెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు

# "వాసుపల్లి" పిలుపుతో ఐక్యత చాటిన వార్డు ప్రెసిడెంట్లు రూ 40,000 లు ఆర్థిక సాయం అందజేత

### పోతుస్వామి కుటుం బానికి అండగా నిలిచిన దక్షిణ వైసీపీ శ్రేణులు

**విశాఖపట్నం ఏప్రిల్ 18 :**
మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఇచ్చిన పిలుపుమేరకు దక్షిణ వైసిపి వార్డు అధ్యక్షులందరూ ఐక్యతతో నొల్లు పోతు స్వామి కుటుంబానికి రూ. 40,000 లు ఆర్థిక సాయం అందించారు ఈ మేరకు ఆశీలమెట్ట కార్యాలయంలో శుక్రవారం వాసుపల్లి గణేష్ కుమార్ చేతుల మీదుగా పోతుస్వామి భార్య, కుమారుడు నొల్లు యల్లయమ్మ, నొల్లు చంటి కి నగదును అందజేశారు. ఇటీవల అకాల మృతి చెందిన 37వ వార్డు వైసిపి సీనియర్ నాయకుడు నొల్లు పోతు స్వామి కుటుంబానికి సొంత నిధులతో వాసుపల్లి సాయం అందించారు. అలాగే దక్షిణ వైసీపీ శ్రేణులు కూడా ఐక్యతతో ముందుకు రావాలని ఇచ్చిన పిలుపుమేరకు మరొకసారి ఆర్థిక సాయం చేశారు. ముందుగా వాసుపల్లి కి దక్షిణ వైసిపి వార్డు అధ్యక్షులు శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ కలిసి ఉంటే ఎంత కష్టమైనా ఎదుర్కోవచ్చును అన్నారు. పార్టీ



కష్టకాలంలో అంతా కలిసి ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. తన మాటను మన్నించి సాయం అందించడానికి ముందు కు వచ్చిన వైసీపీ శ్రేణులు అందరికీ వాసుపల్లి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్టీకి పూర్వవైభవం తీసుకు రావాలన్నారు. మనతో పాటు పార్టీ కోసం అహర్నిశలు కృషిచేసిన 37వ వార్డు వైసిపి అధ్యక్షుడు నోళ్లు పోతుస్వామి (పోతురాజు) మృతి ఆ కుటుం బానికే కాదు పార్టీ కి కూడా తీరని లోటు అన్నారు. వైసీపీ బ్లడ్ నర నరాల్లో నింపుకున్న అటువంటి కార్యకర్తలకు నాయకులకు అండగా ఉండడం మన బాధ్యత అని అన్నారు. అనంతరం వైసిపి వార్డు నాయకులు మాట్లాడుతూ దక్షిణ ప్రజలకు, వైసిపి నాయకులకు కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉండే వాసుపల్లి గణేష్ కుమార్ ఇచ్చిన పిలుపుకు తామంత సహకారం ఇచ్చామన్నారు. భవిష్యత్తులో కూడా వాసుపల్లి గణేష్ కుమార్ ని ఇప్పటికే ఆదరిస్తున్న ప్రజల ఆశీస్సులతో వైసీపీ నీ అధికారంలో తీసుకువస్తామని ముక్తకంఠంతో వెల్లడించారు. కార్యక్రమంలో 27వ వార్డ్ అధ్యక్షులు సర్వేశ్వరరెడ్డి,29వ వార్డ్ అధ్యక్షులు పీతల వాసు, 30వ వార్డ్ అధ్యక్షులు దశమంతులు మాణిక్యాలరావు, 31వ వార్డ్ మరియు సౌత్ ఆర్.టి.ఐ అధ్యక్షులు దొడ్డి బాపుఆనంద్, 32వ వార్డ్ అధ్యక్షులు రాజా రెడ్డి,33వ వార్డ్ అధ్యక్షులు ముత్తాబతుల రమేష్,34వ వార్డ్ అధ్యక్షులు తోట పద్మావతి, 35వ అధ్యక్షులు ఆలుపన కనకరెడ్డి,37వ వార్డ్ ఆకుల ఏసు, 38వ వార్డ్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సనపల భరత్, 39 వ వార్డ్ మరియు సౌత్ బూత్ కమిటి అధ్యక్షులు ముజీబ్ ఖాన్, 41 వ వార్డ్ అధ్యక్షులు కోడిగుడ్ల శ్రీధర్ పూర్ణిమ,42 వ వార్డ్ అధ్యక్షులు భీశెట్టి ప్రసాద్, ఎర్రినమ్మ తల్లి గుడి చైర్మన్ లండ రమణ సౌత్ కల్చరల్ వింగ్ అధ్యక్షులు సూర్య నాయుడు, చంద్ర మౌళి, అజయ్, వాసుపల్లి రాజు,రామరాజు,చింతకాయల వాసు, తదితరులు పాల్గొన్నారు.

# ధరిత్రి దినోత్సవ చిత్రలేఖనం పోటీలు జయప్రదం చేయండి

**విశాఖపట్నం :**
. మాధవధారలోని కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం లో పోటీలు ఆదివారం ఉదయం 9 గంటలకు చిత్రలేఖనం పోటిలు ప్రారంభం, డ్రాయింగ్ షీట్ మాత్రమే ఇవ్వడం జరిగుతుంది.పివిముకుందరావు , ఆర్ ఇ ఇ, ఎపి పిసిబి ధరిత్రి దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న చిత్రలేఖనం పోటీలు జయప్రదం చేయండి అని ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి రీజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పివి ముకుందరావు కోరారు. శుక్రవారం ఉదయం ఎపి కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం లో విలేకరులతో మాట్లాడారు. ఏప్రిల్ 20 వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు మాధవధార లోని



తమ కార్యాలయంలో పోటిలు ప్రారంభం అవుతాయన్నారు. 7 వ తరగతి లోపు వారు జూనియర్స్ గాను, ఇంటర్మీడియట్ లోపు వారు సీనియర్లు గా పరిగణిస్తామన్నారు.ఈ పోటీల్లో పాల్గొనె వారికి డ్రాయింగ్ షీట్ మాత్రమే ఇవ్వడం జరిగుతుందని, పెన్సిల్, ఎరైజర్, కలర్స్ విద్యార్థులు తెచ్చుకోవాలిని కోరారు. పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్ లు, బహుమతులు ఇవ్వడం జరిగుతుందని పేర్కొన్నారు. 2025 ధరిత్రీ దినోత్సవం యొక్క థీమ్ మన శక్తి, మన గ్రహం". (అవర్ పవర్- అవర్ ప్లానెట్) ఈ థీమ్ మీద పోటీలు నిర్వహించడం జరిగుతోంది అన్నారు. అదనపు సమాచారం కోసం 8333849955కి సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం తదితరులు పాల్గొన్నారు

# కడ్తాల్ లో ప్రధాని దిష్టిబొమ్మ దహనం

**కడ్తాల్, ఏప్రిల్ 18 :** నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ నాయకురాలు సోనియా గాంధీ,రాహుల్ గాంధీ పై ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన చార్జ్షీట్ను ఖండిస్తూ శు క్రవారం కడ్తాల్ మండల కేంద్రంలో మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీ, కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో మా నాయకులైన శ్రీమతి సోనియా గాంధీ మరియు శ్రీ రాహుల్ గాంధీలపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ఈడీ దాఖలు చేసిన చార్జ్షీట్ను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ దేశం కోసం త్యాగాలు చేసి ప్రజల కోసం పోరాడిన కుటుంబ నేపథ్యమున్న రాహుల్ గాంధీ,సోనియా గాంధీపై బిజెపి ప్రభుత్వం రాజకీయం



గా ఎదుర్కోలేక, ప్రజలు అడిగే అసలైన ప్రశ్నలకు సమాధానాలి వ్వలేక, ఈ తరహా కుట్రలకు పాల్పడుతున్నరని, ఈ చర్య బీజేపీ నేతృత్వంలోని మోడీ ప్రభుత్వం చేస్తున్న రాజకీయ ప్రతీకారం మరియు అప్రజాస్వామిక చర్యకు నిదర్శనమని అన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసు గత కొన్ని సంవత్సరాలుగా ఎటువంటి ఆధారాలు లేకుండా కొనసాగుతున్న ఒక రాజకీయ కుట్రలో బాగామన్నారు. ఈ కేసులో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు లేదా ఆస్తుల బదిలీ జరగలేదని స్పష్టమైన రికార్డులు ఉన్నప్పటికీ,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు కేంద్రమంత్రి అమిత్ షా సూచనలతో ఈడీని ఉపయోగించి,కాంగ్రెస్ పార్టీని బలహీన పరిచేందుకు మరియు మా నాయకులను భయపెట్టేం దుకు ఈ చర్యలు చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు ఇమ్రాన్ బాబా, యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు బానుకిరణ్, ఎస్సీ సెల్ నాయకులు శ్రీకాంత్, పర్వతాలు, విజయ్ రాథోడ్, లింగం, గురిగల్ల రామకృష్ణ, మోగిల్ల మహేష్, మణికిరణ్, ప్రవీణ్ గౌడ్, సోమరాజు సందీప్, ఆకాష్ గౌడ్, నీలం శ్రీకాంత్, నరేష్, లక్ష్మణ్, శ్రీను, శివ మరియు తదితరులు పాల్గొన్నారు

# రోజుకు అసలు ఎన్ని అరటి పండ్లను తినవచ్చు..? ఏయే అనారోగ్యాలు ఉన్నవారు ఈ పండ్లను తినకూడదు..?

మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉండే పండ్లలో అరటి పండ్లు కూడా ఒకటి. అరటి పండ్లు ధర కూడా తక్కువగానే ఉంటాయి. కనుక ఎవరైనా ఈ పండ్లను కొని తినవచ్చు. అరటి పండ్లు మనకు అందించే ప్రయోజనాలు అమోఘమనే చెప్పాలి. అనేక పోషకాలు ఈ పండ్లలో ఉంటాయి. అరటి పండ్లలో మాంగనీస్, పొటాషియం, విటమిన్ బి6, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఒక మీడియం సైజ్ అరటి పండును తింటే మనకు సుమారుగా 105 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలె 27 గ్రాములు, ఫైబర్ 3 గ్రాములు, కొవ్వు 0.3 గ్రాములు, ప్రోటీన్లు 1 గ్రాము, విటమిన్ సి 10 మిల్లీగ్రాములు, విటమిన్ బి6 0.43 మిల్లీగ్రాములు, పొటాషియం 422 మిల్లీగ్రాములు లభిస్తాయి. అలాగే మాంగనీస్, మెగ్నిషియం కూడా అధిక మొత్తంలో మనకు అరటి పండ్ల ద్వారా లభిస్తాయి. అందువల్ల ఈ పండ్లను పోషకాలకు నెలవుగా చెప్పవచ్చు.రోజుకు 1 పండును తినవచ్చు..అరటి పండ్లలో అనేక వృక్ష సంబంధ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి ఒత్తిడి, వాపులను తగ్గిస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్న ప్రకారం వారంలో కనీసం 5 సార్లు పండ్లను తింటే తీవ్రమైన వ్యాధుల బారిన పడకుండా ఉంటారని తేలింది. కనుక అరటి పండ్లను తరచూ తినవచ్చు. అయితే ఈ పండ్లను రోజుకు ఎన్ని తినాలి.. అని చాలా మంది సందేహిస్తుంటారు. ఇందుకు పరిశోధకులు ఏమని సమాధానం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. అరటి పండ్లను మరీ అతిగా తినకూడదు. ఆరోగ్యవంతమైన వ్యక్తులు రోజుకు 2 వరకు అరటి పండ్లను మాత్రమే తినాలి. ఎక్కువగా తింటే బరువు పెరుగుతారని పరిశోధకులు చెబుతున్నారు. ఇక ఏవైనా అనారోగ్య సమస్యలు ఉన్నవారు రోజుకు 1 అరటి పండును తినవచ్చు. మోతాదుకు మించితే దుష్పరిణామాలు ఎదురవుతాయని అంటున్నారు.బరువు ఎక్కువగా ఉన్నవారు తినకూడదు..అరటి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా అసిడిటీ, మలబద్దకం సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అయితే అరటి పండ్లను మరీ అతిగా తింటే ఫైబర్ అధికంగా చేరుతుంది కనుక అజీర్తి వచ్చే అవకాశం ఉంటుంది. దీంతో పొట్టలో గ్యాస్ తయారవుతుంది. కాబట్టి ఈ పండ్లను మోతాదులోనే తినాలి. అలాగే అరటి పండ్లను అధికంగా తింటే బరువు పెరిగే అవకాశం ఉంటుంది. బక్క పలుచగా ఉండే వారు లేదా వ్యాయామం, శారీరక శ్రమ చేసేవారు అరటి పండ్లను కాస్త ఎక్కువగానే తినవచ్చు.కానీ బరువు ఎక్కువగా ఉన్నవారు, కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడు తున్నవారు, బరువు తగ్గాలని చూస్తున్న వారు అరటి పండ్లను అధికంగా తినకూడదు. రోజుకు ఒక పండు కన్నా ఎక్కువగా తినకూడదు.అతి నిద్ర సమస్య ఉన్న వారు..అరటి పండ్లను తింటే తక్షణ శక్తి లభిస్తుంది. నీరసంగా, అలసటగా ఉన్నవారు ఈ పండ్లను 2 వరకు తినవచ్చు.మరీ అతిగా తింటే శరీరంలో అధికంగా క్యాలరీలు చేరుతాయి.దీంతో బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. అరటి పండ్లలో ట్రిప్టోఫాన్ ఉంటుంది. ఇది సెరటోని న్ ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. కానీ అతి నిద్ర సమస్య ఉన్న వారు అరటి పండ్లను తినకూడదు. ఇలా అరటి పండ్లను తినే విషయంలో జాగ్రత్తలను పాటించాల్సి ఉంటుంది.

# మే 14 నుండి18 వరుకు శ్రీ ఎర్నిమాంబ అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు ఆలయ ఈఓ డీవీఎస్ సురేష్ బాబా

**విశాఖపట్నం :**
:జ్ఞానాపురంలోని శ్రీ ఎర్నిమాంబ అమ్మవారి వార్షికోత్సవ వేడుకలను మే 14 నుండి 18వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి.వి.ఎస్. సురేష్ బాబా తెలియజేశారు గతంలో మే నెల మూడో శని ఆదివారాల్లో రెండురోజుల పాటు ఉత్సవాలు నిర్వహించేవారమని ఈ ఏడాది నుండి భక్తుల సౌకర్యార్థం ఐదు రోజులపాటు వేడుకలు జరపదలిచామని తెలిపారు. మే 14న రాటోత్సవం,



చాటింపు, 15,16తేదీల్లో సాంస్కృతికోత్సవాలు, 17తొలేళ్లు 18న వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతాయని పేర్కొన్నారు జాతరోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నామని ఆలయాన్ని అధునతన విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరిస్తామని పేర్కొన్నారు.ఇదిలా ఉండగా ఉత్సవాలకు సంబంధించి కావల సిన సామాను కోసం టెండర్లు పిలిచామని చెప్పారు. సేవగరిడి, భక్తిగీతాలాపన, రేలరేలా జాన పథం, ఇతరములకు శనివారం, మహా అన్నదానం, వంట సామాను సప్లయర్స్ కోసం 24వ తేదీ, ప్రేములతో బ్యానర్లకు మే 1వ తేదీ ఉదయం ఉదయం 9నుండి 11 గంటల్లోగా షీల్డ్ టెండర్లు ప్రధమ ధరావత్తుతో సమర్పించాలని చెప్పారు.ఉత్సవాలు విజయవంతం కోసం అన్నీ ఏర్పాట్లు చేస్తున్నామని ఈఓ డీవీఎస్ సురేష్ బాబా తెలిపారు.

# విశాఖ కేజిహెచ్ లో మంత్రి డోలా తనిఖీలు



**విశాఖపట్నం :**
ఆసుపత్రిలోని అన్ని విభాగాలు పరిశీలిస్తున్న మంత్రి ఉదయం నుంచి ఇంకా ఆసుపత్రిలోనే పర్య టిస్తున్న మంత్రి రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందు తున్న వైద్యం సౌకర్యాలు అడిగి తెలుసుకున్న మంత్రి ఆసుపత్రిలో పలు రికార్డులు పరిశీలించిన మంత్రి పేదలకు నాణ్యమైన వైద్యం అందిం చాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం కేజీహెచ్ లో రోగులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం రూ1 కోటి నిధులతో క్యాజు వాలిటీ వార్డులో మర మ్మతులు చేస్తున్నాం కొత్తగా మరో గైనకాలజీ వార్డుకి ప్రతి పాదనలు పంపాం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం ఆ లక్ష్యా నికి అనుగుణంగా వైద్యులు, సిబ్బంది పనిచేయాలి,

# కంచర్ల తనయుడు పార్థు బాబు జన్మదినోత్సవ వేడుకలు - ఘనంగా ప్రారంభం!





**విశాఖపట్నం :** కళలతో మమేకమైన మన విశాఖపట్నంలో మధురమైన సాయంత్రాన్ని మరింత మధురతరం చేసిన వేడుకలు ఇవి. ఉపకార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ప్రముఖులు కంచర్ల అచ్యుతరావు గారి తనయుడు పార్థు బాబు జన్మదినోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.అల్లూరి విజ్ఞాన కేంద్రం ఈ వేడుకలకు వేదికగా మారింది. సాంస్కృతిక శోభను చాటేలా, ఆకట్టుకునే విభిన్న కార్యక్రమాలతో ముస్తాబు చేసిన ఈ కార్యక్రమం, విశాఖలో కొత్త ఒరవడిని సృష్టించింది.ఈ వేడుకల్లో ప్రత్యేకంగా, సామాజిక బాధ్యతను ప్రతిబింబించేలా పర్యావరణాన్ని కాపాడదలచిన వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం మరొక ప్రధాన ఆకర్షణగా నిలిచింది. కళాభోజు సంస్థ తమ కళాప్రేమాన్ని, సామాజిక స్పృహను ఒకే వేదికపై సమన్వయం చేస్తూ ఈ వేడుకను మధురమైన స్మృతిగా మార్చింది.

# కడ్తాల్ లో బస్ స్టేషన్ ఏర్పాటు లేనట్లేనా..?

### నిలువ నీడ లేక ప్రయాణికుల ఇక్కట్లు
### రోడ్డుపైనే నిలుపుతున్న బస్సులు
### పట్టించుకోని ప్రజాప్రతినిధులు, నాయకులు

**కడ్తాల్, ఏప్రిల్ 18 :** హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ రహ దారిపై ఉన్న కడ్తాల్ మండల కేంద్రంలో బస్టాండ్ ఏర్పాటు కావడం లేదు. బస్టాండ్ లేక ప్రయాణికులు, ప్రజలు ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నా రు. బస్టాండ్



నిర్మాణానికి ఆర్టీసీ సహా ఎవరూ చొరవచూపడం లేదు. రాజ ధానికి చేరువగా ఉన్న ఈ ప్రాంతంలో ప్రజల రాకపోకలు ఎక్కువ. బస్టాండ్ ఏర్పాటు చేయాలని ప్రజలు ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకుపోయినా పట్టించుకోవడం లేదు. వచ్చిపోయే బస్సు లు, ఆటోలు రోడ్డుపైనే నిలుపుతుండడంతో ట్రాఫిక్ జామ్ అవుతోంది. నిత్యం వందలాది మంది కడ్తాల్ ఇక్కడి నుంచి రాకపోకలుసాగిస్తుంటారు. హైదరాబాద్, శ్రీశైలం, వరంగల్, యాదగిరి గుట్ట, షాద్నగర్, ఇబ్రాహీంపట్నం, సంగారెడ్డి, జహీరాబాద్, హన్మకొండ, అచ్చంపేట తదితర ప్రాంతాలకు బస్సుల్లో ప్రయాణిస్తారు. బస్టాండ్ లేక రోడ్లపక్కన, హోటళ్లు,దుకాణాల వద్ద బస్సుల కోసం నిరీక్షిస్తున్నారు. బస్టాండ్ ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులు, అధికారులకు పట్టణ వాసులు ఎన్నోసార్లు వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోవడం లేదు. అదే విధంగా తాగునీరు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. నిలువు నీడ లేక మండుటెండలో బస్సుల కోసం వేచి ఉంటున్న పరిస్థితి నెలకొంది.ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు నాయకులు చొరవ తీసుకొని బస్స్టేషన్ ఏర్పాటుకు కృషిచేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ముందస్తు హెచ్చరికలు!

ఆరోగ్యాన్ని కాపాడటంలో ఆహారానిదే కీలకపాత్ర. పోషకాలతో నిండిన సంపూర్ణ ఆహారమే మనిషికి రక్ష. అయితే,ఆహారంలో ఏవైనా పోషకాలు లోపిస్తే.. అవి ఆరోగ్య సమస్యల రూపంలో హెచ్చరికలు పంపుతాయి.ఆరోగ్యాన్ని కాపాడటంలో ఆహారానిదే కీలకపాత్ర. పోషకాలతో నిండిన సంపూర్ణ ఆహారమే మనిషికి రక్ష. అయితే, ఆహారంలో ఏవైనా పోషకాలు లోపిస్తే.. అవి ఆరోగ్య సమస్యల రూపంలో హెచ్చరికలు పంపుతాయి. వాటిని సరైన సమయంలో గుర్తించి.. తగిన ఆహారం తీసుకుంటే సమస్య తీరిపోతుంది. లేకుంటే.. సమస్య ముదిరి అనారోగ్యానికి దారితీస్తుంది. మరి.ఎలాంటి పోషకాహార లోపానికి శరీరం ఎలాంటి సంకేతాలను చూపిస్తుందో చూద్దాం..శరీరంలో అయోడిన్ లోపిస్తేమాటిమాటికీ జలుబు పలకరిస్తుంది.రక్తం లేకపోవడం,డయాబెటిస్, విటమిన్ బి-12 లోపం కూడా ఎక్కువగా జలుబు రావడానికి కారణం అవుతాయి.విటమిన్-డి లోపిస్తే.. వెన్నులో, కాళ్లలో నొప్పి కనిపిస్తుంది. ఆందోళన, డిప్రెషన్తో పాటు తరచుగా అనారోగ్యానికి గురవుతున్నా.. విటమిన్-డిలోపించిందేమో పరీక్షించుకోవాలి కాళ్లు, చేతుల కండరాల్లో తరచుగా నొప్పి, తిమ్మిర్లు వస్తుంటే.. మెగ్నీషియం లోపం కావొచ్చు. దీన్ని నిర్లక్ష్యం చేస్తే.. తీవ్రమైన ఆరోగ్య సమస్యలుతలెత్తుతాయి.సరైన నిద్ర లేకపోతే సహజంగానే ఆవలింతలు వస్తుంటాయి. అలా కాకుండా కొందరు కంటినిండా నిద్రపోయినా.. పదేపదే ఆవలింతలు తీస్తుంటారు. అలాంటివారి శరీరంలో ఐరన్ లోపించిందని అర్థం.కాళ్లు, చేతుల్లో జలదరింపులా అనిపిస్తుందా? అయితే, విటమిన్ బి-12 లోపం కావొచ్చు. మానసిక ఆరోగ్యం దెబ్బతినటం, డిప్రెషన్ వంటి సమస్యలూ.. విటమిన్ బి-12 లోపిస్తేనే కనిపిస్తాయి.

## కొత్త టాక్స్ రిజిమ్‌లో ఎంత డబ్బును ఆదా చేసుకోవచ్చు




బడ్జెట్‌లో ప్రభుత్వం ఉద్యోగులకు ఊరటనిస్తూ కొత్త టాక్స్ రిజిమ్ కింద 12 లక్షల వరకు ఆదాయంపై పన్ను మినహాయింపునిచ్చింది. అయితే, కొత్త మార్పులతో మీరు ఎంత ఆదా చేయగలరో తెలుసా?మీరు జీతం తీసుకునే వారైతే, కొత్త టాక్స్ రిజిమ్ కింద మీకు 75,000 రూపాయల ప్రామాణిక మినహాయింపు లభిస్తుంది. దీంతో మీ పన్ను మినహాయింపు పరిధి 12.75 లక్షలకు పెరుగుతుంది. కాబట్టి మీరు ఈ మొత్తానికి ట్యాక్స్ కట్టాల్సిన పనిలేదు. కొత్త టాక్స్ రిజిమ్ కింద మార్చి 31, 2025కి ముందు 7 నుండి 8 లక్షల వార్షిక ఆదాయం ఉన్నవారు 30,000 రూపాయలు పన్ను చెల్లించాల్సి వచ్చేది. ఇప్పుడు ఏప్రిల్ 1, 2025 నుండి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వారికి ఎలాంటి పన్ను ఉండదు.

8 నుండి 10 లక్షల వార్షిక ఆదాయం ఉన్నవారు కొత్త టాక్స్ రిజిమ్‌లో ఇప్పటివరకు దాదాపు 50,000 రూపాయల పన్ను చెల్లించాల్సి వచ్చేది. కొత్త ఆర్థిక సంవత్సరంలో వారు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు.10 నుండి 12 లక్షల ఆదాయం ఉన్నవారు ఇప్పటివరకు పన్నుగా 80,000 రూపాయలు చెల్లించాల్సి వచ్చేది. కొత్త టాక్స్ రిజిమ్‌లో వారి పన్ను విధించదగిన ఆదాయం సున్నా అవుతుంది.

## టీసీఎస్, వియనై కీలక ఒప్పందం




టాటా గ్రూప్ సంస్థలైన టాటా స్టీల్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కీలక మైలురాయిలను సాధించాయి. టాటా స్టీల్ ట్యూబ్స్ విభాగం ఒక మిలియన్ టన్నుల ఉత్పత్తి, విక్రయాలను దాటి దేశంలో అత్యంత వైవిధ్యమైన ట్యూబ్స్ తయారీ సంస్థగా నిలిచింది.టాటా స్టీల్.ఒక మిలియన్ టన్నుల మైలురాయిటాటా స్టీల్ ట్యూబ్స్ విభాగం పెద్ద ఎత్తున నిర్మాణాలు, మెట్రోలు, విమానాశ్రయాలు, రైల్వేలతో సహా మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల నుండి గిడ్డంగుల వంటి పారిశ్రామిక కార్యకలాపాల వరకు విస్తృత అనువర్తనాలను కలిగి ఉంది. ఈ ఉత్పత్తులు వాహన, చమురు, గ్యాస్ రంగాలతో పాటు రూఫ్ షెడ్స్, గేట్ల వంటి రిటైల్ అవసరాలకు సేవలందిస్తాయి.టీసీఎస్ఎంటర్‌ప్రైజ్-గ్రేడ్ జనరేటివ్ ఏఐ కంపెనీలలో ఒకటిగా ఉన్న వియనై సిస్టమ్స్‌తో భాగస్వామ్యం ద్వారా, కస్టమర్లకు వియనై హిలా ప్లాట్‌ఫారమ్ ద్వారా డేటాతో సంభాషించే అవకాశాన్ని టీసీఎస్ కల్పిస్తోంది. ఈ ప్లాట్‌ఫారమ్ సహజ భాషా సంభాషణలను అధునాతన డేటా విశ్లేషణలతో కలపడం ద్వారా, ఫైనాన్స్, సరఫరా గొలుసు, విక్రయాల రంగాలలో నిర్ణయాధికారాలకు సాంకేతిక నైపుణ్యం అవసరం లేకుండానే తక్షణ సమాధానాలను అందిస్తుంది. టీసీఎస్ సీఈవో, ఎండీ, కృతివాసన్ మాట్లాడుతూ.. "డేటాను సహజంగా, సులభంగా అర్థమయ్యేలా మార్చడం ఈ ఒప్పందం ఉద్దేశం. వియనైతో మా భాగస్వామ్యం ఈ కలను సాకారం చేస్తుంది. సీఎక్స్ఓలు తమ డేటాతో, వేగవంతమైన సమాధానాలు పొందగలరు. జనరేటివ్ ఏఐ వినియోగం ద్వారా, సంక్లిష్టతను తగ్గించి, మానవ కేంద్రీకృత విధానంతో వృద్ధి సాధించగలం" అని అన్నారు.

## కెప్టెన్ సంజూ కోచ్ ద్రవిడ్ మధ్య విభేదాలున్నాయా



టీమిండియా మాజీ కోచ్, ప్రస్తుత ఐపీఎల్‌లో రాజస్తాన్ రాయల్స్ హెడ్ కోచ్ అయిన రాహుల్ ద్రవిడ్ ఆ జట్టు కెప్టెన్ సంజూ శాంసన్ మధ్య విభేదాలున్నాయా? ఇటీవల ఢిల్లీతో జరిగిన మ్యాచ్ సందర్భంగా ఆ విభేదాలు తారస్థాయికి చేరుకున్నాయా? అంటే అవుననే సమాధానమే వస్తోంది. అందుకు సంబంధించిన వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాలి గాయంతో బాధపడుతున్న ద్రవిడ్ వీల్ ఛైర్‌లో కూర్చుని రాజస్తాన్ రాయల్స్ టీమ్ మీటింగ్‌లకు, మ్యాచ్‌లకు, ప్రాక్టీస్ సెషన్‌కు హాజరవుతున్నాడు ఈ సీజన్‌లో తొలి సూపర్ ఓవర్ రాజస్తాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన సంగతి తెలిసిందే. ఈ సూపర్ ఓవర్లో రాజస్తాన్‌పై ఢిల్లీ గెలుపొందింది.

ఆ మ్యాచ్‌లో ఓపెనర్ అయిన సంజూ శాంసన్ పక్కటెముకల గాయంతో ఇబ్బంది పడి రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. మ్యాచ్ టై అయిన తర్వాత సూపర్ ఓవర్‌కు ముందు డగౌట్‌లో రాజస్తాన్ రాయల్స్ మీటింగ్ జరిగింది. ఆటగాళ్లకు కోచ్ ద్రవిడ్ పలు సూచనలు చేశాడు. తన దగ్గరకు రమ్మని సంజూను ద్రవిడ్ ఆహ్వానించినా అతడు పట్టించుకోలేదు. ఆ మీటింగ్‌కు దూరంగా ఆటూ ఇటూ తిరిగాడు.

## సమఉజ్జీల సమరం ఇరు జట్లలో కీలక ఆటగాళ్లు వీరే




ఐపీఎల్ మరో ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమవుతోంది. ఈ సీజన్‌లో దాదాపు ఒకేలా ప్రయాణం సాగిస్తున్న పంజాబ్ కింగ్స్ లెవెన్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు ఈ రోజు (ఏప్రిల్ 18) బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా తలపడబోతున్నాయి. ఇప్పటివరకు ఆరేసి మ్యాచ్‌లు ఆడి నాలుగేసి విజయాలు సాధించిన రెండు జట్లు ఈ రోజు అమీ తుమీ తేల్చుకోబోతున్నాయి. ఒక మ్యాచ్‌లో గెలవడం, తర్వాతి మ్యాచ్‌లో ఓడిపోవడం ఈ రెండు జట్లకు పరిపాటిగా మారింది.ఇరు జట్లు ఇప్పటి వరకు నాలుగేసి మ్యాచ్‌లు గెలిచినప్పటికీ రన్‌రేట్ కారణంగా పాయింట్ల పట్టికలో ఆర్సీబీ మూడో స్థానంలోనూ, పంజాబ్ నాలుగో స్థానంలోనూ ఉన్నాయి. కాగా, స్వంత మైదానం అయిన బెంగళూరులో ఆర్సీబీ ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఒక్క విజయం కూడా సాధించలేదు. మరి, ఈ రోజు స్వంత మైదానంలో ఆ సెంటిమెంట్‌కు చెక్ పెడుతుందేమో చూడాలి. మరోవైపు కోల్‌కతాతో గత మ్యాచ్‌లో కేవలం 111 పరుగుల లక్ష్యాన్ని కాపాడుకుని అద్భుత విజయం సాధించిన పంజాబ్ ఉత్సాహంగా ఉంది. చిన్నస్వామి స్టేడియం ఎప్పుడూ బ్యాటర్ల కంటే బౌలర్లకే మద్దతుగా ఉంటుంది.ఎప్పటిలాగానే బెంగళూరుకు విరాట్ కోహ్లీనే కచ్చితంగా బలం. కోహ్లీ తర్వాత ఫిల్ సాల్ట్, పడిక్కల్, రజత్ పటిదార్, టిమ్ డేవిడ్, లివింగ్‌స్టన్‌తో కూడిన బ్యాటింగ్ విభాగం బలంగా ఉంది. బ్యాటింగ్‌తో పోల్చుకుంటే బౌలింగ్ కాస్త బలహీనంగా కనబడుతోంది. మరోవైపు పంజాబ్ కూడా బౌలింగ్‌లోనే కాస్త బలహీనంగా ఉంది. శ్రేయస్ అయ్యర్, ప్రియాంశ్ ఆర్య, ప్రభ్‌సిమ్రన్ సింగ్, నేహల్ వధేరా వంటి బ్యాటర్లు సూపర్ ఫామ్‌లో కనబడుతున్నారు.

## సంజూ శాంసన్‌తో కొట్లాట.. తేల్చిపారేసిన ద్రవిడ్




ఐపీఎల్-2025లో ఆటతో పాటు ఇతర విష యాలూ చర్చనీయాంశంగా మారుతున్నాయి. ప్లేయింగ్ ఎలెవన్స్ దగ్గర నుంచి కెప్టెన్స్ డెసిషన్స్ వరకు చాలా విషయాల గురించి సోషల్ మీడియాలో ఏదో ఒక రచ్చ జరుగు తూనే ఉంది. ఈ క్రమంలోనే రాజస్థాన్ రాయల్స్ కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ సంజూ శాంసన్‌ల మధ్య విభేదాలు తలెత్తినట్లు నెట్టింట పుకార్లు షికారు చేస్తున్నాయి. సూపర్ ఓవర్ రిజల్టే దీనికి మెయిన్ రీజన్ అని తెలుస్తోంది. రాజస్థాన్-ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో డీసీ నెగ్గింది. అయితే ద్రవిడ్-సంజూ విభేదాలు ఢిల్లీకి ప్లస్ అయ్యాయని.. వాళ్లిద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా పరిస్థితి ఉందని రూమర్స్ వస్తున్నాయి. ఎట్టకేలకు దీనిపై ద్రవిడ్ క్లారిటీ ఇచ్చాడు. ఇంతకీ అతడేం అన్నాడంటే..సంజూకు చెప్పాకే..ఇలాంటి వార్తలు అసలు ఎవరు పుట్టిస్తున్నారో, ఎందుకు ప్రచారం చేస్తున్నారో తనకు అర్థం కావడం లేదన్నాడు ద్రవిడ్. సంజూ శాంసన్‌తో తనకు మంచి సంబంధాలు ఉన్నాయని, తమ మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని స్పష్టం చేశాడు రాజస్థాన్ కోచ్. టీమ్ తీసుకునే ప్రతి చర్చ, నిర్ణయంలోనూ సంజూ పాత్ర ఉంటుందని కుండబద్దలు కొట్టాడు ద్రవిడ్. గెలిచినప్పుడు ఎవరూ ఏదీ పట్టించుకోరని, అదే ఓడితే మాత్రం ప్రతిదాన్ని భూతద్దంలో పెట్టి చూస్తారంటూ విమర్శకులకు చురకలు అంటించాడు. ఇలాంటి నిరాధార వార్తల్ని పట్టించుకోకపోవద్దన్నాడు ద్రవిడ్. కాగా, డీసీతో మ్యాచ్‌లో సూపర్ ఓవర్ టైమ్‌లో డగౌట్‌కు దూరంగా ఉన్నాడు సంజూ.

# నిన్ను కొన్న దగ్గర నుంచే జట్టుకు దరిద్రం తగులుకుంది..




అంతన్నారు..ఇంతన్నారు.. ముంత మామిడి క్రింద పండన్నారు.. ఈ సమేత సన్ రైజర్స్ హైదరాబాద్ టీంకు అచ్చి గుద్దినట్టు సరిపోతుంది. టోర్నీకి ముందు సన్ రైజర్స్ ఎన్ని గొప్పలు చెప్పారంటే.. ఇక కప్ తీ న ం కో వ డ వే ం తరువాయి అన్నట్టుగా మాట్లాడారు. కాటేరమ్మ కొ డ ం క ు ల ం ట ా అభిమానులు కూడా తెగ హంగామా సృష్టించారు. గ్రౌండ్‌లో దిగితే కానీ మనోళ్ల ఆట బయటపడలేదు. పేరు గొప్ప ఊరు దిబ్బ అ న్న ట ్ట ు గా మారిపోయింది ఆ జట్టు పరిస్థితి. ఈ సీజన్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ టీంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. గతానికి భిన్నంగా చాలామంది అభిమానులు సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు మద్దతుగా నిలుస్తున్నారు. క్రికెట్ అభిమానులు సైతం ఈ ఏడాది జరిగే ఐపీఎల్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ కప్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు.అందరి అంచనాలకు తగ్గట్టుగానే సీజన్ తొలి మ్యాచ్‌ను ఘనంగా ప్రారంభిం చింది.తొలి మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించి తొలి మ్యాచ్‌తోనే బోణీ కొట్టింది. ఆడిన తొలి మ్యాచ్‌లోనే ఐపీఎల్‌లో రెండో అత్యధిక స్కోర్‌ను నమోదు చేసింది. అయితే ఇదే జోరును సన్ రైజర్స్ హైదరాబాద్ కొనసాగిం చలేకపోయింది. వరుస మ్యాచ్‌ల్లో ఓడిపోయింది.పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లో హైయెస్ట్ స్కోర్‌ను ఛేజింగ్ చేసి ప్లే ఆఫ్ రేసులో నిలిచింది. అయితే ముంబైతో జరిగిన మ్యాచ్‌లో ఓడిపోయి, ప్లే ఆఫ్ రేసు నుంచి తప్పుకుంది. ఈ సీజన్‌లో సన్ రైజర్స్ కథ దాదాపు ముగిసినట్టే. ఏదో అద్భుతం జరిగితే తప్ప, సన్ రైజర్స్ ప్లే ఆఫ్‌కు చేరడం కష్టమే. అసలు ఈ సీజన్ టీం సెలక్షన్ బాలేదని అభిమానులు మండిపడుతున్నారు.అభిషేక్ శర్మ, హెడ్, ఉన్నారు.

# గుడ్ బై చెప్పిన పాట్ కమ్మిన్స్ భార్య

ఐపీఎల్ 2025లో తన పరాజయాల ప్రస్థానాన్ని సన్‌రైజర్స్ హైదరాబాద్ కొనసాగిస్తూనే వస్తోంది. ముంబై ఇండియన్స్‌పై మరో ఓటమిని చవి చూసింది. మున్ముందు కఠిన సవాళ్లను ఎదుర్కోనున్న పరిస్థితుల్లో ప్లే ఆఫ్స్ చేరడానికి తలకిందులుగా తపస్సు చేయక తప్పని పరిస్థితిలో పడింది.వాంఖడే స్టేడియంలో గురువారం రాత్రి తొలుత బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. తన స్థాయికి తగ్గ ఆటతీరును ప్రదర్శించలేక పోయింది. నిర్ణీత 20 ఓవర్లల్లో అయిదు వికెట్ల నష్టానికి 162 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ- 40, ట్రావిస్ హెడ్- 28 పరుగులతో తొలి వికెట్ భాగస్వామ్యానికి 59 పరుగులను అందించినప్పటికీ- దాన్ని భారీ స్కోర్‌గా మలచుకోలేకపోయింది.ఇషాన్ కిషన్ మరోసారి చేతులెత్తేశాడు. రెండు పరుగులకే పరిమితం అయ్యాడు. నితీష్ కుమార్ రెడ్డి- 19, హెన్రిచ్ క్లాసెన్- 37, అనికేత్ వర్మ- 18, పాట్ కమ్మిన్స్- 8 పరుగులు చేశారు. బ్యాటర్లు క్రీజ్‌లో నిలదొక్కుకున్నప్పటికీ- భారీ ఇన్నింగ్, దానికి తగ్గ




భాగస్వామ్యాన్ని అందించడంలో విఫలం అయ్యారు.ముంబై ఇండియన్స్ కట్టుదిట్టంగా బంతులు సంధించారు. తొలి వికెట్ భాగస్వామ్యానికి 59 పరుగులు జమ అయినప్పటికీ దాన్ని ఆరెంజ్ ఆర్మీ భారీ స్కోర్‌గా మలచుకోలేకపోవడానికి అదే ప్రధాన కారణం. వాంఖడే స్టేడియం స్లోయర్ కావడం వారికి కలిసొచ్చింది. తరచూ బౌలింగ్ పేస్ మార్చారు ముంబై బౌలర్లు. సమయానుకూలంగా బౌలింగ్ చేశారు. దూకుడుగా ఆడటానికి ఏ మాత్రం అవకాశం ఇవ్వలేదు.దీపక్ చాహర్ వేసిన 18వ ఓవర్, హార్దిక్ పాండ్యా బౌలింగ్ చేసిన 20వ ఓవర్‌లో మాత్రమే సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లు భారీగా పరుగులు పిండుకోగలిగారంతే. ఈ రెండు ఓవర్లే జట్టు స్కోర్‌ను 160ని దాటించగలిగాయి. దీపక్ చాహర్ బౌలింగ్‌లో 21, పాండ్యా బౌలింగ్‌లో 22 పరుగులు రాబట్టుకున్నారు.ఒకరకంగా చెప్పాలంటే ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఒంటరిపోరాటం చేశాడు కేప్టెన్ పాట్ కమ్మిన్స్. వన్ మ్యాన్ షో కనిపించిందిక్కడ. అటు బ్యాటర్‌గా, ఇటు బౌలర్‌గా సత్తా చాటాడు. ఫీల్డింగ్‌లోనూ మెరుపులు మెరిపించాడు. పరుగుల ప్రవాహాన్ని అడ్డుకోవడానికి శక్తివంచన లేకుండా కృషి చేశాడు.తోటి బౌలర్లు ఘోరంగా విఫలమౌతోండగా.. పాట్ కమ్మిన్స్ మాత్రం వికెట్లను తీస్తూ వచ్చాడు. తన నాలుగు ఓవర్ల కోటాలో 26 పరుగులు మాత్రమే ఇచ్చి మూడు వికెట్లు నేల కూల్చాడు.

# సన్‌రైజర్స్ ఘోర పరాజయానికి మూడు కారణాలు




ఐపీఎల్ 2025లో తన పరాజయాల ప్రస్థానాన్ని సన్‌రైజర్స్ హైదరాబాద్ కొనసాగిస్తూనే వస్తోంది. ముంబై ఇండియన్స్‌పై మరో ఓటమిని చవి చూసింది. మున్ముందు కఠిన సవాళ్లను ఎదుర్కోనున్న పరిస్థితుల్లో ప్లే ఆఫ్స్ చేరడానికి తలకిందులుగా తపస్సు చేయక తప్పని పరిస్థితిలో పడింది.అన్నింట్లో విఫలం..వాంఖడే స్టేడియంలో గురువారం రాత్రి తొలుత బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. తన స్థాయికి తగ్గ ఆటతీరును ప్రదర్శించలేక పోయింది. నిర్ణీత 20 ఓవర్లల్లో అయిదు వికెట్ల నష్టానికి 162 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ- 40, ట్రావిస్ హెడ్- 28 పరుగులతో తొలి వికెట్ భాగస్వామ్యానికి 59 పరుగులను అందించినప్పటికీ- దాన్ని భారీ స్కోర్‌గా మలచుకోలేకపోయింది.ఇషాన్ కిషన్ మరోసారి చేతులెత్తేశాడు. రెండు పరుగులకే పరిమితం అయ్యాడు. నితీష్ కుమార్ రెడ్డి- 19, హెన్రిచ్ క్లాసెన్- 37, అనికేత్ వర్మ- 18, పాట్ కమ్మిన్స్- 8 పరుగులు చేశారు. బ్యాటర్లు క్రీజ్‌లో నిలదొక్కుకున్నప్పటికీ- భారీ ఇన్నింగ్, దానికి తగ్గ భాగస్వామ్యాన్ని అందించడంలో విఫలం అయ్యారు. పరాజయానికి అదే తొలి మెట్టు అయింది.

బౌలర్ల తడాఖా..ముంబై ఇండియన్స్ కట్టుదిట్టంగా బంతులు సంధించారు. తొలి వికెట్ భాగస్వామ్యానికి 59 పరుగులు జమ అయినప్పటికీ దాన్ని ఆరెంజ్ ఆర్మీ భారీ స్కోర్‌గా మలచుకోలేకపోవడానికి అదే ప్రధాన కారణం. వాంఖడే స్టేడియం స్లోయర్ కావడం వారికి కలిసొచ్చింది. తరచూ బౌలింగ్ పేస్ మార్చారు ముంబై బౌలర్లు. సమయానుకూలంగా బౌలింగ్ చేశారు. యార్కర్లను ప్రయోగించారు. దూకుడుగా ఆడటానికి ఏ మాత్రం అవకాశం ఇవ్వలేదు.దీపక్ చాహర్ వేసిన 18వ ఓవర్, హార్దిక్ పాండ్యా బౌలింగ్ చేసిన 20వ ఓవర్‌లో మాత్రమే సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లు భారీగా పరుగులు పిండుకోగలిగారంతే. ఈ రెండు ఓవర్లే జట్టు స్కోర్‌ను 160ని దాటించగలిగాయి. దీపక్ చాహర్ బౌలింగ్‌లో 21, పాండ్యా బౌలింగ్‌లో 22 పరుగులు రాబట్టుకున్నారు.

బౌలర్ల ఫ్లాప్ షో..టీ20 స్పెషలిస్ట్ బౌలర్ల ఫ్లాఫ్ షో.. మ్యాచ్ పరాజయానికి మరో కారణమైంది. మహ్మద్ షమీ వికెట్ లెస్‌గా మిగిలాడు. మూడు ఓవర్లల్లో 28 పరుగులు ఇచ్చుకున్నాడు. ఇషాన్ మలింగ- 2, పాట్ కమ్మిన్స్- 3 వికెట్లు పడగొట్టినా పొదుపుగా బౌలింగ్ చేయలేకపోయారు. జీషన్ అన్సారీ, హర్షల్ పటేల్ పరిస్థితీ ఇంతే.ఒత్తిడి తేవడంలో విఫలం..ముంబై ఇండియన్స్ బ్యాటర్లపై ఒత్తిడి తేవడంలో బౌలర్లు విఫలం అయ్యారు. తామే స్వయంగా తీవ్ర ఒత్తిళ్లను ఎదుర్కొన్నారు. 32 పరుగుల వద్ద తొలి వికెట్‌ను కోల్పోయిన ముంబై ఇండియన్స్‌ను కట్టడి చేయలేకపోయారు. ఆ జట్టు బౌలర్లు తమను ఏరకంగా అదుపు చేయగలిగారో.. దాన్ని సన్‌రైజర్లు బౌలర్లు కొనసాగించలేకపోయారు. బౌలర్ల నుంచి ఎలాంటి ప్రెజర్ లేకపోవడం వల్ల స్వేచ్ఛగా బ్యాటింగ్ చేశారు.

# బాధితుల జాబితాలో ధోనీ, దీపికా పదుకొనే




స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు రిస్క్‌తో కూడిన వ్యవహారమని చాలా మంది అంటుంటారు. అయితే, జాగ్రత్తగా కంపెనీ గురించి అధ్యయనం చేసి బ్యాలెన్స్ షీట్స్, పీఈ లెవెల్స్ చెక్ చేసి స్టాక్స్ ఎంచుకోవాలని చెబుతుంటారు. అయితే, చిన్నా చితకా రిటైల్ ఇన్వెస్టర్లకు పెద్దగా అవగాహనా లేకపోయినా కోట్లలో పెట్టుబడులు పెట్టే బడా పెట్టుబడిదార్లకు మాత్రం ఒక టీం దీని మీద అధ్యయనం చేసి మరీ పెట్టుబడులు పెట్టిస్తుంది. అయితే, వాళ్లు కూడా కొన్ని సందర్భాల్లో బురిడీ కొట్టేస్తుంటారు. తాజాగా ఇలాంటి సందర్భమే వచ్చింది. అదీ.. ఎందరికో అభిమానపాత్రుడైన క్రికెట్ దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనీకి.. క్రికెటర్ ధోనీ ఒక్కడే కాదు, బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొనే కూడా ఈ బాధిత జాబితాలో ఉంది. అసలు ఏంటి ఈ షేర్ మార్కెట్ వ్యవహారం అనేది చూద్దాం.

దేశంలో లీడింగ్ క్యాబ్ సర్వీస్ ప్రొవైడర్స్ అయిన ఉబర్, ఓలా సంస్థలకు సవాలుగా 2018 లో బెంగళూరు కేంద్రంగా ఏర్పాటైంది బ్లూస్మార్ట్ అనే కంపెనీ. ఈ సంస్థ కో ఫౌండర్ జెన్సోల్ ఇంజనీరింగ్ వ్యవస్థాపకుడు అన్మోల్ జగ్గీ. ఈ సంస్థ పెట్టుబడిదారుల నుండి రూ.4,100 కోట్లకు పైగా సేకరించింది. అయితే ఇప్పుడు అనిశ్చిత భవిష్యత్తు వైపు చూస్తోంది. ఈ కంపెనీలో పెట్టుబడి పెట్టిన ప్రముఖ పెట్టుబడిదారుల జాబితాలో మహేంద్ర సింగ్ ధోని, దీపికా పదుకొనే, సంజీవ్ బజాజ్ ఇంకా అష్నీర్ గ్రోవర్ తదితరులున్నారు.బాలీవుడ్ నటి దీపికా పదుకొనే ఈ సంస్థ తొలి పెట్టుబడిదారులలో ఒకరు. 2019లో మిలియన్ల పెట్టుబడి పెట్టడానికి ఏంజెల్ ఫండింగ్ రౌండ్‌లో దీపిక కుటుంబ కార్యాలయం పాల్గొంది. 2019లో అదే రౌండ్‌లో, బజాజ్ క్యాపిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సంజీవ్ బజాజ్, ఏంజెల్ నెట్‌వాక్, రజత్ గుప్తాతో కలిసి మిలియన్ల పెట్టుబడితో స్టార్టప్‌కు మద్దతు ఇచ్చారు. ఇక, గతేడాది కంపెనీ ప్రీ-సిరీస్ ఫండింగ్‌లో మిలియన్లను సేకరించింది. ఇందులో క్రికెటర్ మహేంద్ర సింగ్ ధోని కుటుంబ కార్యాలయం పెట్టుబడులు పెట్టింది. అటు, భారత్‌పే సహ వ్యవస్థాపకుడు అష్నీర్ గ్రోవర్ కూడా పెట్టుబడులు పెట్టిన వారిలో ఉన్నారు.ఇలా ఉంటే, "బ్లూస్మార్ట్ యాప్‌లో బుకింగ్‌లను తాత్కాలికంగా మూసివేయాలని మేము నిర్ణయించుకున్నాము" అని బ్లూస్మార్ట్ కంపెనీ ఏప్రిల్ 17న కస్టమర్లకు పంపిన ఇమెయిల్‌లో తెలిపింది. అయితే, ఈ మెయిల్.. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) రెండు రోజుల వచ్చింది.

# తక్కువ ధరకే పోర్టబుల్ ఏసీ ఎక్కడికైనా తీసుకెళ్లొచ్చు



వేసవి కాలం వచ్చేసింది. భానుడి భగ భగలకు.. ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అయిపోతున్నారు జనాలు. అధిక ఉష్ణోగ్రతల నుంచి ఉపశమనం పొందడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఫ్యాన్స్, కూలర్స్, ఏసీలను వినియోగిస్తున్నారు. ప్రస్తుత కాలంలో చాలా మంది ఏసీలను వినియోగిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉండటంతో.. ప్రజలు ముందుగానే అలర్ట్ అవుతున్నారు. ఏసీలు కొనేందుకు సిద్ధమైపోతున్నారు. అయితే, సొంత ఇళ్లు ఉన్నవారికి ఏసీ ఇన్‌స్టాలేషన్ పెద్దగా ఇబ్బంది కలిగించదు. కానీ, అద్దె ఇళ్లలో ఉండేవారు ఏసీ కొనుగోలు చేయాలంటే కాస్త ఇబ్బంది పడుతుంటారు. ఎందుకంటే.. ఇన్‌స్టాలేషన్ ఇబ్బందిగా పరిణవిస్తుంది. అందుకే.. కూలర్స్, పోర్టబుల్ ఏసీ కొనుగోలు చేయాలని ఆలోచిస్తుంటారు. సాధారణంగా ఏసీల్లో విండో ఏసీ, స్ప్లిట్ ఏసీ అని ఉంటాయి. అద్దె ఇళ్లలో వీటిని అమర్చుకోవడానికి అవ కాశం ఉండదు. ఎందుకంటే.. ఈ ఏసీలను ఇన్‌స్టాల్ చేయా లంటే గోడలకు రంధ్రాలు చేయాల్సి ఉంటుంది. ఇందుకు ఇంటి ఓనర్లు అంగీకరించరు. అందుకే ఇలాంటి పరిస్థితుల్లో పోర్టబుల్ ఏసీలు బెస్ట్ ఆప్షన్ అని చెప్పుకోవచ్చు. వీటి ఇన్‌స్టాలేషన్ కూడా చాలా ఈజీ.పోర్టబుల్ ఏసీలను గదిలో ఎక్కడైనా ఏర్పాటు చేయగల కాంపాక్ట్, మొబైల్ కూలింగ్ ఎక్విప్‌మెంట్.

# ఒకప్పుడు ఫేమస్ హీరోయిన్.. ఇప్పుడు బట్టలు అమ్ముకుంటుంది



బండ్లు ఓడలు,ఓడలు బండ్లు అవుతాయనే సామెత మనం తరచూ వింటాం. ఈ సామెత సినిమా ఇండస్ట్రీకి చెందిన వారికి సరిగ్గా సరిపోతుంది. సినిమా వాళ్ల జీవితాలు పైకి అద్దాల మేడల్లాగా బాగా కనిపిస్తాయి. కానీ వారి జీవితాల్లోకి తొంగి చూస్తే అనేక బాధలు దర్శనం ఇస్తుంటాయి. సరిగ్గా ఇలాంటి ఘటనే ఒకటి వెలుగులోకి వచ్చింది.ఓ వెలుగు వెలిగిన నటి, ఇప్పుడు బట్టలు అమ్మకుంటుంది. ఆమె మరెవరో కాదు..చారు అసోస. తెలుగు ప్రేక్షకులకు ఈ భామ పెద్దగా తెలియకపోవచ్చు కానీ, బాలీవుడ్ జనాలకు ఈ భామ సుపరిచితురాలే. చారు అసోపా 2009లో "అగ్లే జనమ్ మోహే బిటియా హి కిజో" సీరియల్‌తో తన టెలివిజన్ కెరీర్‌ను ప్రారంభించారు.
ఆమె అనేక ప్రసిద్ధ సీరియల్స్‌లో నటించారు, వాటిలో "యే రిష్తా క్యా కెహ్లాతా హై", "బడే అచ్చే లగతే హైన్", "బాల్ వీర్", "మేరే ఆంగ్నే మేయిన్" మరియు "జీజీ మా" ముఖ్యమైనవి.ఆమె 2011లో "ఇంపేషెంట్ వివేక్" అనే సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత "కాల్ ఫర్ ఫన్" (2017) మరియు "జోగ్రీ" (2023) వంటి సినిమాల్లో కూడా నటించారు. చారు అపోస వైవాహిక జీవితం కూడా ఆమెను వార్తల్లో నిలిచేలా చూసింది.చారు అసోపాకు రెండుసార్లు వివాహం జరిగింది మరియు రెండుసార్లూ విడాకులు తీసుకున్నారు.ఆమె మొదటి వివాహం 2007లో సోమ్‌వీర్ పుజారితో జరిగింది. అయితే, వారిద్దరి మధ్య పొరపొచ్చలు రావడంతో 2016లో విడాకులు తీసుకున్నారు.ఆ తర్వాత, చారు అసోపా 2019లో నటి సుస్మితా సేన్ తమ్ముడు రాజీవ్ సేన్‌ను వివాహం చేసుకున్నారు. వీరికి 2021లో జియానా సేన్ అనే కుమార్తె జన్మించింది. అయితే, వీరి బంధం కూడా ఎక్కువ కాలం నిలవలేదు. అనేక మనస్పర్థాల తర్వాత, 2023లో చారు మరియు రాజీవ్ సేన్ పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకున్నారు. చారు అసోపా ప్రస్తుతం తన కుమార్తె జియానాతో కలిసి ఒంటరిగా ఉంటున్నారు. ప్రస్తుతం రాజస్థాన్‌లోని బికనీర్ లో చారు అపోస తన బట్టల వ్యాపారం చేస్తుంది. ఆన్ లైన్ ద్వారా బట్టలు అమ్ముతున్న వీడియోలు ప్రస్తుతం అవుతున్నాయి.

# అనసూయ జిమ్ వీడియో ..ఆ పార్ట్ చూపిస్తూ రచ్చ



ఇటీవల కాలంలో సెలబ్రిటీలు సోషల్ మీడియాను ఓ సాధనంగా వాడుతున్నారనే విషయం అందరికి తెలిసిందే. సోషల్ మీడియా ద్వారా అభిమానులకు ఈజీగా రీచ్ కావొచ్చనే అభిప్రాయం చాలామంది సెలబ్రిటీలలో నెలకొంది. అయితే కొంతమంది సెలబ్రిటీలు ఈ సోషల్ మీడియా ద్వారా తమ టాలెంట్‌ను బయటపెడుతున్నారు. ఇలా సోషల్ మీడియా ద్వారా పాపులర్ అయిన వారిలో యాంకర్ అనసూయ కూడా ఒకరు. న్యూస్ రీడర్‌గా కెరీర్ మొదలు పెట్టిన అనసూయ తర్వాత యాంకర్‌గా , హీరోయిన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఇలా పలు విభిన్న పాత్రల్లో కనిపిస్తూ మెప్పిస్తోంది.అనుసూయకు జబర్దస్త్ మంచి క్రేజ్‌ను సంపాదించి పెట్టింది. ఆమె కోసమే కొందరు దర్శకులు కథలు రాస్తున్నారంటే..అనసూయ ప్రభావం ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అందం , అభినయం రెండూ ఉన్న అనసూయకు వివాదాలు కూడా కొత్తేం కాదు. బహిరంగంగానే ముద్దులు, హగ్గులు, బికినీలతో రచ్చ చేస్తూ..ట్రోలింగ్ బారిన పడుతున్నారామె. ఇక హీరో విజయ్ దేవరకొండతో వివాదం గురించి అందరికి తెలిసిందే. తనని విమర్శించిన వారికి అదే రీతిలో ధీటుగా సమాధానం కౌంటరిస్తుంటుంది ఈ హ్యాట్ బ్యూటీ. అనసూయ ఏం చేసిన కూడా సంచలనమే అన్నట్టుగా ఉంటోంది.40 ఏళ్ల వయస్సులో కూడా సూపర్ హాట్‌గా కనిపిస్తూ అభిమానులను అలరిస్తుంది. గ్లామర్‌గా కనిపించడానికి అనసూయ తెగ కష్టపడుతుంటుంది. ఫిజిక్ మెయిన్‌టైన్ చేసే విషయంలో ఆమె చూపించే శ్రద్ధకు ఎవరైనా ఫిదా అవాల్సిందే. ఇక సోషల్ మీడియాలో అనసూయ చేసే రచ్చ అంతా ఇంతా కాదు. తాజాగా అనసూయ తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియోను షేర్ చేసింది.ఎక్స్‌సైజ్ చేస్తోన్న వీడియోను తన అధికారిక సోషల్ మీడియాలో షేర్ చేసింది.ఈ వీడియోలో వర్కవుట్ చేస్తూ అనసూయ చెమటలు కక్కిస్తుంది. చాలా కష్టసాధ్యమైన కసరత్తులు చేస్తూ కనిపించింది. కష్టంగా ఉన్నప్పటికీ కూడా అనసూయ తన ఎక్స్‌సైజ్‌లను కొనసాగించింది. నాజుకుగా కనిపించడానికి జిమ్‌లో అనసూయ పడుతున్న కష్టాలను చూసిన నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అనసూయ జిమ్ వీడియో నెట్టింట వైరల్‌గా మారాయి.

## తల్లి కాబోతున్న రామ్ చరణ్ హీరోయిన్.. ప్రెగ్నెన్సీ ఫొటోలు వైరల్



బాలీవుడ్ నటి కియారా అద్వానీ భరత్ అనే నేను చిత్రంతో టాలీవుడ్ లో జర్నీ ప్రారంభించింది. ఇక కియారా అద్వానీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. తొలి సినిమాతోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందీ బ్యూటీ. తన అందం, నటనతో ప్రేక్షకుల మనసులు దోచుకుంది ఈ భామ. దీంతో కియారాకు వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. అలా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. రామ్ చరణ్ తో వినయ విధేయ రామ చిత్రంలో మెరిచింది ఈ బ్యూటీ.రీసెంట్ గా ఈ ముద్దుగుమ్మ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సరసన గేమ్ ఛేంజర్ సినిమాలో నటించింది. ఈ చిత్రాన్ని సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ తెరకెక్కించిన విషయం తెలిసిందే. సంక్రాంతి కానుకగా జనవరి 10న రిలీజ్ అయి డిజాస్టర్‌గా నిలిచింది ఈ మూవీ. ప్రస్తుతం ఈ బ్యూటీ బాలీవుడ్ లో ఒకటి రెండు సినిమాలతో బిజీగా ఉన్నట్లు సమాచారం. బాలీవుడ్ లో కబీర్ సింగ్ సినిమాతో పెద్ద హిట్ కొట్టింది కియారా. ఆ సినిమాలో ఆమె పాత్రకు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ లభించింది.అయితే తాజాగా కియారా అద్వానీ బేబీ బంప్ తో కనిపించింది. ఈ వీడియో నెట్టింట తెగ చక్కర్లు కొడుతోంది. ఈ వీడియో చూసిన నెటిజన్లు ఈ జంటపై కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఇటీవలే తాను ప్రెగ్నెంట్ విషయం తెలిసిందే.

## బాలయ్య కాకుండా మరొకరైతే ఆ డైరెక్టర్ ఇండస్ట్రీలోనే ఉండేవాడు కాదు



యువ దర్శకుడు ప్రశాంత్ వర్మ ప్రస్తుతం తెలుగు సినీ పరిశ్రమలో చర్చనీయాంశంగా మారాడు. హనుమాన్ సినిమా ఊహించ నిరీతిలో ఘనవిజయాన్ని సాధించ డంతో ఎవరి మాటను ఇతను వినే పరిస్థితిలో కనపడటం లేదంటున్నారు. బాలయ్య తనయుడు మోక్షజ్ఞను పరిచయం చేసే బృహత్తరమైన బాధ్యతను అప్పగించినప్పటికీ చివరి నిముషంలో ప్రభాస్ సినిమా చేస్తాను అని హామీ ఇవ్వడంతో కప్పగంతులు వేశాడు. దీంతో మోక్షజ్ఞ సినిమా ఆగిపోయింది. నేను చేయను.. నా అసిస్టెంట్ ను పెట్టి చేపిస్తాను అని ప్రశాంత్ వర్మ చెప్పడంతో బాలయ్య గట్టిగా లాగిపెట్టి రెండిచ్చాడని తెలుస్తోంది. అయినప్పటికీ ఆ దర్శకుడి బుద్ధి మాత్రం ఇంతవరకు మారలేదంటున్నారు.ప్రభాస్ చేయాల్సిన సినిమాలు చాలా ఉన్నాయిహనుమాన్ సినిమాకు సీక్వెల్ గా జైహనుమాన్ చేస్తున్నాడు. దీనితర్వాత ప్రభాస్ తో సినిమా ఉంటుందని గతంలో వార్తలు వచ్చాయి. అయితే ప్రభాస్ రాజాసాబ్, ఫౌజీ, స్పిరిట్, కల్కి2, సలార్2 సినిమాలు వరుసగా చేస్తు న్నాడు. దీంతో చాలా బిజీగా ఉండటంతో ప్రశాంత్ కష్టమవుతోంది.

## బాలీవుడ్ లో టాప్ స్టార్ డమ్ తో దూసుకుపోతున్న ఐదుగురు హీరోయిన్లు



దీపికా పదుకొనే భారతీయ సినిమాలో అత్యంత నమ్మకమైన మరియు ప్రభావవంతమైన స్టార్‌లలో ఒకరిగా స్థిరపడింది. కల్కి 2898 జవాన్, పఠాన్ వంటి వరుస ?1000 కోట్ల బ్లాక్‌బస్టర్‌లతో, ఆమె ప్రేక్షకులను ఆకర్షించే స్థిరమైన సామర్థ్యాన్ని ప్రదర్శించింది.ఆలియా భట్ బాలీవుడ్‌లో అత్యంత బహుముఖ మరియు బలవంతపు నటిగా ప్రకాశిస్తూనే ఉంది. గంగూబాయి కతియావాడిలో ఆమె నటనకు విమర్శకులు మరియు అభిమానులు ప్రశంసలు కురిపించారు.శ్రద్ధా కపూర్ మళ్ళీ ఒక శక్తిగా ఉద్భవించింది, మనోజ్ఞతను అద్భుతంగా మిళితం చేసింది. స్త్రీ ఫ్రాంచైజీ మరియు తు ఝూటీ మై? మక్కార్‌లో ఆమె నటన వారి ఉత్సాహం మరియు భావోద్వేగ లోతుకు ప్రసిద్ధి చెందింది.యామి గౌతమ్ ప్రభా వవం తమైన పాత్రలతో ఒక పవర్‌హౌస్ పెర్ఫార్మర్‌గా తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఆర్టికల్ 370, ఎ థర్స్‌డే మరియు ధూమ్ ప్రదర్శించింది.

## రవితేజ మేనల్లుడు హీరోగా నటించిన

'మాస్ మహారాజ్'రవితేజ మేనల్లుడు అవినాశ్ వర్మ హీరోగా తెరకెక్కిన మూవీ 'జగమెరిగిన సత్యం'. తిరుపతి పాలె దర్శకత్వంలో తెరకెక్కిన 'జగమెరిగిన సత్యం' మూవీకి సురేష్ బొబ్బిలి సంగీతం అందించాడు. ఎమోషనల్ రూరల్ డ్రామాగా తెరకెక్కిన 'జగమెరిగిన సత్యం' మూవీ, ఏప్రిల్ 18న థియేటర్లలోకి వచ్చింది. ట్రైలర్‌తో సినిమాలో విషయం ఉందని అర్థమైంది. మరి రవితేజ మేనల్లుడు అవినాశ్ ఎంట్రీ మూవీ 'జగమెరిగిన సత్యం' ఎలా ఉందో ఈ సమీక్ష ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.కథ:తెలంగాణలోని ఓ చిన్న ఊరులో సత్యం అనే యువకుడు జీవిస్తున్న జీవితం ఆధారంగా కథ సాగుతుంది. అతని జీవితం సాదాసీదాగా కనిపించినా, ఆ లోతుల్లో ఆత్మవిశ్వాసం, ప్రేమ, బాధ, త్యాగం మిళితమై ఉంటాయి. సత్యం కథ కేవలం ఒక వ్యక్తి గాథ కాదు... అది ఒక ఊరి జీవితం, ఒక భూమి మనసు.సత్యం చుట్టూ నడిచే పాత్రలన్నీ మనం ఎక్కడో ఓ మూల చూసినట్టే ఉంటాయి. చిన్న చినమ్మతో అతని బంధం, గ్రామంలోని రాజకీయాలు, మనిషి విలువలపై వచ్చిన సవాళ్లు – ఇవన్నీ కథలో బలంగా రూపుదిద్దుకున్నాయి.ఇక్కడ కథ మరింత ఎమోషనల్ మలుపు తీసుకుంటుంది. సత్యం జీవితంలో వచ్చిన తిరుగుబాటు, తాను నిలిచిన విలువలు, చివరికి ఊరిని ఒక కొత్త దిశలో తీసుకెళ్లే అతని కృషి అద్భుతంగా తెరకెక్కిం చారు.క్లైమాక్స్ :క్లైమాక్స్‌లో వచ్చే ఎమోషనల్ హైపాయింట్ సినిమాకు హృదయం



లాంటి భాగం. సత్యం ఏడిచినప్పుడు థియేటర్‌లో ప్రతి ఒక్కరు మనసులోనైనా ఏడుస్తారు. అంతటి బలమైన భావోద్వేగంతో కథ ముగుస్తుంది. సినిమా చూస్తున్న ప్రేక్షకుడు చివరికి థియేటర్ బయటకు వస్తున్నప్పుడు రెండు కన్నీటి చుక్కలతోనే వెళతాడు.విశ్లేషణ:"జగమెరిగిన సత్యం" సినిమా ఓ జీవన చిత్రణ.
ఇందులో గ్లామర్ ఉండకపోవచ్చు, కానీ నిజాయితీ మాత్రం వెన్నుదన్నుగా ఉంది. కథ, పాత్రలు, నటన, సినిమాటోగ్రఫీ అన్నీ సహజత్వంతో నిండిపోయి ఉంటాయి. సినిమాలో ప్రతి ఒక్కరిలో మన ఊరి మనిషిని చూస్తాం.


## "అర్జున్ సన్నాఫ్ వైజయంతి" రివ్యూ బొమ్మ బ్లాక్ బ్లాస్టర్

కళ్యాణ్ రామ్ హీరోగా, విజయశాంతి కీలక పాత్రలో నటించిన తాజా చిత్రం వైజయంతి. ఈ సినిమాను గతంలో ఒక సినిమా డైరెక్ట్ చేసిన ప్రదీప్ చిలుకూరి డైరెక్ట్ చేయగా, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌తో పాటు సునీల్ బలుసు, అశోక్ వర్ధన్ ముప్ప సంయుక్తంగా నిర్మించారు. సాయి మంజరేకర్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రం ప్రమోషన్స్‌తో ప్రేక్షకులలో ఆసక్తి ఏర్పడింది. దానికి తోడు, విజయశాంతి, కళ్యాణ్ రామ్ ఎమోషనల్ బాండింగ్ ఆన్-స్క్రీన్‌తో పాటు ఆఫ్-స్క్రీన్ కూడా హైలైట్ అయింది. మరి ఈ సినిమా ఎలా ఉంది, ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంది అనేది ఇప్పుడు మనం రివ్యూలో చూద్దాం.అర్జున్ సన్నాఫ్ వైజయంతి కథ: అర్జున్ (కళ్యాణ్ రామ్) విశాఖపట్నంలో ఒక గ్యాంగ్‌స్టర్. మాజీ ఐపీఎస్ అధికారిణి వైజయంతి (విజయ శాంతి) కుమారుడైన అర్జున్, విశాఖ పట్నంలో అందరినీ శాసించే గ్యాంగ్‌స్టర్‌గా చక్రం తిప్పుతూ ఉంటాడు. తల్లిపై ఎంతో ప్రేమ ఉన్న అర్జున్, ఆమెను కలిసేందుకు తహతహలాడుతూ ఉంటాడు. కానీ, ఆమె అతనిపై ఒక రకమైన అసహ్యంతో దూరంగా ఉంటుంది. అయితే, అసలు ఐపీఎస్ అవ్వాల్సిన అర్జున్ ఎందుకు గ్యాంగ్‌స్టర్‌గా మారాడు? ఎందుకు ఒకరు లేక ఒకరు ఉండలేని అర్జున్, వైజయంతి దూరమయ్యారు? అసలు అర్జున్ చివరికి తన తల్లిని కలిశాడా? చివరికి ఏమైంది? అనే విషయాలు తెలియాలంటే, సినిమాను బిగ్ స్క్రీన్‌పై చూడాల్సిందే.ముందు నుంచి ప్రచారం జరుగుతున్న విధంగానే, ఇది ఒక అవుట్ అండ్ అవుట్ కమర్షియల్ యాక్షన్ ఎంటర్‌టైనర్. కళ్యాణ్ రామ్ మాస్ ఇమేజ్‌ను పెంచే ప్రయత్నంగా దీన్ని చెప్పుకోవచ్చు. నిజానికి, ఇలాంటి కథలు మనం గతంలో చూశాం. నిజాయితీగల పోలీస్ అధికారి లేదా ప్రభుత్వ అధికారుల కుమారులు గ్యాంగ్‌స్టర్స్‌గా మారి, వారికి ఎదురు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ముందు నుంచి చివరి వరకు వారిని ద్వేషించే తల్లిదండ్రులు, చివరిలో తమ కొడుకు



గొప్పతనం తెలుసుకుని సపోర్ట్ చేస్తారు.ఇలాంటి లైన్‌తో గతంలో చాలా సినిమాలు చూశాం. అదే లైన్‌లో ఈ సినిమాను కూడా మేకర్స్ ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. అయితే, కళ్యాణ్ రామ్ మాస్ ఇమేజ్‌ను మరింత పటిష్ఠం చేసేలా ఈ సినిమా కథను రాసుకున్నారు దర్శకుడు. వైజయంతి లాంటి ఒక పవర్‌ఫుల్ లేడీ పోలీస్ ఆఫీసర్ కుమారుడు, జనం కోసం డాన్‌గా మారాల్సిన పరిస్థితిలో తన సొంత తల్లికి ఎదురు వెళ్లాల్సి వస్తుంది.


## షారుఖ్ ఖాన్ రెస్టారెంట్ లో కల్తీ ఫుడ్ ఆరోపణలు, స్పందించని బాద్ షా భార్య గౌరీ ఖాన్



సినిమా ప్రముఖులతో పాటు, క్రికెటర్లు, ఇతర రంగాల స్టార్స్ రెస్టారెంట్స్ బిజినెస్ చేస్తున్నారు. సెలబ్రిటీల హెూటల్స్‌లో కాస్ట్లీ ఐటమ్స్ తో భారీ స్థాయిలో మెయింటెన్స్ ఉంటుంది. ఫుడ్ కూడా చాలా క్వాలిటీగా ఉండటంతో.. రెట్లు అదిరిపోతుంటాయి. అయితే రీసెంట్ గా ఓ ఫేమస్ సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్..సెలబ్రిటీల రెస్టారెంట్లపై ఓ ప్రత్యేక వీడియో చేశాడు. స్టార్స్ తమ కస్టమర్లకు క్వాలిటీ ఫుడ్ ఇస్తున్నారా లేదా కల్తీ ఆహార పదార్థాలు ఇస్తున్నారా? అని తెలుసుకునేందుకు ఆయా రెస్టారెంట్లకు వెళ్లాడు. అయితే చాలామంది సెలబ్రిటీల రెస్టారెంట్లకు వెళ్ళిన అతనికి.. షారుఖ్ ఖాన్ భార్య నిర్వహిస్తున్న హెూటల్‌కు వెళ్లగా.. అక్కడ ఫేక్ పనీర్ ఇస్తున్నట్లు తేలింది. ఇది సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ సార్థక్ సచ్‌దేవా సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వీడియో వైరల్‌గా మారింది. ఇతను ఏం చేశాడంటే.. స్టార్ సెలబ్రిటీలు తమ హెూటల్స్‌లో వాడుతున్న పనీర్‌పై అయోడిన్ టింక్చర్ టెస్ట్ చేశాడు.అతని పరిశోధనలోభాగంగా.. విరాట్ కోహ్లీకి చెందిన 'వన్ 8 కమ్యూన్, శిల్పా శెట్టికి చెందిన 'బాస్టియన్', బాబీ డియోల్ కు చెందిన 'సమ్‌ప్లేస్ ఎల్స్' వెళ్లాడు.

# కమల్ హాసన్ ఎమోషనల్ స్పీచ్ సినిమా ఈవెంట్‌లో శింబుపై

మణిరత్నం దర్శకత్వంలో కమల్ హాసన్, శింబు, త్రిష, అశోక్ సెల్వన్, ఐశ్వర్య లక్ష్మి, నాజర్, జోజు జార్జ్, అభిరామి, వడివుక్కరసి వంటి తారాగణం నటించిన చిత్రం థగ్ లైఫ్. ఈ గ్యాంగ్‌స్టర్ కథా చిత్రాన్ని కమల్ హాసన్, ఉదయనిధి స్టాలిన్, శివ ఆనంద్, ఆర్. మహేంద్రన్ సంయుక్తంగా నిర్మించారు.ఎ.ఆర్. రెహమాన్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. జూన్ 5న ఈ సినిమా రిలీజ్ కానుంది. ఈ సినిమాలోని 'జింగుచా' పాట లిరికల్ వీడియో ఈరోజు విడుదలైంది. ఈ పాటకు కమల్ హాసన్ సాహిత్యం అందించారు.
ఈ పాటను ఒక వివాహ సందర్భంలో చిత్రీకరించారు. ఈ పాట లిరికల్ వీడియో విడుదల కార్యక్రమం చెన్నైలో జరిగింది. ఈ కార్యక్రమంలో కమల్ హాసన్, శింబు, మణిరత్నం, అభిరామి, అశోక్ సెల్వన్, త్రిష వంటి ప్రముఖులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా శింబు మాట్లాడుతూ, కమల్ హాసన్ తన




గురువు అని, ఆయనతో కలిసి నటించడం గర్వంగా ఉందని, ఆయన నుండి చాలా నేర్చుకున్నానని అన్నారు. కమల్ హాసన్‌తో నటించడం చాలా కష్టం, అలాంటిది మణిరత్నం సార్ కూడా ఉంటే ఎలా ఉంటుందో చూడండి. ఈ సినిమాలో కమల్ సార్ డ్యాన్స్ కూడా చేశారు. ఏ పాటలో అనేది సినిమా చూస్తే తెలుస్తుంది అని అన్నారు.
కమల్ హాసన్ కూడా శింబు గురించి మాట్లాడుతూ, శింబు ఈ సినిమాలో అద్భుతంగా డ్యాన్స్ చేశాడని, ఆయన డ్యాన్స్‌కు పోటీగా నేను కూడా అలాగే డ్యాన్స్ చేశానని అన్నారు. "నాపై ప్రేమ చూపించడంలో శింబు తన తండ్రిని మించిపోయాడు అన్నారు.
శింబు తండ్రి టీఆర్ నాపై చాలా ప్రేమ చూపించేవారు. అదేవిధంగా ఇప్పుడు శింబు కూడా నాపై అమితమైన ప్రేమ చూపిస్తున్నాడు. నాకేమైనా బాధగా ఉంటే టీఆర్ నా భుజంపై వాలి ఏడ్చేవారు. అప్పుడు నా చొక్కా తడిసిపోయేది. ఇప్పుడు శింబు కూడా అంతే ప్రేమ చూపిస్తున్నాడు" అని కమల్ హాసన్ చెప్పగానే శింబు నవ్వుతూనే ఉన్నారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861